Vol. V
No. 2

4th July, 1962.
(Wednesday)
13th Ashadh, 1884 S. E.

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

		Pages.
Oral Answers to Questions.	..	95
Calling attention to matters of urgent public importance		
re: Refusal of admission into Colleges for the children of Government Servants in Hyderabad City without Mulki Certificates.	..	127
Annual Financial Statement (Budget) for the year 1962-63: Voting of Demands for Grants.		
Demand No. XII-Jails Rs. 61,74,900. (Passed)	..	127
Demand No. XXIV-Industries-Rs. 2,14,21,400] (Not concluded)	..	149
Appendix.	..	189-209

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT.

Twenty-Sixth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 4th July, 1962

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

TELUGU COACHING CLASSES FOR GOVERNMENT EMPLOYEES OF TELANGANA AREA.

281—

*172 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri Ramachandra Rao Deshpande-Narayankhed]:—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether Telugu coaching classes were conducted for Government employees of Telangana area during 1961-62; and

(*b*) if so, the number of employees who attended the classes during the above period?

The Chief Minister (Sri N. Sanjiva Reddy):—

(*a*) Yes, Sir.

(*b*) About 3,000 employees.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూల్):—వాళ్ళకు ఏదైనా పరీక్ష పెట్టారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—డి. పి. ఐ. పరీక్ష పెడతారు, జులైలోనో, ఆగష్టులోనో పెడతారనుకొంటాను.

SEPARATION OF LEGISLATURE SECRETARIAT

282—

*798 Q.—*Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli)*:—Will hon. the Chief Minister be pleased to state:

whether the Legislature Secretariat was separated and made independent of the Government Secretariat as provided under the Constitution?

Sri N. Sanjiva Reddy:-The position of the Legislature Secretariat at present is not in any way contrary to the provisions of the Constitution and the Government do not find any adequate reason to usher in any change in the existing position of the Legislature Secretariat *vis-a-vis* the Government. The clarification sought from the Government of India also confirm the position as at present.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):—ఇండియా గవర్నమెంటు వారు ఏమి చెప్పారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—కాన్‌స్టిట్యూషన్‌కు విరుద్ధంగా లేదని చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఆ కమ్యూనికేషన్స్ చదువుతారా?

Sri N. Sanjiva Reddy:—The communications between the State Government and the Central Government are not read in the House. After all, they write their views and all that. They cannot be read in the House.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అది కేవలం ఒపీనియన్ ఇచ్చినట్లుగా వుంది. మనం ఇండిపెండెంట్‌గా ఆలోచించుకోవచ్చును. కాన్‌స్టిట్యూషన్‌లో The House or each House of a Legislature of a State shall have a separate Secretarial staff అని వుంది. అంతేకాకుండా క్లాజు మూడులో The Governor, may, after consultation with the Speaker of the Legislative Assembly or the Chairman of the Legislative Council as the case may be, make rules regulating recruitment and the conditions of service of persons appointed to the Secretarial staff and any rules so made shall have the effect, subject to the provisions of any law made in the said clause. మనమే ఒకలా చేసుకోవచ్చును. అంతవరకు దీనిని సెపరేట్ సెక్రటేరియట్‌గా డీల్ చేసుకోవచ్చునని కాన్‌స్టిట్యూషన్ యొక్క అర్థం, స్పిరిట్ ఆ విషయం ఏమైనా చెబుతారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:-సర్వీసెస్‌ను సాధారణంగా గవర్నమెంటు కూడా రిక్రూట్ చేయదు. It is the Service Commission that recruits even the staff. Therefore Government is not interfering with the recruitment of the staff. Not one clerk is appointed by the Government as such. They are normally done by the Service Commission, whether it is for the Legislature or the Secretariat or for the Heads of Departments. The recruitment is made through the Service Commission. Therefore I do not think that applies to this.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— [illegible] ద్వారానూ, సెక్రటరీ ద్వారానూ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు వెళ్ళ వలసివున్నదా లేక హోమ్ డిపార్టుమెంటుద్వారా వెడుతున్నదా!

Sri N. Sanjiva Reddy:—Any financial commitments must go through the Government, and the Finance Department should examine it and then only it comes to the Service Commission. Whether it is a new appointment or additional expenditure, all things go through the Secretariat.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఫైనాన్సు డిపార్టుమెంటు యొక్క ఎగ్జామినేషన్ అయిన తరువాత ఈ రిక్వెస్టు అనేది లెజిస్లేచర్ సెక్రటరీ ద్వారా పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు వెడుతుందా లేక గవర్నమెంటు ద్వారా వెడుతుందా?

Sri N. Sanjiva Reddy:—I think all requests go through the Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—రూల్స్ చేసేవరకు పాత రూల్స్ ప్రాకారం స్పీకర్ గారి ఇష్టప్రకారం నడవాలని, దానికి కావలసిన యాక్టు చేసు కోండి రూల్స్ చేసుకోండి అని ప్రొవిజన్ డెఫినెట్‌గా వుంది. అటువంటిది ఎందుకు చేయలేదు.

Sri N. Sanjiva Reddy:—No new rules are made here. After all, rules that have been existing in Madras and other places are being followed. Nothing new has been added. Nothing has been changed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇదివరకు కాశేశ్వరరావుగారు వుండగా వారు రూల్స్ తయారుచేయటం, గవర్నమెంటుకు పంపించటం, అప్పటి ముఖ్య మంత్రిగారు సెపరేట్ చేస్తానని ప్రామిస్ చేయటం జరిగింది. ఇప్పుడు పార్లమెంటు నుండి లెటర్ వచ్చిందన్నారు. అది ఏమిటో చెప్పను అని అన్నారు. మన రూల్స్‌లో 246 లో Procedure when a Minister discloses source of advice or opinion given to him: If, in answer to a question or during debate, a Minister discloses the advice or opinion given to him by any officer of the Government or by any other person or authority, he shall ordinarily lay the relevant document or parts of document containing opinion, or advice or a summary thereof on the Table. అని వుంది. మొత్తం రిపోర్టు అంతా ఇవ్వకపోయినప్పటికి వారు ఏమి ఎడ్వైజ్ ఇచ్చారో వారి ఒపినియన్ సమ్మతి అయినా ఇవ్వవలసివుంది. పార్లమెంటుకు ప్రత్యేకమైన సెక్రటేరియట్ వున్నది. వారికి వున్నప్పుడు మనలను వద్దనటానికి హక్కు ఎక్కడవుంది ? ఇదివరకు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం విత్‌డ్రా చేసు కొన్నట్లేనా ?

Sri N. Sanjiva Reddy:—Too long a question, Sir. I said only 'Government of India' పార్లమెంటు దగ్గర నుండి వచ్చిందని నేను చెప్పలేదు. The communications between the Government of India and the State Government will not be disclosed. Every day we will be getting advices, information, guidance and orders at times. These things are there between the Central and State Governments apart from that. కాశేశ్వరరావు గారుపదో చేస్తే మార్చామన్నారు. ఇదివరకు వున్నవి ఏమీ

మార్పు లేదు. That is what I am saying. I have not changed a comma from what is existing. మధ్యలో ఎగ్జామినేషన్స్ జరుగుతూ వుంటాయి. మార్పు లేదని చెబుతున్నాను. We have not changed after this new Government came, about this House or about the Secretariat arrangement.

Mr. Speaker:—Let me make the position clear. In pursuance of Article 187 of the Constitution, the Legislature must have taken steps to pass a law regarding recruitment and conditions of service etc., and staff of the Legislature. So far as I know, I do not think any law has been passed by this Legislature. Till a provision is made in that respect, the Governor must have framed some rules with regard to recruitment, conditions of service of the Legislature Secretariat, in consultation with the Speaker of the Legislative Assembly or the Chairman of the Legislative Council as the case may be. The Governor must have consulted both the Speaker as well as the Chairman of the Legislative Council and framed some rules. I am examining the question myself. So far, I have not been able to get these rules. After I get the rules, I will go through the same and in consultation with the Government will see that the whole question is examined and then see what should be done.

Sri N. Sanjiva Reddy:—I entirely agree with the position. Sir There was no Legislative Council in Andhra. It was in consultation with the Speaker that these rules were framed by the Governor in those days and we have been follwing the same If any charge is necessary, it is a different matter. Certainly we can examine them and do the needful, if it is necessary but we have been following the rules. All that I want to emphasise is that this Government has not changed anything. If you want a change, certainly you can do it. The Speaker is there. He can examine the rules.

Mr. Speaker:-I will call for the rules myself and after going through the rules, I will consider as to what should be done. Then if necessary the House also can examine.

శ్రీ కె. యల్. నరసింహారావు (యెల్లందు) :— ఈ సందర్భంలో ఒక చిన్న విషయము వుంది. లెజిస్లేచర్ సెక్రటేరియట్ జి. యే డి. క్రింద పని చేస్తూవుండడంవల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని ఏవిధంగా పరిష్కరించుకోవాలో అనే విషయంమీద చర్చ జరిగినప్పుడు ఇదివరకు సంజీవయ్యగారు ఒక వాగ్దానం చేశారు. లెజిస్లేచర్ సెక్రటేరియట్ స్వతంత్రంగా ఫంక్షన్ చేయించటానికి అవసరమైన ఏర్పాట్లు చేయిస్తాను అని వారు వాగ్దానం చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని దీనిని ఫుల్ ఫ్లెడ్జెడ్ సెక్రటేరియట్‌గా గుర్తించటానికి ఆలోచిస్తారా ?

Mr, Speaker:— I am aware of all these things and I also know the difficulties and the handicaps under which I am functioning, Better we do not discuss about this matter in this House. After a certain stage is reached, if it is necessary to place the whole matter before the House, I will get it done.

Sri T. Nagi Reddy (Putloor) :— You can at least have a mechanism of discussing with certain leaders of groups along with the Government so that we can....

Sri N. Sanjiva Reddy :— I do not think the rules are changed. Third parties cannot have any say in administrative matters. Administrative matters and rules are not changed in consultation with the leaders of groups. They are changed by the House, if necessary.

Sri T. Nagi Reddy:— The question is, there are certain traditions and forms as to how the Legislature Secretariat functions. There are established traditions all over the world for the legislature to function and the manner in which it functions in its own authority without any outside authority interfering with this authority. Therefore I do not think it is wrong if we are able to discuss this matter. If necessary we are prepared to discuss it on the floor of the House. I only suggested as you suggested just now that we can think about it some time later. It can even be thought of separately and then we can come to the legislature.

Mr. Speaker:— Informally, if I or the Government feel necessary to consult, we can do it, but it is not obligatory. The second point is, I am here to safeguard the Legislature Secretariat as well as the House. You need not be worried. Leave it at that stage.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) :— అప్పుడు సభాపతిగారు, ఇతరపార్టీ నాయకులు కలిసి అసెంబ్లీ రూల్సును చేశారు. ఆ రూల్సును అనుసరించాలని మా వాదన.

Mr. Speaker:— The Constitution is there. As per article 187 of the Constitution the Governor has to consider and if the Governor has already framed rules and if you want to get them amended, then the matter will naturally come before this House because it is this House that has to pass the law.

Sri K. Obul Reddy:— What is the procedure followed in Lok Sabha in this regard. Why not we be guided by that procedure as adopted in Lok Sabha.

Mr. Speaker:— My information is, in Lok Sabha, the Secretariat is naturally independent and separate. We shall consider about it.

Sri T. Nagi Reddy:— That is why my suggestion was that there are established traditions.

Mr. Speaker:— You were a member of Lok Sabha. You know about it. I have no information.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా ! మీకు handicap గా ఉన్నదని చెప్తున్నారు. అందుకు కారణం ఆ పరిస్థితులు మిమ్ములను బంధించడమే. కనుక వాటి నుండి బయట పడుట అవసరమని మా వాదన. ఇక రెండవది కేంద్ర ప్రభుత్వం నుండి ఒక కమ్యునికేషన్ వచ్చిందన్నారు. దానిని మాకు యథా తథంగా అందజేయకపోయినా దాని gist నైనా మాకు ఇప్పించుటకు అవకాశమున్నది. కాబట్టి సెక్షన్ 246 ప్రకారం కనీసం gist నైనా సభ్యులకు అందజేయిస్తారా ?

Mr. Speaker:—When the appropriate time comes, we will think about it.

CASES FILED AGAINST THE PRESIDENT AND MEMBERS OF PANCHAYAT BOARD, AGA MOTKUR

283—

*747 Q.—*Sri N. Srinivasa Reddy (Nekrekal)* :—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether it is a fact that cases have been filed under Sections 107 and 110 of the Cr. P. C. against the President and Members of the Panchayat Board, Aga Motkur, Miryalguda taluq, Nalgonda district ; and

(b) if so, the reasons therefor ?

Sri N. Sanjiva Reddy :—

(*a*) Yes, Sir.

(*b*) The President and members of the Panchayat Board created panic and fear among the villagers by indulging in acts of lawlessness which resulted in a grave apprehension of breach of peace in the village and cases under Sections 107 and 110 of the Cr. P. C. were, therefore, filed against them to restore peace and public tranquility in the village.

శ్రీ జి. బాపనయ్య :—గ్రామంలోని పోరంబోకులను చట్ట వ్యతిరేకంగా ఆక్రమించుకొని ఇండ్లు కట్టుకుంటున్నవారిని అడ్డగించినందులకు ఆ గ్రామ పంచాయితి ప్రెసిడెంట్లు, సభ్యుల మీద కేసులు పెట్టిన విషయం వాస్తవమేనా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఆ కేసులు కోర్టు విచారణలో ఉన్నట్లు తెలిపాను కాబట్టి ఆ కేసుల గురించి వివరించి చెప్పడం సబబుగాదు.

శ్రీ యస్. శ్రీనివాసరెడ్డి :—ఆ కేసులు పెట్టి ఎంతకాలమైనదండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—Date సరిగా తెలియదు. 1961 లో కేసు పెట్టారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—ఆ కేసులు సెక్షన్ 107, 110 క్రింద పెట్టినారు. సంవత్సరం గడిచినా ఆ కేసులు పూర్తి కావడంలేదు. అనవసరంగా కోర్టులచుట్టు తిరుగుతూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారుగాన ఇలాంటి కేసులను వెంటనే పరిష్కరించాలని ఆర్డర్సు జారీ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—ఆ కేసుల గురించి నరసింహారావుగారికి అనుభవం లేదు. నా అనుభవం ప్రకారం sub-divisional magistrates చాలా దూరమైన వాయిదాలు వేస్తూ ఒకటి, రెండు సంవత్సరాలు గడచిన పిదప వారికే విసుగు వచ్చి ఆ తర్వాత కేసులను కొట్టి వేస్తుంటారు. ముఖ్యంగా సెక్షన్ 107 కేసులన్ని అన్ని జిల్లాలలోనూ అదే విధంగా నడపబడుతుంటవి. సంవత్సరమైనా dispose off కాని కేసులగురించి హైకోర్టులో పెటిషన్ పెట్టి, ఇక అవసరం లేదని squash చేసిన కేసులున్నాయి. కాబట్టి కేసులు వాయిదా వేయుటలో గాని, పరిష్కారం చేయుటలో గాని ప్రభుత్వానికి కోర్టులకు చెప్పిచేయించుటకు

అధికారం లేదు. కోర్టులపై ప్రభుత్వం కంట్రోలు లేదు. కాబట్టి ఈ ప్రశ్నకు జవాబు చెప్పనవసరం లేదు.

శ్రీ యస్. శ్రీనివాసరెడ్డి :—అలాంటి కేసులను ఇప్పటికైనా త్వరగా dispose చేయించుటకు ప్రయత్నం చేస్తారా !

మిస్టర్ స్పీకర్ :—నేను ఇప్పుడు ఆ విషయం గురించి చెప్పాను. కేసులు త్వరగా పరిష్కారం చేయాలని చెప్పుటకు ప్రభుత్వానికి కోర్టులపై కంట్రోలు లేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు :—ఇది వరకు quick disposal కొరకు కొన్ని ఏర్పాట్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. న్యాయశాఖపై పెత్తనం ఏ మాత్రమూ లేనప్పుడు ఇక న్యాయశాఖ మంత్రి ఎందుకు! కాబట్టి ప్రజలు పడే కష్టాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం హైకోర్టుకు advice ఇచ్చి అలాంటి కేసులను త్వరగా పరిష్కరించునట్లు చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—జనరల్‌గా ఈ కేసులను త్వరగా పరిష్కరించుటకు ఒక under standing కు వచ్చి కొన్ని పద్ధతులను అనుసరించవచ్చు. కాని ఈ విధంగా పరిష్కరించాలని చెప్పుటకు మాత్రం వీలులేదు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :—ఈ కేసులను సాధారణంగా డిప్యూటీ కలెక్టర్లు విచారణ చేస్తారు. వారికి పని ఎక్కువగా ఉండుటవల్ల ఈ కేసుల విచారణ ఇంత ఆలస్యమగుచున్నది. Munsif Magistates చేత విచారణ చేయించిన త్వరగా పరిష్కారమగును. కాబట్టి ఇలాంటి కేసులను వారి చేత deal చేయిస్తారా?

మిస్టర్ స్పీకర్ :—107 వ సెక్షన్ breach of peace కు సంబంధించినది. Sub-dvisional Magistrates are responsible for the maintenance of law and order in their jurisdiction. Munsif Magistrates కు సెక్షన్ 110 కి సంబంధించినవి అనగా dangerous and desperate కేసులను కొన్నింటిని transfer చేస్తున్నారు. కాబట్టి సెక్షన్ 107 కేసులను entrust చేయుటకు ఇప్పుడు ఉన్న చట్టం ప్రకారం వీలులేదని అనుకుంటున్నాను.

శ్రీ యస్. వేమయ్య :—అది శాంతి భద్రతలకు సంబంధించిన కేసు. ఇప్పటికే దాదాపు ఒక సంవత్సర మౌతున్నందున అక్కడ ఈ పాటికి శాంతి భద్రతలు నెలకొని ఉండవచ్చును. వారు పంచాయితీ సభ్యులు కాబట్టి అక్కడ శాంతి నెలకొన్నదని తెలిసినచో ఆ కేసులను withdraw చేయించుటకు పరిశీలిస్తారా?

Sri N. Sanjiva Reddy :—I do not think that I can withdraw ases through supplementaries. There is a lot of procedure to be gone through. కేసులు supplementaries ద్వారా withdraw చేస్తూపోతే చాలా ప్రమాదం వస్తుంది. In the normal course, it will be examined. If everything is in order and if peace is maintained, the Government may take steps.

FIRING ON THE PROCESSION OF COMMUNIST PARTY IN AGA MOTKUR VILLAGE.

284--

*748 Q.--*Sri N. Srinivasa Reddy:*--Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether it is a fact that there was a firing on the procession of the Communist Party on 9-2-1962 in Aga Motkur village, Miryalaguda taluq, Nalgonda district:

(*b*) whether it is also a fact that the house of Sri C. Venkat Reddy, ex-M.L.A. was raided on 22-2-1962 at 7 p,m. ; and

(*c*) if so, the action taken in the matter?

Sri N. Sanjiva Reddy:--

(*a*) No, Sir.

(*b*) Yes, Sir.

(*c*) Cases were registered against the miscreants.

శ్రీ యన్. శ్రీనివాసరెడ్డి:— 9—2—62 న కమ్యూనిస్టుపార్టీ ఊరేగింపు మీద కాల్పులు జరిగినవి. దానిని గురించి మేము D. S. P; S. P. గార్లకు అప్లికేషన్సు పెట్టినాము. కాని ఆ కాల్పుల గురించి ఇంతవరకు విచారణ చేసినట్లుగాని, కేసులు file చేసినట్లుగాని తెలుపలేదు. ముఖ్యమంత్రి అలాంటి ఘటన జరుగనేలేదని చెప్పుతున్నారు. దానిని గురించి వివరంగా చెపుతారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి:— కాల్పులు జరుగలేవని మాత్రమే చెప్పినాను. అక్కడ తగాదాపడడం, కొంత అల్లరి జరగడం ఆ అల్లరిలో కొంతమంది రాళ్ళు విసరడం జరిగింది. ఆ రాళ్లు జింకుషెడ్లమీద పడుతుంటే అవి తుపాకి కాల్పులని అనుకున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి:—తుపాకి కాల్పులు జరిగాయని ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చాము. కాల్పులు జరిగిందీ, లేనిదీ ప్రభుత్వం విచారణ జరిపించిందా? జరిపించితే ఎప్పుడు జరిపించింది ? ఆ విచారణలో ఎవరెవరిని విచారించారు.

శ్రీ యన్. సంజీవరెడ్డి:— విచారణ జరిపించాము. లేనిచో వెంకటరెడ్డి గారి ఇంటిపై ఎవరు రాళ్ళురువ్వింది ఎలా తెలుస్తుంది ? మామూలుగా విచారణ జరిపే ఉద్యోగస్థులే ఈకేసులో విచారణ జరిపారు.

శ్రీ టి. నాగిరెడ్డి:— ప్రభుత్వానికి అర్జీపెట్టుకున్నవారిని విచారించక పోవడమనేది ఇప్పుడు ప్రభుత్వానికి పద్ధతై పోయిందా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి:— Biased గా అర్జీలు ఇచ్చారని తెలిసినచో విచారణలో వారిని ముట్టుకోనేముట్టుకోరు. Truth తెలుసుకోవాలంటే నిజాయితీ గల వారినుండే కనుక్కోవలసి వస్తుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అధ్యక్షా, ఒకవిషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. దానిని గమనించవలసినదిగా కోరుతున్నాను.

మామూలుగా ఎంక్వయిరీస్ జరిపేటప్పుడు కంప్లయింటు ఎవరుయిచ్చారో, వారిని విచారించకుండా ఉండడం అలవాటు అయిపోయింది. ఇటువైన అలాకాకుండ, కంప్లయింటు యిచ్చినవారికి నోటీసుయిచ్చి, వారిని విచారించేటట్లు చూచినట్లయితే ఆ విచారణ సమగ్రంగా ఉంటుంది. ఈ విషయమై instructions జారీచేయవలసినదిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనివస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— కంప్లయింటు ఇచ్చినవారిని విచారించడం న్యాయమనిపించుకొంటుంది. అట్లుగాక, "కంప్లయింటు యిచ్చినవారిని మేమునమ్మము, వారిని విచారించము" అని చెప్పినది బాధ్యతతో ప్రభుత్వం చెప్పినదేనని భావించవచ్చా ?

Mr. Speaker:—When an enquiry is held, we do not know whom they have enquired. If you want the names of persons and the names of parties who were enquired, I do not know whether the hon. Chief Minister has got the information. A separate question may be put.

Sri T. Nagi Reddy:—Did they enquire? If they had enquired, when and whom did they enquire? Instead of giving a specific answer, the hon. Chief Minister came out with a rigmarole and with another answer that some people threw stones and people thought that it was firing. People also have got some common sense and responsible people of the village have seen and known that it was firing. That is why, I would like to know who enquired, when it was enquired and whom they enquired?

Sri N. Sanjiva Reddy:—The normal procedure of enquiry has been followed in this also; the same officers who normally enquire have enquired; the local officers have enquired; if they want more information, I do not have it now and they can put a separate question.

The same question is being repeated every time and I have to give the same answer.

Sri T. Nagireddy:—Because the same answer is being repeated, we have naturally to probe into the matter and for that purpose we have to put questions.

Sri N. Sanjiva Reddy :—Fortunately there are so many Members repeating the question, but unfortunately I cannot repeat the same answer for all of them.

Mr. Speaker :—Whenever any petition is given, I think the usual procedure is to enquire the persons who have sent the petition. That is being generally done. But, in some exceptional cases when the Government feel that a confidential enquiry or an enquiry in camera is necessary, they do not follow that procedure. Generally, I think, they examine the petitioners.

SPECIAL POLICE SQUAD AT BAPATLA

285—

* 102 Q.—*Sri P. Rajagopal Naidu*(Put by Sri Ramachandra Rao Deshpande) Will hon. the Chief Minister be pleased to state:

whether a special Police Squad was posted at Bapatla Guntur district to check the increasing number of thefts, burglaries and house-breaking cases in the town ?

Sri N. Sanjiva Reddy :—Yes, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఎంత మంది నేరస్థులను పట్టు కొన్నారు ?

శ్రీ యస్. సంజీవరెడ్డి:—నేరాలు ఎక్కువగా ఉన్నవని post చేశారు. 1959 లో property offences 60 Report అయినవి. 1960 లో 46 కేసులు, 1961 లో 35 కేసులు Report అయినవి. క్రమేపి తగ్గు ముఖం పట్టినందున, సాధారణ పరిస్థితులు ఏర్పడినందువల్ల తీసివేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మొదట అసాధారణ పరిస్థితులు ఉన్నట్లు తరువాత సాధారణ పరిస్థితులు ఏర్పడినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రకారం తెలుస్తున్నది. అక్కడ local పోలీసులు చెప్పినట్లుగా వినడంలేదు. కేసులు సరిగా రిజిష్టరు చేయరు. దొంగలను పట్టుకొని యిస్తే, బెయిల్ మీద విడుదలచేస్తున్నారు. తిరిగి ఆ దొంగలే దొంగతనాలు చేస్తున్నారు. అందుచేత ఈ విషయమై పునరాలోచన చేస్తారా ?

శ్రీ యస్. సంజీవరెడ్డి:—కేసులు తగ్గుముఖం పట్టాయని రిపోర్టు వచ్చింది. 1961 లో 31 కేసులు మాత్రమే Report అయినవి. అసలు కేసులే లేకుండాపోవు. మనుష్యులు ఉన్నంతకాలం నేరాలు ఉంటూనే ఉంటాయి. ప్రతిచోట special police ను వేయడమంటే కష్టమైనపని. అక్కడ అసాధారణ పరిస్థితులు ఉన్నవని, ప్రభుత్వం భావించినట్లయితే, తప్పకుండా దానిని continue చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ ప్రాంతంలో నేరాలు ఎక్కువ అయినవి. special police ను వేయమని నా అభిమతంకాదు. అక్కడ ఉన్న వాళ్ళు alert గా ఉంటే చాలు. అక్కడ అసలు కేసులే సరిగా book చేయుట లేదు. అందుచేత కేసులు తగ్గినట్లుగా report పంపుట జరుగుతున్నది. ఈ విషయమై ఆలోచిస్తారా ?

మిస్టర్ స్పీకర్:—మీరు రిపోర్టు వ్రాసి పంపుతే విచారణ చేయిస్తారు.

SUICIDE IN THE ST. JOSEPH GOVERNMENT TRAINING SCHOOL HOSTEL GUNTUR.

286—

* 1058 Q.—*Sri Vavilala Gopalakrishnayya:*—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether any case of suicide was registered by the Guntur Town Police on 26th or 27th January of this year at the St. Joseph Convent Training School Hostel; and

(*b*) if so, what was the report of the police after investigation?

Sri N. Sanjiva Reddy :—

(*a*) A case of suicide in Crime No. 45/62 was registered at Rasoolpet Law and Order Police Station, Guntur, during January 1962

(*b*) After investigation it was reported by the Police that it was a case of suicide and so further action was dropped in the matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆ అమ్మాయి కిరసనాయిలు పోసుకొని, ఆత్మహత్య చేసుకొన్నట్లుగా వార్తలు ఉన్నాయి. ఈ సంఘటన జరిగిన తరువాత ఎవరి రిపోర్టుమీద పోలీసులు ఎంక్వయిరీకి వెళ్లారు ? ఏ సాక్ష్యాన్ని అనుసరించి ఇది ఆత్మహత్య అని అనుకొన్నారు ?

శ్రీ యన్. సంజీవరెడ్డి:—ఇది సెంటు జోసఫ్ సెకండరీ ట్రయినింగు స్కూలు, విద్యార్థినికి సంబంధించిన కేసు. ఆ అమ్మాయి పరీక్షలో కాపీ చేసినదని ఇంగ్లీషు టీచరువెళ్లి ప్రధానోపాధ్యాయినికి చెప్పిందట. అది insult గా తీసుకొని ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకొన్నది. గదిలో బోల్టు వేసుకొని ఆత్మహత్య చేసుకొంటూన్నప్పుడు, ఆధ్వని బయటకు వినబడి, అక్కడ ఉన్న mother చెప్పగా, తలుపులు తీసేసరికి ఆమె శరీరం కాలిపోయింది, అందుచేత ఆత్మహత్య అని నిర్ణయించి case close చేశారు.

శ్రీ జి. బాపనయ్య :— ఆ స్కూలు హాస్టలుగదుల్లో ఒక్కొక్క విద్యార్థినే ఉంటున్నారా? లేక ఇద్దరుముగ్గురు ఉంటున్నారా?

మిస్టర్ స్పీకర్ :— ఒక్కర్తే ఉన్నదని, గురకలధ్వని వినబడి, తలుపులు బద్దలుకొట్టి చూస్తే తెలిసినదని రిపోర్టులో ఉన్నది.

శ్రీ జి. బాపనయ్య :— అధ్యక్షా! జరిగిన తరువాత గదిలో పెట్టినట్లుగా సమాచారము ఉన్నది.

మిస్టర్ స్పీకర్ :— అక్కడ ఉన్నరిపోర్టునుబట్టి వారు చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అంతకు ముందే ఆ అమ్మాయిని torture చేసినట్లు, ఆబాధ భరించలేక కిరసనాయిలు పోసుకొని కాల్చుకొని చనిపోయినట్లుగా వార్తఉన్నది.

Sri N. Sanjiva Reddy :— This is the information I have. After all, it is an institution where Mothers and Sisters are all working. Unless we have some other evidence to that effect it will be difficult to say anything else.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఆడపిల్లలు, మగవాళ్లకంటె sensitive గా ఉంటారుకాబట్టి, అసలు ఆడపిల్లలకు పరీక్షలే లేకుండా చేస్తే బాగుంటుందేమో?

(Laughter)

శ్రీ యన్. సంజీవరెడ్డి :— ఆడపిల్లలను కన్నతండ్రిగా పూర్తిగా, వారితో ఏకీభవిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— పరీక్షలలో కాపీకొట్టడంమూలాన జరిగినది కాదు. ఆమెను torture చేయడంవల్ల, excursions వెళ్లినప్పుడు insult చేయుటవల్ల, ఆమెను హెరాస్ చేయుటవల్ల, ఆత్మహత్య చేసుకొన్నది కాబట్టి ప్రత్యేకమైన విచారణ జరిపిస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— ఈకారణంవల్ల కాదు ఇంకో కారణంవల్ల, ఆత్మహత్య చేసుకొన్నది అని అంటున్నారు. ఏ కారణంవల్ల అయినా ఆత్మహత్యేకదా. చనిపోయిన ఆమె ఆత్మను బాధించడం తప్ప యింకేమీ కాదు.

శ్రీ టి. నాగిరెడ్డి :— పోస్టుమార్టం చేయించారా? రిపోర్టు ఉన్నదా?

మిస్టర్ స్పీకర్ :— మామూలుగా జరిగేఉంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :— పోస్టుమార్టం జరిగిఉంటే అందులో ఏదైనా దెబ్బలు తగిలినవేమో తెలుస్తుందికదా? దెబ్బలు తగిలినట్లుగా గౌరవసభ్యులు కొందరు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— Torture జరిగినప్పుడు దెబ్బలు ఏమైనాతగిలినవేమో అని అంటున్నారు.

శ్రీ యన్. సంజీవరెడ్డి :— ఆమె చనిపోక ముందు అక్కడ ఉన్న Lady Doctor తో, ఆమే ఆత్మహత్య చేసుకొన్నట్లుగా చెప్పినదట. అంతే కాకుండా ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పిన విషయాలే చాలా conflicting గా ఉన్నాయి. వారి ప్రశ్నలు అన్నీ ఒకేవిధంగా లేవు. కాబట్టి మనకు అందిన సమాచారమే నిజమని నమ్మవలసి ఉంటుంది. It is unfortunate that the girl is dead.

Fishermen's Co-operative Societies

287--

*1131 Q.--*Sri A.P. Vajrawelu Chetti(Kuppam)*—Will the hon. Minister for Finance and Co-operative be pleased to state :

(*a*) the number of Fishermen's Co operation Societies functioning in the State ; and

(*b*) the various facilities offered to them to improve their economic position ?

The Minister for Finance and Co-operation (Sri K. Brahmananda Reddy :—(*a*) 383.

(*b*) (i) Government have agreed in principle to extend their guarantee te Co-operative Central Banks for repayment of loans advanced to Fishermen's Co-operative Societies subject to each case being examined on merits.

(ii) Government are sanctioning grants to Fishermen Societies to meet the cost of part time or full time clerks employed by the societies for the maintenance of accounts.

(iii) Govt. are also exempting Fishermen Societies from the contribution of audit fund in the Andhra area under Rule XII (a) of

the Rules framed under the A. P. (Andhra Area) Co-op. Societies Act VI of 1932.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి):—అధ్యక్షా, చిత్తూరు జిల్లాకు యీ కోపరేటివ్ సొసయిటీలు సాంక్షన్ అయినవా? వాటికోసము అర్జీలు ఎవరైనా పెట్టుకొన్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, నా దగ్గర జిల్లాల వారీగా information లేదు. మొత్తముమీద యిప్పుడు యీ information చెప్పాను.

శ్రీ జి. బాపనయ్య:—అధ్యక్షా, ఇంతవరకు చెరువులలో చేపలు పట్టుకొనడానికి యీ Fishermen Co-operative Societies కు preference యిస్తూ వుండేవారు; ఇప్పుడు ఆ preference వుందా? లేక తీసి వేయబడినదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, from memory I am saying 10 % concession యివ్వబడుతున్నట్లు వుంది.

శ్రీ ఎస్. వేమయ్య:—అధ్యక్షా, యీ Fishermen co-operative Societies కు (ఇంకామాకు) ఏలాంటి ఆర్థిక సహాయము దొరకడములేదు. అందువల్ల ప్రత్యేకంగా యీ Fishermen Co-operatve Societies కు యింత మొత్తము యివ్వబడుతుందని కేటాయించి (earmark) డబ్బు యివ్వడానికి వీలుందేమో ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకునుంచి డబ్బు తీసుకుంటె Repayment కు guarantee గా వుండానికి ప్రభుత్వం ఒప్పుకుంటున్నది. ఆ విధంగా దానిలోనే రూలువుంది.

ఒక గౌరవసభ్యుడు:—అధ్యక్షా, యీ Fishermen మీద వేసేపన్ను చాలా అధికంగా వుందని complaints వున్నాయి. వాటిని తగ్గించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

మిస్టర్ స్పీకర్:—పన్నులు హెచ్చుగా వున్నాయి. వాటిని తగ్గించడానికి ఏర్పాటుచేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, సేల్సుటేక్సా? లేక యింకేదైనా పన్నా?

శ్రీ జి. బాపనయ్య:—అధ్యక్షా, చేపవలకు, మీడియమ్ సైజు వలకు, పెద్ద సైజు వలకు ఒక్కొక్క దానికి ఒక్కొక్క రకంగా పన్ను వేస్తున్నారు. మరి ఏ పన్ను అని అడగడంలో వారి ఉద్దేశం.

(No reply)

Scheme of Training Adult School Teachers

288—

*165 Q,—*Sri P. Rajagopal Naidu:* -(Put by Sri Ramachandra Rao (Deshpande) —Will the hon. Minister for Education be pleased to

(*a*) whether the scheme of training adult school teachers is being continued ; and

(*b*) if so, the number of them trained during 1961-62 ?

The Minister for Education (Sri P. V. G. Raju) :—

(*a*) The answer is in the affirmative.

(*b*) 211.

EDUCATIONAL CONCESSIONS TO THE GRANDCHILDREN OF POLITICAL SUFFERERS

289—

*170 Q.—*Sri P. Rajagopal Naidu*[Put by SriRamachandra Rao Deshpande]:—Will the hon. Minister for Education be pleased to state :

(*a*) whether educational concessions are being given to the grand-children of Political sufferers ; and

(*b*) if so, the number of such children who get the above concessions during 1961–62 ?

Sri P. V. G. Raju:—

(*a*) Yes.

(*b*) The number of such children who got the above concessions during 1961–62 is 333, so far as information is available now. Full details will be laid on the Table of the House as and when they are received from all the reporting officers.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, యీ political sufferers బంధువులు ఎవ రెవరికి యీ concessions లేదా facilities available గా వున్నాయో (grand children అని అన్నారు అనుకోండి–అంతె అందులో children కూడా వుంటారు) తెలియజేస్తారా ?

Sri. P. V. G. Raju :—The question is about grand children and I have answered it. As regards other relations, if the hon. Member puts another question, I shall answer it separately.

Sri S. Vemayya (Buchhireddipalem) :—May I know the exact amount spent on these 333 children ?

Sri P. V. G. Raju :—Rs. 15,910/—

Sri C. D. Naidu:—What is the definition of 'political sufferer ?

Sri. P. V. G. Raju :—A separate question may be put, Sir.

Sri N. Sanjeeva Reddy :—With your permission, Sir, I would like to answer. Political sufferers are the heroes who fought for the freedom of India.

Sri. C. D. Naidu :— What are the other qualifications of a political sufferer to deserve these concessions ?

Sri. N. Sanjeeva Reddi :—He must be poor and his income must not be more than Rs 300/—..

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, యిప్పుడు చేస్తున్న యీ ఆర్థిక సహాయం అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించినవారి బిడ్డలకు అందజేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :-అందరూ వుంటారు. Many of the political sufferers are getting it. Before Independence all have fought for it, and I do not think any distinction is made between communists and other party members.

శ్రీ కె. యల్. నరసింహారావు :—అది correct కాదండి.

Sri N. Sanjeeva Reddy :—This is about scholarships. Why should we bring land into this ?

శ్రీ కె. యల్. నరసింహారావు : —అధ్యక్షా, యీ political sufferers తాలుకు children యిచ్చే cancessions (scholarships) National congress movement లో పాల్గొంటేనే యివ్వబడుతుందని ఒక రూల్వున్నది. అది correct కాదా ?

Sri N. Sanjeeva Reddy :—They must not be people who are damaging the democratic set-up of the country, etc. Normally they are Congressmen who have suffered for the cause of the country and they are all given assistance without discrimination. A great many of them are in the Congress today. Many of them are not Congressmen today; they are old Congressmen and their grand-children are getting the scholarships now.

శ్రీ ఎం. పిచ్చయ్య (పేకారావుపేట) :—అధ్యక్షా, యీ political sufferers తాలుకు children కు యిచ్చే scholarships, congress committees చేత certify చేయించుకొన్నవారికే యిచ్చేవీలుందని చెప్పారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—అధ్యక్షా, వారుచెప్పినది lands కు సంబంధించినది. పాత చరిత్రనే వారు చెబుతున్నారు. (మీరు కూర్చోవాలి నేను answer యిస్తున్నప్పుడు). మదరాసులో ఉన్నప్పుడు ఆ విధంగా వ్రాసుకున్నారు. ఆ మాట నిజమే. ఇప్పుడు యీ educational concesions కు సంబంధించినంత వరకు కాంగ్రెసేకాదు-కమ్యూనిష్టులు కాదు. ఎవరైనా సరే వారి bad financial circumstances ను బట్టి యిస్తున్నాము.

శ్రీ జి. బాపనయ్య :—అధ్యక్షా, sons father లేనప్పుడే grandsons అనే ఆసక్తి వస్తుంది. కాని sons వుంటుండగా గూడా grand children కు యివ్వాలని అంటున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—Grand father వున్నాలేక father వున్నా యిస్తారు. వారియొక్క poverty ని బట్టి యిస్తారు. If their economic condition is bad, they are given the assistance. For instance, there is Sri Madduri Annapurnayya who is not a Congressman. When his case came to me, I said, whether there is rule or norule, he has suffered terribly for the country and let us amend the rule and give it. అందుచేత వారి యొక్క poverty ని బట్టేయిద్దామనే ఉద్దేశ్యమేగాని narrow ఉద్ధేశ్యంతో మాత్రం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, అది కరక్టే. అదేనేను కూడ మనవి చేయదలచుకున్నాను. యీ political sufferers sons యిప్పుడు

పెద్దవారయిపోయి వుంటారు. అందుచేత మనుమలకు concession అడిగితే వారితాతలు చనిపోయివుంటే యిస్తామంటున్నారు. ఆ wordingలో spirit లేదు అందులో పదో కొంత పొరపాటు వున్నట్లు కనిపిస్తున్నది. కాబట్టి వాటిని సరిదిద్దుతారని అనుకుంటున్నాను.

Bed strength in the Mental Hospital, Visakhapatnam

290—

*536 Q.—*Sri P. V. Ramana (Kondakarla)*—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(*a*) the bed strength in the Mental Hospital, Visakhapatnam and

(*b*) whether there is any proposal to increase the bed strength and also to provide new buildings and play ground to the hospital ?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad)

(*a*) The sanctioned bed strength of the Mental Hospital, Waltair is 365.

(*b*) The answer is in the negative.

Bicycle-Parts Factory at Vijayawada.

291—

*590 Q.—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao)* Deshpande) : Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether any bicycle-parts factory was established at Vijayawada ; and

(*b*) if so, the various parts manufactured therein ?

The Minister for Industries (Sri M. N. Lakshminarasayya):—

(*a*) Yes, sir.

(*b*) The following parts are manufactured :

(1) Stands Bangalore type.

(2) single rod carrier enamelled.

(3) single rod carrier nickel plated.

(4) single chromium plated.

(5) single tube carrier enamelled.

(6) Double tube carrier enamelled.

(7) Double tube carrier nickel plated.

(8) Hub, Axles.

(9) Pedal Axles.

(10) B.B. Axles Hind type.

(11) B.B. Axles Raleigh type.

(12) B.B. Cups assembly.

(13) Cotter pins.

(14) Book carrier nickel plated.

(15) Single tube carrier Chromium plated.

(16) Single tube carrier nickle plated.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీలో Capital investment ఎంత ? ప్రభుత్వం ఏమైనా సహాయం చేస్తున్నదా ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—3.93 లక్షలు. Central Government ఇస్తూవుండేది. ఈ 1961-62 నుంచి ఇవ్వలేదు. అందుచేత మన రాష్ట్ర ప్రభుత్వం కొంత సహాయం ఇస్తుంది. we have allotted 96 thousand rupees.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఇదే private industry యా లేక State industry యా ?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇది State industry కాదు. Vijayawada Industrial Estate లో వుంది ఈ యూనిట్.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, బేసిక్ ముఖ్య పార్టులు అయిన Free wheels తయారు చేయడానికి plans వున్నాయా ?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—Scheme ఏదైనా వుంటే వుండవచ్చును. ఇప్పుడు కొన్ని parts తయారు చేస్తున్నారు. కొంత కాలం అయిన తరువాత అట్టి expansion scheme వుండవచ్చును.

Import of Iron and Steel

292—

*598 Q.—*Sri P. Rajagopal Naidu* (Put by Sri Ramachandra Rao Deshpande):—Will the hon. Minister for Industries be pleased to state:

(a) the number of applications received during 1961-62 for the import of iron and steel to our State; and

(b) the number of applications recommended by the State Government to the Assistant Iron and Steel Controller ?

Sri M. N. Lakshminarasayya :—

(a) During the period 1961-62, 767 applications were received from the Small Scale Industries units for the import of Iron and Steel.

(b) Out of 767 applications, 335 applications were recommended to the Assistant Iron and Steel Controller, Madras for issue of Import Licenses.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ 767 applications ను 385 కు మాత్రమే recommend చేశారు అన్నారు. మిగతా applicants కు Industries లేవా ? లేకపోతే ఆ Industries work చేయడం లేదా ? లేక Quota తక్కువ వున్నది కాబట్టి వారికి recommend చేయబడలేదా ?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అట్లాకాదు-ఈ 335 చాలా ముఖ్యమైనటువంటి essential steel foreign నుండి తెప్పించుకోవాలి, కాబట్టి వారికి Licences ఇవ్వడానికి recommend చేయబడ్డది. మిగతావారికి మన Indigenous sources ద్వారా availability వుంటుంది, కాబట్టి వారికి recommend చేయబడలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ essential steel తెప్పించుకున్న వారందరు ఆ steel ను తమ ఫ్యాక్టరీలలో ఉపయోగించుకుంటున్నారా? లేకపోతే ఇతరులకు అమ్ముతున్నారా? అనే విషయాన్ని ప్రభుత్వము పరిశీలించిందా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అట్లు ఉపయోగించుకుంటారనే ఉద్దేశముతోనే recommend చేయబడినదికదా !

శ్రీ టి. నాగిరెడ్డి:— ఔను-అధ్యక్షా, సాధారణంగా ఆ ఉద్దేశముతోనే recommend చేస్తాము. కాని ఆ ఉద్దేశము నెరవేరుతుందా లేదా అని, ఎందుకంటే దేశములో మొత్తంమీద ఒక complaint వుంది; ఈ foreign steel తీసుకున్నటువంటివారు నేరుగా తాము ఉపయోగించుకోక, ఇతరులకు అమ్ముతున్నారని; ఎందువల్లనంటే that is more profitable than using it in their own factories. ఇతరులకు అమ్మడంకూడా ప్రధాన కార్యక్రమంగా ఉంటున్నది. ఎన్నో Estimates Committee reports లో, Public Accounts reports లో మనము చూస్తూనే వున్నాము. ఆ steel ను వారు తెచ్చుకున్న తరువాత వారే ఉపయోగించుకుంటున్నారా లేక ఇతరులకు అమ్మి లాభం సంపాదిస్తున్నారా అని తెలుసుకోవడానికి ప్రభుత్వము వద్ద ఏమైనా mechanism వుందా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అటువంటివి కొన్ని stray cases నడుస్తున్నాయి. కాని సాధారణంగా వారే ఉపయోగించుకుంటున్నారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట):—false గా application recommend చేయబడి Iron and steel తీసుకున్నారనే విషయముపై representation అయిన సంగతి మీకు తెలిసిందా?

Have the hon. Minister received any representation from the Warangal Industrial Estate that false applications were recommended as far as iron and steel are concerned?

Sri. M. N. Lakshminarasayya:—I have no information to that effect.

ASSISTED PRIVATE INDUSTRIAL ESTATES

293--

*678 Q.—*Sri P.R. Rjagopal Naidu* (Put by Sri Ramachandra Rao Deshpande):—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether assisted private industrial Estates were established in our State;

(b) if so, where they were established; and

(c) the number of such estates proposed to be started during Third Plan period?

Sri M. N. Lakshminarasayya:—

(a) Yes Sir.

(b) They have been established at the following ninteen places:

(1) Nizamabad (2) Guntur (3) Eluru (4) Anantapur (5) Adoni (6) Tanuku (7) Rajahmundry (8) Vizianagaram (9) Pathancheru (10) Chittoor (11) Nellore (12) Amadalavalasa (13) Masulipatam (14) Khammam (15) Jangoan (16) Proddutur (17) Hyderabad (18) Suryapet and (19) Tirupathi.

(c) The above 19 Assisted Industrial Estates are proposed to be established during the Third Five Year Plan.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, తణుకులో వుందని మంత్రిగారు చెప్పుతున్నారు. మొన్న ఇదే question వచ్చినప్పుడు సమాధానంగా తాడేపల్లి గూడెంకు మార్చబడ్డదని చెప్పారు. తణుకులో స్థలము వున్నదని ప్రధాన పారిశ్రామిక వేత్త ప్రసాదుగారుకూడా సూచించడం జరిగింది. అలాగే స్థలము చూపించిన ఎడల అక్కడే ఈ పారిశ్రామిక వాటికలు పెట్టడంకోసం ప్రభుత్వం సిద్ధంగా వుందా?

Dr. M. N. Lakshminarasayya:--Regarding Tanuku, the question of changing the location of this estate is under contemplation.

శ్రీ జి. బాపనయ్య:— మచిలీపట్నంలో కూడా Industrial Estate start చేస్తారని వుంది. అది ఎప్పుడు start అవుతుంది, మరి దానికి estimations ఏమైనా అయినవా? ఎన్ని సంవత్సరాలలోగా పనిపూర్తి అవుతుందో సెలవు ఇస్తారా?

Sri M. N. Lakshminarasayya:—Regarding Masuliptanam, suitable Government land has been acquired. Laying up of roads, construction of administration buildings and watch and ward are in progress.

శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా! Nellore ను కూడా చదివారు, అవేవో పేర్లు సెలవు యిస్తారా?

Sri M. N. Lakshminarasayya:—Regarding Nellore, Government land has been taken possession of and woks have been taken up.

శ్రీ వి. సత్యనారాయణ:— తణుకు నుండి అది మార్చడంకోసం ఆలోచిస్తున్నట్లు మంత్రిగారు అంటున్నారు. తణుకులో applications పెట్టిన వారిలో అత్యధికులు ఆంధ్ర sugars కు సంబంధించినవారు - అయితే వారికి సంబంధించిన స్థలం కావాలని, అది చాలా బాగుంటుందని ప్రభుత్వ ఇంజనీర్లు కూడా చెప్పారు

కాని అది వారు యివ్వడానికి నిరాకరించారు - అందువల్ల మార్పుకోసం ప్రయత్ని స్తున్నారు - ముఖ్యమైన చోటును అవసరమైనప్పుడు ప్రభుత్వము acquire చేసి, అక్కడే దానిని పెట్టడానికి ఎందుకు ప్రయత్నం చేయరాదు?

శ్రీ యం. ఎన్. లక్ష్మీనరసయ్య :— అక్కడ స్థలంలేదని Information వుంది, అక్కడ స్థలము దొరకకపోవడం వల్ల దానిని మార్చడానికి అవకాశం ఏర్పడింది.

Sri Ramachandra Rao Deshpande:- What are the details of the industrial estate proposed at Patancheru?

Sri M. N. Lakshminarasayya:- What details do you require?

Regarding Pattancheru, land has been taken possession of. Plots have been allotted to occupant industrialists and civil works are in progress.

శ్రీ సి. శేషావతరం (నర్సపూర్):— పాలకొల్లులో ఈ Industrial Estate స్థాపన గురించి తగినంత ధనమును సేకరించి ప్రభుత్వమును కోరడం జరిగింది. కాని ఇంతవరకు దానికి సంబంధించి ఏవిధమైన అనుగ్రహం రాలేదు - దాని వివరములు కొంచెము తెలియజేస్తారా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— Programme లో పాలకొల్లు లేదు.

Mr. Speaker:- కాని డబ్బు collect చేసి పంపించారు; స్థలం కూడా యిచ్చారని చెప్పుతున్నారు. దాని విషయం ఏమిటో చెప్పండి.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— పాలకొల్లు విషయం లేదు. ఆ idea నే లేదు.

RURAL INDUSTRIAL ESTATE AT SATTENAPALLI

294—

*819 Q.—*Sri Vavilala Gopalakrishnayya* :—Will the hon. Minister for Industries be pleased to state:

Whether there is any proposal before the Government for starting a Rural Industrial Estate at Sattenapalli, Guntur District

Sri M. N. Lakshminarasayya:—No, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Rural Industrial Estates ప్రారంభించే సందర్భంలో ఇదికూడా ఆలోచిస్తారా? చిన్ని చిన్న Industries ఉన్నాయి. కనుక వాటన్నిటిని concentrate చేస్తే effective గా పనిచేయడానికి వీలు అవుతుంది. అందువల్ల ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తుందా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:—జిల్లాకు ఒక Rural Industrial Estate పెట్టాలనే ఉద్దేశ్యము వుంది.

Sri M. N. Laxminarasayya :—There is provision for setting up a rural industrial estate Guntur District during the Third Five Year Plan. The

Zilla Parished has selected Vetapalem in Bapatla Taluk for the location of the Rural Industrial Estate.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—పోనీ Private Industrial Estates Sectors ఉన్నాయన్నారు. అటువంటిదేమైనా ఇప్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—సత్తెనపల్లిలో పెట్టేదానికి—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నేను అడిగేది సత్తెనపల్లి గురించే.

Sri M. N. Lakshminarasayya:—That is a separate question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—సత్తెనపల్లి దీనిలోనిదే- అదిగాకపోతే ఇది—

శ్రీ ఎస్. సంజీవరెడ్డి —ఇంకా ఎన్నో వేల గ్రామాలున్నాయి. ప్రతి గ్రామానికి అంటే, It can not be supplemented. అధ్యక్ష మహాశయా! అయితే ప్రతి ఊరులో కావాలంటారు. Every Constituency naturally wants some private Industrial Estate. కాబట్టి it is impossible to answer such a question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసలు వేసిన ప్రశ్న సత్తెనపల్లికి సంబంధించింది.—అందులో ఔనో కాదో ఏదో చెప్పాలి. ఔను అని Government ఎప్పుడూ చెప్పదు—మనకు అలవాటు లేదు—

శ్రీ జి. బాపనయ్య:—అధ్యక్షా, Industrial Estate కున్నూ, Rural Industrial Estates కున్నూ తేడా ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:—Rural Industrial Estate అంటే, 20,000 Population కంటే తక్కువ వున్న చోట ఏర్పరచే Estate.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—కష్టపడి question వేసినప్పుడు ఎస్. ఓ. No అని చెప్పికూర్చున్నట్లయితే, అది ఏ విధమైన సంతృప్తికరమైన answer కాదు—Proposal అనేది లేదు ? ఎందుకు లేదు ? అక్కడి పరిస్థితులు ఎటువంటివి ? అది ప్రభుత్వ policy కిఅనుగుణంగా లేదా ? అన్న విషయాలను చెప్పకుండా No అని చెప్పి మంత్రిగారు కూర్చోవడం కాస్త న్యాయంగా లేదు. No అన్నది answer కాదని మనవి చేస్తున్నాను. ఎందు చేత ? అక్కడ స్థలము లేకనా ? లేక గవర్నమెంటు దగ్గర డబ్బు లేకనా ? ఆ విషయం వ్రాస్తే సమగ్రమైన answer అవుతుంది, కాని Yes or No అంటే written statement అవదు—

Mr. Speaker:—If the question is, "whether there is any proposal... if not, why not ?" అదే అడుగుతే reasons ఇచ్చేవారేమో కాని మీ సలహా ఏమిటంటే ప్రశ్న వేసినప్పుడే జవాబు చెపితే బాగుంటుందని-

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—నేను మనవిచేసేది, పూర్వ కాలంమాదిరిగా కాకుండా, కాస్త పూర్తి answers ఇస్తే బాగుంటుంది. ఆయన అడిగింది, సత్తెనపల్లిలో assisted rural industry ఎందుకు పెట్టకూడదని.

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:— ఇదివరకే చెప్పాను. There is no answer.

శ్రీ జి. బాపనయ్య:– వేటపాలెంలో స్థాపించడానికి కారణం ఏమిటి? సత్తెనపల్లిలో వద్దనుకోవడానికి కారణం ఏమిటో సెలవిస్తారా?

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:- అది మాకేమీ సంబంధంలేదు. అది జిల్లాపరిషత్తువారు నిర్ణయించినటువంటి విషయం. గోపాలకృష్ణయ్యగారు జిల్లా పరిషత్తులో మెంబరు గనుక వారు అక్కడ ఒత్తిడి చేయలేదేమో నాకు తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- మంత్రులు జవాబు చెప్పేటప్పుడు, Chief Minister గారు జవాబు చెప్పితే చాలా చిక్కువస్తుంది. ఎందుకంటే వారు సత్తెనపల్లి వద్దు అంటారేమోనని ఈ మినిస్టరు అనుకోవచ్చు.

శ్రీ ఎస్. సంజీవరెడ్డి:- నేను వద్దనలేదండి.

MATCH INDUSTRY AT UDAYAGIRI

295—

900 Q.—*Sri K. Guruswami Reddy*(Put by Sri S. Vemayya):— Will the hon. Minister for Industries be pleased to state:

(*a*) whether the Government propose to start Match Industris at Udayagiri, Nellore district; and

(*b*) if so, when ?

Sri M. N. Laksimnarasayya :—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య:- ఇప్పుడు వచ్చిన ప్రశ్నకూడా అదే మాదిరిగా ఉన్నదండి, ఉదయగిరిలో అగ్గిపుల్లలకు పనికి వచ్చేటటువంటి కలప ఎక్కువగా ఉన్నది. దాని దృష్ట్యా అక్కడ అది establish చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

Sri M. N. Laksminarasayya:—There is no proposal for starting a match factory at Udayagiri in Nellore District either on co-operative lines or otherwise, as no applications have been received in this regard. There is also no such proposal under the consideration of the Government.

REDUCTION IN THE SUPPLY OF COAL QUOTA

296—

* 906 Q.—*Sri K. Guruswamy Reddy* (Put by Sri S. Vemayya):— Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether it is a fact that Government of India reduced the quota recently in the supply of coal required for the state ;

(*b*) if so, whether the State Government represented the matter to the Central Government; and

(*c*) the result of the same ?

Sri M. N. Lakshminarasayya:—

(*a*) The Government of India had proposed to reduce the coal quota of this State to 1147 wagons per month with effect from 1st May 1962.

(*b*) This Government made a strong representation to the Government of India against this proposed cut.

(*c*) The Government of India restored the quota to the level of the receipts of last year i.e., 1800 wagons per month.

శ్రీ ఎస్. వేమయ్య:— మనకు రాష్ట్రంలో industries చాలా స్వల్పంగా ఉన్నాయి. దానితోటి, coal supply రాకపోవడంవల్ల కొన్ని పరిశ్రమలు close చేయడం జరుగుతున్నది. ఉదాహరణకు నెల్లూరులో ఉన్నటువంటి సిరామిక్ ఫ్యాక్టరీ coal supply లేని దానివల్ల దెబ్బతినిపోవడం జరిగింది. అందువలన ఈ coal quota reduce కాకుండా ఇంకా ఎక్కువ వచ్చేదానికి కృషి చేసి తెప్పిస్తారా?

Sri. M. N. Lakshminarasiah:— In this connection, I will read out something, Sir. This Government had also strongly represented to the Government of India that the coal allotment of the State should be kept at 1900 wagons per month. A. D. O. letter was also issued from the Chief Minister to the Minister for Mines and Fuel, Government of India. In this letter, the Government of India was requested to keep the reduction proposals in abeyance till our State officers discussed the matter with the Government of India.
మన officers discuss చేసినారు. దానిని restore చేయడానికి వారు అంగీకరించారండి.

శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా, మనకు coal తగ్గించడమే కాకుండా మనకు allot చేసినటువంటిది కూడా మనం సకాలంలో తెచ్చుకోకపోవడం, కొన్ని communications ఇబ్బందులవల్ల కూడా జరుగుతున్నది. కనుక, ఇక్కడ మనం కొన్ని reserve pools పెట్టుకొని అది అందినప్పుడల్లా తెచ్చుకొని ఇక్కడ reserve లో పెట్టుకొంటె బాగుంటుంది. ఈ విషయం ఏమైనా ప్రభుత్వము ఆలోచించిందా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— ఆలోచిస్తామండి.

Cases Filed under Prohibition Act

297—

*539 Q.—*Sri P. V. Ramana:*—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state ;

(*a*) the number of cases filed under Probihition Act during 1960-61 ;

(*b*) the amount derived through fines levied in the said cases ; and

(*c*) the expenditure incurred for the implementation of the Prohibition Act during 1960-61 ?

The Minister for Excise and Prohibition (*Sri M. R. Appa* Rao):—

(*a*) to (*c*) The particulars have been called for from the subordinate authorities and they are awaited. The information will be placed on the Table of the House as soon as it is received.

Sir, this entails collection of statistics from every Taluk Office and Sub Magistrate's Court. So, it takes some time. We sent wires also to the Collectors to expedite the supply of information.

Mr. Speaker :—That is no answer. You must have collected information by now. You are given sufficient time. Imformation is being called for and it is being awaited is no answer.

Sri M. R. Appa Rao :—No, Sir. We sent wires.

Mr. Speaker :—It is no good. You must send urgent reminders and see that the imformation is received by the time the question comes up to be asked in the House. Hereafter, please see that such things are not repeated.

Sri N. Sanjiva Reddy:—We will have to get the information. If it is delayed, the members may say ' it is more delayed '. So this is only a tentative answer. When the final information comes, naturally we have to answer the question. We have to get the information from all Tahsils and Sub Magistrates. That means hundreds and thousands of them will have to send information. Only to avoid its being said that it is not answered, we just gave that information. It is only a tentative answer. When the full answer comes, certainly we do....

Mr. Speaker:—For the same reason, of course the hon. Minister ought to have asked for extension of time.

Sri N. Sanjiva Reddy :—It almost amounts to asking for extension of time.

Mr. Speaker:—Not in the House : not, when the question comes before the House.

Sri N. Sanjiva Reddy : No, Sir. It is left to the Speaker to repeat the question. You can say, Sir, ' this must be answered again '. After all, it is left to you to decide whether the question is important enough to be answered again or the information in respect thereto should be placed on the Table. That is left to you. He is only saying that he wants time. In saying that, he says " I have called forinformation. It has not yet come. If you want, I will place it on the Table of the House ". If the Speaker so decides, naturally we will answer it in the House.

Mr. Speaker :—What I am suggesting is that even before the question is included in the list, he could have asked for extension of time and I would have granted time. That would have been better. In that case, the question itself would not have been included in the list. There are some questions which involve sometime for getting answers—say one month or one and half months or so, because they have to get figures from all the Taluk Headquarters or the Districts. You could certainly ask for extension of time on that ground.

Sri N. Sanjiva Reddy :—I would like to have the views of the hon. Leader of the Opposition.

Sri T. Nagi Reddy :—The question is concerned with the year 1960-61. I expect the Government should have—I do not know the procedure—annual reports for each department or sub-department. Generally such cases as these—amounts levied and amounts derived—must have been in what is known as annual report. If it has not been there, it is very difficult to get the answers from the Districts, and it will certainly take some time.

Sri N. Sanjiva Reddy:—I may clarify for the information of the hon. Member. For the year 1961-62, some cases will be in the process of court, some cases are completed and some cases would have been completed just now. I do not think we will have the whole information immediately here in the Secretariat.

Sri T. Nagi Reddy :—It is for the year 1960-61. That is why I say I do not know whether they have got the annual reports. Now that the question has come here, I suggest that if the information is not provided, it can be postponed till the next date-for ten days or so. But then the ministry must try to get the material relating to 1960-61 as early as possible.

Sri M. R. Appa Rao :—It is abviously not available with the Government : otherwise, we do not.

Mr. Speaker :—Just one thing.

Sri T. Nagi Reddy :—What about annual reports.

మిస్టర్ స్పీకర్:- 1960-61 కి సంబంధించిన information వచ్చిఉండవచ్చు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:- వచ్చి ఉంటె, the Ministers will certainly place it on the Table of the House.

శ్రీ ఎస్. ఆర్. డాంగ్లా:- అయిన ఆలస్యం ఏలాగు అయింది. రేపు ప్రొద్దున supplementriesవస్తే మరల లేదని అనవచ్చు. కనుక, illicit tapping cases ఎన్ని, ఇలాంటి disclosed cases ఎన్ని, త్రాగుడు cases ఎన్ని ఈ information కూడా ఇస్తే బాగుంటుంది.

(No Answer.)

TENALI MUNICIPALITY.

298—

*453 Q.—*Sri V. Sri Krishna* :—Will the hon. Minister for Municipal Administration and Housing be pleased to state :

(*a*) whether it is a fact that the term of the Municipal Councillors of Tenali Municipality expired and they ceased to be the members of the same under Section 50 (1) of the Andhra Pradesh Municipalities Act;

(*b*) whether the Government received any representations in in February-March 1962, stating that the Municipal records of the above municipality have been tampered with and made certain corrections illegally to continue their membership; and

(*c*) if so, the action taken by the Government against the responsible officials who tampered with the official records ?

The Minister for Municipal Administration (Sri A. Venkataramayya) : (*a*) The answer is in the negative.

(*b*) The answer is in the negative.

(*c*) Does not arise.

(ఎ) లేదండి.

(బి) లేదండి.

(సి) ఉత్పన్నంకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ విషయంలో ఫిబ్రవరి 27 న, కౌన్సిలర్ కమీషనరుగారికి ఒక రిపోర్టు పంపించారు. ఫిబ్రవరి 28 న Director of Municipalities కు telegram ఇచ్చారు. మార్చి 2 న petition పంపించారు. ఈ రెంటిని కూడా విచారించవలసిందని చెప్పాము. Jurisdiction కానటువంటి మరొక Regional office కు వారు ఆ report పంపించారు. మరి ఇంత జరిగినగాని, అది ప్రభుత్వదృష్టికి రాలేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. వెంకటరామయ్య:—పిటీషను పెట్టినమాట వాస్తవమే. ఏదైనా వచ్చిందా అంటె, ప్రభుత్వానికేమీ రాలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ప్రభుత్వానికది రాలేదంటె, ఈ విషయం గురించి ఇన్ని రిపోర్టులు వచ్చి, enquiries జరిగినప్పుడు, అదేమి జరిగిందో చెప్పితే బాగుంటుంది. ఈ నలుగురి విషయంలో, 1951 Act క్రింద రద్దు అయినటువంటిది. మరల ఎట్లావచ్చిందో పరిశీలించి చెప్పుతారా ? ఒక councillor మునిసిపల్ కమీషనరుకు complaint చేయటం, తదుపరి Director of Municipalities కు telegram, memorandum పంపటం, దానిపై Jurisdiction లేని Regional officer కు enquiry కి పంపటం, అదికూడా jurisdiction కాదని వారు సమాధానం వ్రాయటం మంత్రిగారిదృష్టికి రాలేదా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య:— Enquiry జరిగింది. ఆ న్యాయవస్థ Act ప్రకారం, వాళ్ల membership ఏమీ రద్దుకాలేదని report వచ్చింది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:— Enquiry జరిగిందని ఒకప్రక్కన ఒప్పుకొంటున్నారు. మరొకప్రక్కన ప్రభుత్వానికేమీ రాలేదంటున్నారు. మరి ప్రభుత్వం అంటె, వారిదృష్టిలో మినిష్టరు లేక సెక్రెటేరియట్ వరకేనా? క్రింది ఆఫీసర్లు ప్రభుత్వంక్రిందికి రారా? ఎందుకంటె ఆ information detailed గా వారికి కూడా తెలుసు. అయినప్పటికీ, లేదని జవాబు చెప్పుతున్నారు. అంటే, క్రింది ఆఫీసరు ప్రభుత్వము లెక్కలోకి రారా అండి!

శ్రీ ఎ. వెంకటరామయ్య:— కమీషనరు దగ్గర వాళ్లు petition పెట్టారు. ప్రభుత్వానికి అంటె Secretariat లో petition పెట్టలేదని చెప్పాను.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఇకమీదట మేము ఏమి చేయాలో తెలియదు. ఇక మీదట ఏదైనా వచ్చిందా అడిగేటప్పుడు, Secretariat కు వచ్చిందా, Department కు వచ్చిందా, లేక తాశీల్దారుకు గాని కలెక్టరుకు గాని వచ్చిందా అని అడగమంటారా?

(No Answer)

SLUM CLEARANCE IN THE MUNICIPAL AREAS.

299—

*486 Q.—Sarvasri P. Gunnayya and T. Potharaju:— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government have prepared any schemes for slum clearance in the municipal areas of the State;

(b) if so, whether steps have been taken for the said purpose in any of the districts during 1961-62; and

(c) if so, the district-wise names of such municipalities and the amount of expenditure incurred thereon ?

Sri A. Venkata Rammayya:—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative.

(c) A statement indicating the details of the schemes taken up during 1961–62 is placed on the Table of the House.

(ఎ) చేసినారు.

(బి) తీసుకున్నారు.

(సి) 1961-62 లో తీసుకోబడిన పథకాల వివరాల statement సభా సమక్షమున ఉంచబడినది.

STATEMENT PLCAED ON THE TABLE OF THE HOUSE

STATEMENT SHOWING THE LETAILS OF THE PROJECTS TAKEN UP UNDER SLUM CLEARANCE SCHEME DURING 1961-62.

Name of the Project.	Name of the sponsoring agent.	Number of tenements.	estimated cost.	Expenditure during 1961-62.	Present Stage.
(1)	(2)	(3)	(4)	(5)	(6)
			Rs. i lakhs.		
SPILL OVER SCHEMES :					
Hyderabad City ;					
1. Yakutpura Slum learance Scheme.	Hyderabad Housing Board.	204 SRTs. 200 plots.	9.64	23,336	200 plots and 204 tenements were completep
2. Domalguda Slum Clearance Scheme.	Do.	64 tenements.	1.82	804	Only 48 SRTs. were completed.
Vijayawada Municipality ;					
Bhaskararaopet Slum Clearance Scheme.	Director of Town Planning.	281 plots	2.76	Nil.	Scheme not yet started. L. A. Proceedings not yet completed.
Juntur Municipality ;					
1. Ring Road Area Slum Clearance Scheme.	Do.	137 plots	1.63	Ni..	Do.
2. Israilpet Slum Clearance Scheme.	Do.	290 plots	2.96	Nil.	Do.

Visakhapatnam Municipality;					
Ganjipeta Slum Clearance Scheme.	Director of Town Planning.	180 plots	2.08	69,000	28 plots developed so far. L. A. Proceedings regarding other parts of the scheme are to be finalised.
New Schemes (1961-62):					
Hyderabad City;					
Yakutpura Slum Clearance Scheme (Housing Board has taken up this scheme in Government sanction).	Hyderabad Housing Board.	38 SRTs.	5.50	–29,859	Expenditure incurred in anticipatioon of Government sanction.
Vijayawada Municipality (Krishna District):					
Mutyalampadu, Slum Clearance Scheme.	Director of Town Planning.	2,530 plots	5.00	1,87,500	Work is in progress.
Tenali Municipality (Guntur district):					
Chinravuru Slum Clearance Scheme.	Director of Town Planning.	123 plots	1.91	Nil.	Recently sanctioned. Not yet started.
Adoni Municipality (Kurnool district):					
Adoni Municipality Slum Clearance Scheme.	Do.	147 plots	1.52	Nil.	Do.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు):— ఇప్పుడు ఏయే జిల్లాలలో ఏయే పథకాలు చేశారో, తరువాత జిల్లావారీ ఎంతడబ్బు అమలుచేశారో, జిల్లాలో ఎన్ని ఇళ్లు కట్టడానికి ఏర్పాటుచేశారో సెలవిస్తారా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య:— ఆ వివరాలన్నీ తమయెదుట ఉంచబడినవి.

DRINKING WATER SUPPLY IN ALUR TALUQ.

300—

*501 Q.—*Sri H. Sitarama Reddy* (Adoni) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(*a*) whether it is a fact that drinking water is being supplied to some villages in Allur taluq, Kurnool district, by lorries since three years including this year ;

(*b*) whether there is any proposal before the Government to tide over this difficulty ; and

(*c*) whether the Government propose to bring that area into the ayacut under the high level canal of the Tungabhadra Project as a permanent measure of solution ?

Sri A. Venkataramayya :—

(*a*) The answer is in the affirmative.

(*b*) The President, Alur Panchayat Samithi submitted proposals to provide drinking water suppy facilities in 17 villages at a cost of, Rs. 53,00,000. He has been advised to contact the Commissioner Panchayat Raj and Zilla Parishad, Kurnool to provide drinking water facilities to individual villages instead of providing a combined Water Supply Schleme to all the villages.

(*c*) The Alur Taluk will get irrigation benefits only from the Tungabhadra Project High Level canal when stage II of the scheme is taken up. It is not possible to say now whether the area referred to will be included in the ayacut of the Tungabhadra Project High Level Canal scheme.

(ఎ) అవునండి.

(బి) 17 గ్రామాలలో నీటి సరఫరా చేయుటకు 53 లక్షలకు ఆలూరు పంచాయితి అధ్యక్షులు ప్రతిపాదనలు పంపియున్నారు- అన్ని గ్రామాలకు కలిపి ఒక ఉమ్మడి నీటిసరఫరా పథకంకన్న విడిగా ప్రతి గ్రామానికి నిరు సరఫరా చేయటానికిగాను కర్నూలులో పంచాయితీరాజ్ కమిషనరుగారిని సంప్రదించమని ప్రభుత్వం సలహా యిచ్చింది.

(సి) తుంగభద్ర హైలెవెల్ స్కీముయొక్క రెండవదశ అమలు జరిపేటప్పుడు ఆలూరు తాలూకా, వ్యవసాయ సౌకర్యాలు పొందగలుగుతుంది. పైన చెప్పబడిన సలాలు తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ పథకంయొక్క ఆయకట్టక్రింద చేర్చబడునో, లేదో, ఇప్పుడు చెప్పటం సాధ్యంకాదు.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఆ ప్రశ్నగురించి రెండు విషయాలు మీ దృష్టికి తెస్తాను. మొదటిది— ఈ ప్రశ్నకు యిచ్చిన జవాబు వాస్తవంకాదు. ఈ House కు సక్రమమైన correct answer యివ్వటానికి ప్రభుత్వం తప్పించుకునేందుకు ఈ జవాబు యిచ్చారనేది— మొదటి చార్జి. ఇది చార్జి క్రిందనే పెట్టదలచుకొన్నాను. రెండవది— ప్రభుత్వానికి తెలియదని చెప్పటం వాస్తవంకాదు. It is not proper to say like that to the House; it is not respecting the House.

ఇక్కడ అడిగిన ప్రశ్న దానిమీద ఎంక్వైరీ జరిగిందా అని. జరిగిందని మంత్రిగారికి తెలుసు. తరువాత నిర్ణయానికి వచ్చింది మంత్రిగారికి తెలుసు. అయినప్పుడు వారిచ్చిన సమాధానం "No" ; "Does not arise". దానిమీద వాస్తవంగా నాలాంటివాడు సప్లిమెంటరీ వేయడు. It is a kind of half-truth ust pressed upon us so that we cannot put supplementaries, It is not proper upon Government to say like that. I would like to ask Government through you, Mr. Speaker, Sir.

అయితే గవర్నమెంటు అంటే ఏది? ఎక్కడ నిలబడుతుంది? గవర్నమెంటుకు limit ఎక్కడ? ఈ విధమైన answer యివ్వటం మంచిదికాదు. మీరు రూలింగ్ యివ్వవలసిన అవసరం ఉన్నది. అటువంటిది ఎంక్వైరీ జరిగిందో లేదో మీమీ నరుకు తెలియదా? కమిషనర్ సమాధానం పంపలేదా? Is it with the Commissioner or is it at th Secretariat, or is it at the Ministerial level or even at the Cabinet level that this has been done? If it is the Commissioner, the hon. Minister must take enough action against him for having sent such an answer. It is the responsibility of the hon. Minister here, especially when it is a writen question having been given ten days earlier. Supplementaries are asked now.

ఈ విధమైనవి సభాహక్కులకు చాల భంగకరమైనవని అమర్యాదకరమైనవని చెప్పదలచు కొన్నాను. కఠినపదాలు ఉపయోగించినందుకు క్షమించండి. సప్లిమెంటరీస్‌లో వాస్తవం తెలిసిన తరువాత కోపం వచ్చినదంటే దానికి కారణం ఉన్నది. ఇకముందు ఇటువంటివి జరగకుండ మంత్రులను అదుపులో పెడతారని ఆశిస్తున్నాను.

Mr. Speaker :— My own feeling is that some of the hon. Ministers certainly are trying to give very exhaustive answers. Many of them are coming prepared. Some of them, ofcourse, are not able to give exhaustive answers for several reasons. I expect every one of them to come prepared. I am sure they will try to give as much information as the hon. members want. Hereafter, I direct them so. I am sure, they know their responsibility. I would once again ask them to give full information for any question. They are trying to collect information from their subordinates ofcourse and they will place information on the Table of the House. They are all making honest attempt and if, the House feels that they are not giving proper answers, they will certainly try to give exhaustive answers.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మీరు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. కాని ఇందులో ఒకటి ఉన్నది. ఎందుచేతనంటే మనం కోర్టు స్టేటుమెంట్సులో

plaintiff చెప్పింది—"no" అంటే, 'అయింది' ఏమిటోకూడ వ్రాయాలి. "No" అన్నప్పుడు ఉన్న పరిస్థితికూడ వ్రాస్తే అది సమగ్రమైన జవాబు అవుతుంది. ఆవిధంగానే గవర్నమెంటువారు ఇకముందు 'no' అని జవాబు చెప్పేటప్పుడు అక్కడ ఉన్నదికూడ—కలిసివ్రాస్తే మంచిదని తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి:—ఒక ప్రశ్న గౌ. సభ్యులు అడిగినప్పుడు దాని పుట్టు పూర్వోత్తరాలన్నీ సమాధానంలో చెప్పారు. మావద్ద ఉంటాయి. అది supplementaries లో కావాలన్నప్పుడు యిస్తాము. For supplementaries, there is a note with us Otherwise, if you want us to read the whole note that is given to us for supplement aries. or if it is the desire of the House that we should do so, there is no difficulty for us to read the whole supplementary note, that is given to us. అయిదారు పేజీలు ఉంటుంది. చదవమంటే తప్పక చదువుతాము.

Mr. Speaker:— There are also some practical difficulties. ప్రతి ప్రశ్నకు ఉన్న information అంతా చదువుకుంటూపోతే మనకు ఉన్న ప్రశ్నలన్నీ టైములో పూర్తి చేయలేము. We have got 20 questions and each question will have 3 minutes. We have to finish all the 20 questions in one hour. The hon. members of course, are interested in eliciting more information. I think the Goverment will certainly furnish the information.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—మంత్రులవద్ద ఉన్న "note" అంతా చదవమని నేను అడుగుటలేదు. ఈ ప్రశ్నలో ఉన్నది— tampering అయినదా, లేదా? గవర్నమెంటు నోటీసుకు వచ్చిందా? లేదా? అంతే. "Tampering కాలేదు, అటువంటిది మా దృష్టికి రాలేదు, మాకు అప్లికేషన్ రాలేదుగాని కమీషనర్‌కు వెళ్ళింది, దాని ఉదంతం—ఇది" అని చెబితే సప్లిమెంటరీస్ ఉండవు. గౌ॥ సభ్యులు సప్లిమెంటరీస్ అడిగేవరకు ఎందుకు ఊరుకోవాలి? ఇటువంటి serious allegation చేసినప్పుడు ఇక్కడ ఉండే 300 మెంబర్సుకూ interest ఉంటుంది. అందుచేత జవాబులు సమగ్రంగా యివ్వాలి. దీర్ఘంగా ఉండాలని కాదు. ఉన్న నాలుగు విషయాలు కలిపి సంక్షిప్తంగా చెప్పవచ్చు.

Mr. Speaker:—You must also know the limitations of the hon. Ministers. In this House it is not proper for me to make my own observations. Ofcourse, they are trying to give as much information as possible. Any way, they will bear your suggestion also in mind.

Sri T. Nagi Reddy :—If it is not inconvenient for them, Sir.

శ్రీ తెన్నేటి విశ్వనాధ :— దుస్సాధ్యం అయితే సరే. దానికి ఏమీ చెప్పేది లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అది Director of Municipalities కు వచ్చి ఎంక్వైరీ జరిగి క్రిందికి పంపినప్పటికికూడ—లేదు, అని సమాధానం చెప్పారు.

Mr. Speaker :—We are going back again.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ముఖ్యమంత్రిగారు సప్లిమెంటరీస్‌కు సిద్ధము కాలేదని అంటున్నారు. ఈ విషయంలో సమాచారం వుండికూడా చెప్ప నిరాకరించారు గదా?

శ్రీ యస్. సంజీవరెడ్డి :— మాకు information ఉంటే చెబుతాము. గౌ॥ సభ్యులకు తెలిసిన information ఇక్కడ ఆఫీసుకు రాకపోవచ్చును. వారికి తెలిసిన విషయాలు డిప్యూటీ సెక్రటరీస్ వరకు తెలుసుకొనుట సరైనది కాదు. మళ్లీ ఎంక్వైరీ చేయవచ్చును. Certainly it will be considered. ఈ ప్రశ్న అసెంబ్లీలో వేశారు, ఎందుకు information యివ్వరు అని అడిగి తెప్పించవచ్చును. There is no difficulty about this.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Figures యిచ్చేటప్పుడు గవర్నమెంటువద్ద లేవని చెబుతున్నారు. అది గవర్నమెంటుకే నష్టం. "not available" అంటే అర్థం అవుతుంది.

CALLING ATTENTION TO A MASTTER OF URGENT PUBLIC IMPORTANCE

re : Refusal of admission into colleges for the children of Government servants in Hyderabad city without Mulki certificates.

Mr. Speaker :—Now, under Rule 74, hon. Sri Hashim has given notice regarding some difficulties experienced by the parents and guardians in the matter of admission of some of the pupils who are the children of Government servants working in the Hyderabad City.

The hon. member who has given notice is not present in the House.

The Minister for Education (*Sri P.V.G. Raju*) :—Any how, I will reply, Sir.

Mr. Speaker :—Yes.

Sri P.V.G. Raju :—The rules governing admission to the educational institutions in Telangana have been issued in G.O. No. 2350 (Education), dated 10th July 1961, on the basis of the recommendations of the Andhra Pradesh Regional Committee. According to clause 16, thereof, the rules of domecile should be strictly observed in all the colleges including the evening colleges and the professional colleges The only exception to this requirement is in respect of the sons and daughters of officers of Government belonging to Andhra region and working in the capital and they may be admitted to pre-professional and professional courses and polytechnics subject to their taking chances in the general competition along with other candidates.

Mr. Speaker :—The hon. Minister for Law and Information will please reply on the Demand for Jails.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1962-63.

VOTING OF DEMANDS FOR GRANTS.

DEMAND No. XII—Jails Rs. 61,74,900.

న్యాయ సమాచారశాఖల మంత్రి (శ్రీ పి.వి. నరసింహారావు):— అధ్యక్షా, ప్రప్రథమంగా, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కారాగారాల విషయమై ఒక ప్రత్యేకమైన డిమాండ్ ప్రారంభించటం చాలా ఉపయుక్తముగా ఉన్నదని నిన్న జరిగిన చర్చవల్ల వ్యక్తమయినది. 14 మంది గౌరవసభ్యులు ఇందులో

పాల్గొన్నారు. చాలా చక్కని ఉపన్యాసాలు చేశారు. చాలా ఉపయుక్తమైన సూచనలు చేశారు. గౌ. సభ్యులు చేసిన ఉపన్యాసాలకు ఇప్పుడే ప్రత్యుత్తరము చెప్పగలను నేను, ప్రప్రథమములో శ్రీ గున్నయ్యగారికి క్షమాపణ చెప్పుకోవలసిఉన్నది. వారు తెలుగులో యీ నోట్ యొక్క అనువాదం ఇవ్వలేదని తమ ఆక్షేపణను తెలపటం జరిగింది. ఆ నోట్ ఇచ్చినపుడు నాకు కొంత పిక్క వణకుతూనే ఉంది; తెలుగులో నోట్ ఇవ్వటానికి సమయం లేకపోయిందే అని ప్రత్యేకపరిస్థితులలో, వరుసగా రెండు రోజులు సెలవలు రావటంవల్ల, యీ నోట్‌ను ట్రాన్స్‌లేట్ చేయించి, సైక్లోస్టయిల్ చేయించటం కష్టసాధ్యమయింది. ఇంగ్లీషులో నోట్ ప్రిపేర్ చేయటానికే చాలా ఆలస్యం అయిపోయింది. ప్రత్యేక పరిస్థితులలో తెలుగులో ఇవ్వటానికి సాధ్యం కాకపోయిందే తప్ప—తెలుగులో ఇవ్వకూడదనే ఉద్దేశ్యంగాని, ఇంగ్లీషులో ఇస్తే చాలుననే ఉద్దేశ్యంకాని నాకులేదని మనవి చేస్తున్నాను. దానికి ప్రాయశ్చిత్తంగానే ఆ నోట్‌లో ఉన్నటువంటి విషయాలను విపులంగా తెలుగులోనే మనవి చేశాను. చర్చలో పాల్గొన్నవారిలో ప్రథములు శ్రీ నాగిరెడ్డిగారు. రాజమండ్రి జైలు విషయంలో వారు కొన్ని వివరాలు చెప్పారు. రాజమండ్రి జైలు విషయంలో ప్రస్తుతం చర్చలలోకి వెళ్ళవద్దని వివరాలలోకి వెళ్ళవద్దని నేను చేసిన అపీలును వారు గౌరవించినందుకు నేను చాలా కృతజ్ఞుడిని. అయినా రాజమండ్రి జైలులో గత సంవత్సరం వందమందికిపైగా ఖైదీలు చనిపోయారని వారు చెప్పారు. దాని విషయంలో ఒక ప్రశ్న వేశామని చెప్పారు. అది వచ్చినపుడు దానికి ప్రత్యుత్తరం ఇస్తాను. ఇలాంటి ప్రశ్న ఒకటి కౌన్సిల్‌లోవచ్చింది. 1961 లో ఎంతమంది మరణించారని కౌన్సిల్‌లో ఒక ప్రశ్న వచ్చింది. అంతకు ముందు సంవత్సరాలలో కూడ ఎంతమంది మరణించారని సప్లిమెంటరీ ప్రశ్నలు అడుగుతారని ఊహించి గత మూడు సంవత్సరాల ఫిగర్స్ తెప్పించటం జరిగింది. 1959 లో 89 డెత్స్, 1960 లో 70, 1961 లో 43. ఇవి సరైన ఫిగర్స్ గనుక, నాగిరెడ్డిగారు చాలా డెత్స్ జరిగాయనే ఇంప్రెషన్‌లో ఉన్నట్లయితే అది సరైంది కాదని మనవిచేస్తున్నాను. ప్రత్యేకంగా 1961 లోనే అత్యధిక సంఖ్యలో అక్కడ డెత్స్ జరిగాయనే వారు ఉద్దేశించినట్లయితే, అది పొరపాటని చెబుతున్నాను. మూడు సంవత్సరాలలెక్కలు చూసినట్లయితే, సంవత్సరం సంవత్సరం డెత్స్ సంఖ్య తగ్గుతున్నట్లు తెలుస్తుంది. ఆ తగ్గటం కూడ చెప్పుకోతగ్గంతగా తగ్గుతున్నదే గాని, హెచ్చటంలేదని మనవిచేస్తున్నాను. వారు చెప్పిన విషయాలలో చాలా ముఖ్యమైనది ఇనుపపాత్రలలో వండటం. ఈ పద్ధతి ఆంధ్రప్రాంతంలోని కారాగారాల్లో ఉన్నందువల్ల అప్పుడప్పుడు పాయిజనింగ్ కూడ జరుగుతున్నదని, దానివల్ల ఖైదీల ఆరోగ్యం చెడిపోతున్నదని, కాబట్టి అది మార్పించాలని చెప్పారు. ఇదికూడ ఆంధ్ర తెలంగాణా కారాగారాల్లో ఉన్నటువంటి వ్యత్యాసాల్లో ఒకటి. తెలంగాణాలోని కారాగారాల్లో ఇత్తడిపాత్రలలో వంట జరుగుతుంది. ఆంధ్రకారాగారాల్లో వారు చెప్పినట్లు ఇనుప పాత్రలలో వంట చేయబడుతుంది, వాస్తవమే. అయితే నిన్న దీనికి సంబంధించిన అధికారులతో నేను సంప్రతించినపుడు వారు చెప్పింది ఏమిటంటే,—"ఈ పాత్రలను మార్చాలనే ఉద్దేశ్యం ఉన్నది; కాని

ప్రస్తుతం ఇక్కడి పాత్రలు తయారుచేయటానికి ఒక సర్టిఫికెట్ ఫర్నేస్ ... కావలసివస్తుంది; అది హైదరాబాద్‌లో లభ్యం కావటంలేదు''—అని చెప్పారు. అది హైదరాబాద్‌లో లభ్యం కానంత మాత్రాన ... ఉపేక్షించి ఉండరాదని, ఎక్కడ దొరికితే అక్కడనుండి వెంటనే తెప్పించే ప్రయత్నం చేయాలని; ... ప్రస్తుతం ఆంధ్ర జైళ్లలో ఇక్కడి పాత్రలను తయారుచేయించి, ఇక్కడి పాత్రలలో ఉండటానికి పర్యాప్తం చేయాలని కోరుతున్నాను ... తెలంగాణాలో ఇనుప పాత్రలలో ... చేసిన ... ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఇంటిగ్రేషన్ జరిగినప్పటికీ, రెండు ప్రాంతాలలో ఉన్న చెడును తీసుకొని, రెండు ప్రాంతాలలో ఉన్న మంచిని వదిలి వేస్తున్నారని, రెండు ప్రాంతాలలో ఉన్న అభివృద్ధి నిరోధక పద్ధతులు తీసుకోవటమే ఇంటిగ్రేషన్‌కు పరిష్కారం కాదని వారు చెప్పారు. అది సరైనది కాదు. ఈ ఇంటిగ్రేషన్ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటె.....

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :- అంతకుముందు రెండు ప్రాంతాలలో ఉన్న చెడును తీసుకొని కొన్ని విషయాలలో రూల్సు ఇంటిగ్రేట్ చేయటం జరిగింది, అప్పుడు ఆవిధంగా జరగదని ఆశిస్తున్నానని చెప్పాను. అయితే మంత్రిగారు అక్కడున్న మంచినీ, ఇక్కడున్న మంచినీ తీసుకొంటున్నామని చెప్పారు గనుక, మంచి జరుగుతుందని ఆశిస్తున్నాము.

శ్రీ పి. వి. నరసింహారావు :— వారు సూచించిన ప్రకారంగానే ఇంటిగ్రేషన్ జరుగుతుంది. తెలంగాణా జైళ్లలోను, ఆంధ్రప్రాంత జైళ్లలోను ఉన్న ఖైదీలను మరింత ఇబ్బంది పెట్టటానికి ఏమేమి పద్ధతులున్నాయి అన్నది కాదు మేము శోధించేది ఇక్కడున్న ఇబ్బందులు, అక్కడున్న ఇబ్బందులు తొలగించి, రెండుప్రాంతాల ఖైదీలకు సౌకర్యాలు కలిగించాలనే ఉద్దేశ్యంతో యీ ఇంటిగ్రేషన్ జరుగుతుందని మనవిచేస్తున్నాను. పెరోల్ లీవు విషయం గురించి చెప్పారు. పెరోల్‌మీద వదలిపెట్టే కేసుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని వారు సెలవిచ్చారు. 1960, 61— ఈ రెండు సంవత్సరాల ఫిగర్సు ఇచ్చారు. ఆ సమాచారం తక్కువగా ఉన్నదని చెప్పారు. తక్కువగా ఉన్నమాట నిజమే, ఒక విషయం ఇక్కడ గమనించవలసిఉంటుంది. 125 గ్రాంటు చేశాము; 154 రిజక్టుచేశాము. అంటే ఏమిటి? 279 లో 125 గ్రాంటు చేశామన్నమాట. అంటే 45 పర్సెంట్ గ్రాంటుచేయటం జరిగింది. 500 అప్లికేషన్స్ వస్తే 300 గ్రాంట్ చేసేవారమేమో. 1960 లో పెట్టిన అప్లికేషన్సు సెక్రటేరియట్‌లోగాని, ఐ. జి. (ప్రిజన్స్) ఆఫీసులో గాని రెండు సంవత్సరాలు పడేసి కొద్ది మాత్రమే గ్రాంటు చేశామనే పరిస్థితి కాదు. అసలు వచ్చిన అప్లికేషన్సుయే 279, అందులో 125 గ్రాంట్ చేయటానికి అర్హత కలిగిఉన్నాయనే అభిప్రాయానికి వచ్చాము. తక్కినవాటిని గ్రాంట్ చేయకపోవటానికి అనేక కారణాలు ఉన్నాయి. పోలీసులు వ్రాసినదానినిబట్టి చేస్తామని కాదు. ఒకడు మూడునెలల పెరోల్‌మీద వెళతాడు. తిరిగి వస్తాడు. వచ్చి, మూడునెలలు నిండకముందే మళ్లీ ఒక అప్లికేషన్ పెడతాడు. అప్పుడు అతనికి మళ్లీ పెరోల్ ఇవ్వవలసిన అవసరంలేదని ప్రభుత్వం అనుకొంటుంది. సంతృప్తికరమైన కారణాలు లేనప్పుడే

రిజక్ట్ చేయటం జరుగుతుంది. పోలీసు వాళ్లు చెప్పారు కాబట్టి రిజక్ట్ చేస్తారని అను కోవటం సరైనదికాదు. అది సంపూర్ణ బాధ్యతతో చెబుతున్నాను. ఎందుకంటే, ఆ ఫైల్స్ నా దగ్గరకే వస్తాయి. నేను వాటిని పరిశీలిస్తూఉన్నాను. పోలీసువారి రిపోర్ట్స్ పైన ఆధారపడి, వారు వద్దంటే, వద్దుఅని— వారు కావాలంటే— కావాలి అనే పరిస్థితి లేదని మనవిచేస్తున్నాను.

(Srimati Roda Mistry in the Chair)

పెరోల్ సందర్భంలో, (B) class యిచ్చే సందర్భంలో, Premature release సందర్భంలో Sec. 401 క్రింద యిచ్చే సౌకర్యాల సందర్భంలో నేను ఒక ప్రత్యేకమైన మనవి సభ్యులందరికి చేయదలచుకొన్నాను. ఇదివరకు ఒక impression ఉండేది. బాగా ఆస్తి పాస్తులు ఉన్న మనిషి అయితే (B) class యిస్తారని, పెద్ద సేఠ్, షావుకార్ అయితే అన్ని సౌకర్యాలు దొరుకుతాయని, పేదవాడు అయితే అతనికి ఏ సౌకర్యము దొరకదని ఒక impression ఉండేది. నిన్న గౌరవ సభ్యుల ఉపన్యాసాలలో కూడ కొంతవరకు ఈ అభిప్రాయం ప్రతి ధ్వనించడం జరిగింది. ఇతరత్రా లేకున్నా కనీసం జైళ్ళలో నైనా, కృష్ణ జన్మస్థానంలో నైనా Status కు సంబంధించిన, కులానికి సంబంధించిన, మతానికి సంబంధించిన, వ్యత్యాసాలు ఉండవు అన్న నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకొన్నదని మనవిచేస్తున్నాను. We have handed down a policy statement to the effect that this Government cannot afford luxury jails for the benefit of millionnaire murderers and blue-blooded fellers. This is what we have told the Department and from now onwards only status will not be taken into account for giving B. Class. Age, infirmity and so many other considerations which entitle a person to higher class will be taken into account and only when he/she fulfils those conditions B. Class and A Class will be given to the persons concerned and not otherwise. కాబట్టి ఈ విషయంలో గౌరవసభ్యులకు ఎలాంటి సందేహం ఉండనవసరం లేదని మనవిచేస్తున్నాను. Status దేని కొరకు చూస్తాము అంటే అతని యొక్క antecedents ను తెలుసుకోడానికి చూస్తాము. పెద్ద కుటుంబంలో పుట్టి ఆస్థి పాస్తులు ఉండినవాడు అయితే రోజూ crime తోటే బ్రతకడం అనేది వృత్తి కాదు. ఏదో కారణం చేత జైలుకు వచ్చాడు అని అతని స్వభావానికి సంబంధించిన back ground ను ఆలోచించడానికి అతని status చూడ బడుతుంది గాని, Bank balance 8 లక్షలు ఉన్నది కనుక యితను A. class లో ఉండ డానికి అర్హుడు అని ఆవిధంగా ఆలోచించినట్లు గాని, యిచ్చినట్లు గాని నాకు ఈ 3, 4 మాసాల నుంచి స్ఫురించలేదు. ఇచ్చే వాడిని నేనే. From my personal knowledge I can say that. నాగిరెడ్డిగారు ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితులన్నీ ఎట్లా బాధాకరంగా ఉన్నాయో చెపుతూ. మాకు కొంచెం encouragement యిచ్చినందుకు నేను చాల కృతజ్ఞుణ్ణి. నిన్న మాట్లాడిన సభ్యులందరు నాకు కొంత encouragement యిచ్చినారు. ఈ ప్రభుత్వం కృతజ్ఞతతో వారి సూచనలు స్వీకరిస్తుందని మనవిచేస్తున్నాను.

తెన్నేటి విశ్వనాథంగారు latrines విషయంలో చాల గట్టిగా చెప్పారు. Latrines విషయం నేను తెలుసుకొన్నాను. అంతకన్నముందు ఒక చిన్నమాట మనవి చేయాల్సి ఉన్నది. విశ్వనాథంగారు మంత్రులు surprise visits చేయాలి అన్నారు. నాకు చాల సంతోషం. వారు ఈ సూచన యివ్వడానికి పూర్వమే నేను ఆ పని చేస్తూ వచ్చినాను. విశాఖపట్టణం jail ను మినహాయిస్తే నేను visit చేసిన ఏ జైలుకు కూడ ముందుగావస్తున్నానని చెప్పిపోలేదు. ఒక జైలుకు వెళ్ళినప్పుడు కలెక్టరు నా వెంటలేకపోతే నీవు ఎవరయ్యా అని అడిగే పరిస్థితి కూడ వచ్చేది. అంత surprise visits చేశాను. Visit చేసినసందర్భంలో మొట్టమొదలు పూలహారాలు వేయమని వాళ్ళదగ్గరకు వెళ్ళలేదు. Surprise visits లో పూలహారాలు ఉండవు. నేను straight గా వెళ్ళింది kitchen కు, అక్కడనుంచి store room కు, ఎక్కడెక్కడైతే అవకతవకలు జరుగుతున్నాయని వింటూవచ్చానో అటువంటి points నే ముందు attack చేయడం జరిగింది. అంతేకాదు. వాళ్ళకు భోజనం పెట్టేసమయం ఏదో private గా information తీసుకొని ఆ సమయానికి అక్కడ నేను తారసిల్లాను. నేను ఎప్పుడో సాయంత్రం 4 గంటలకుపోతే వాళ్ళు ఒక మంచి dish తయారుచేసి యిదే మేము యిచ్చే food అని sample చూపిస్తారేమోననే ఉద్దేశ్యంతో ఫలానా జైలులో ఏ సమయంలో భోజనం పెడతారో తెలుసుకొని ఆ సమయానికి నేను అక్కడ తారసిల్లడం జరిగింది. వాళ్ళ భోజనం చూచాను. వాళ్ల store చూశాను. ఏ ఏ జైళ్ళో నేను యిప్పుడు చెప్పాల్సిన అవసరంలేదు. కాని, నేను మీకు authentic గా చెపుతున్నాను. నేను visit చేసిన Jails లో బియ్యం, పప్పు వగైరా సామానులన్నీ చూచిన తరువాత, బియ్యంలో రాళ్ళు బాగా కలిసి ఉంటాయని చెప్పేదానికి, రాళ్ళుకూడ యింకెక్కడైనా పెట్టి, బియ్యం ఆ రాళ్ళు కలిపి వండుతారేమోనని అనుకోవాలి తప్పితే, బియ్యంలో రాళ్ళు కన్పించలేదు. పప్పులో రాళ్ళు కన్పించలేదు. Clear గా ఉన్నాయి. అయితే నేను చూచిన జైళ్ళ ప్రపంచం అంతటా ఉన్నాయని చెప్పలేను. అన్ని Jails, చూడడానికి time లేదు. ఎన్నో Jails ఉన్నాయి. రాష్ట్రంలో రెండు Central Jails చూడగలిగాను. తక్కిన Jails చూడలేదు. Special Jail Nellore చూడలేదు. కాని చూచినంతవరకు Surprise visits చేస్తున్నాను. ఆ జైల్సులో నాకు కొంతవరకు సంతృప్తి కలిగింది అని చెప్పడానికి అవకాశం ఉన్నది. ఆ Jails లోనే సంతృప్తికరంగా లేని విషయాలు ఎన్నో ఉన్నాయి. అక్కడ opinions వ్రాసే పుస్తకంలో ఖచ్చితంగా స్పష్టంగా వ్రాయడం జరిగింది. వాళ్ళను మందలించాను. వాళ్ళతో చర్చించాను. వాళ్ళ యిబ్బందులు ఏమిటో తెలుసుకొన్నాను. One side గా అన్నిజైళ్ళు భూతల నరకంగా ఉన్నాయని అనుకోవడం సరైన పద్ధతికాదు అని మనవి చేస్తున్నాను. జైళ్ళన్నీ భూతలస్వర్గంగా ఉన్నాయని నేను చెప్పడం లేదు. జైళ్ళను భూతల స్వర్గంగా మార్చాలనే ఉద్దేశ్యంకూడ ఈ ప్రభుత్వానికిలేదు. జైళ్ళు జైళ్ళుగానే ఉంటాయి. వీలైనన్ని సౌకర్యాలు కలిగించి, వాటిని సంస్కరించడానికి

అనువుగాఉండే వాతావరణం కల్పించడమే ఈ ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యమని మనవిచేస్తున్నాను.

విశ్వనాథంగారు latrines విషయం చెప్పారు. ఆ latrines కూడ నేను స్వయంగా కొన్ని జైళ్ళలో చూశాను. కొన్ని జైళ్ళలో వాటి పరిస్థితి బాగా లేనిమాట వాస్తవం. కొన్ని జైళ్ళలో flush system లేకపోయినప్పటికీ మొత్తానికి పరిశుభ్రత ఉన్నమాట వాస్తవము. హరిజనుడు ఎవరైన ఖైదీగా వచ్చినట్లయితే వానిచేత వెంటనే పాకీపని చేయిస్తారని, వాడు చేయనన్నప్పటికీ నాలుగు తన్నిఅయినా వానితో చేయిస్తారని charge వచ్చినది. నేను తెలుసుకొన్నాను. ఈనాడు కాదు పూర్వకాలంనుంచి Hyderabad Central Jail లో స్వామి రామానందతీర్థ, బూర్గుల రామకృష్ణరావు, మొదలైన కాంగ్రెసు నాయకులు, రాజబహాదూర్ గౌడ్ మొదలైన కమ్యూనిస్టునాయకులు ఉన్ననాడుకూడ Hyderabad Jail లో voluntary గా పాకీపని చేయడానికి సిద్ధపడేవాళ్ళకు కొదువ లేదు. కొరతలేదు అని report వచ్చినది. అనాటినుంచి నేటి వరకు కూడ.....

(*Mr. Speaker in the Chair*)

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అధ్యక్షా, . . .

శ్రీ పి. వి. నరసింహారావు:— నేను చెప్పిన తరువాత వారు చెపితే బాగుంటుంది. అధ్యక్షా, వాటన్నిటికి నేను జవాబుచెప్పడానికి సిద్ధంగా వున్నాను.

ఇదీ నాకు వచ్చిన రిపోర్టు—హైదరాబాదు రాష్ట్రము వున్నప్పటినుండి యీ నాటి వరకు కూడా రూపాయి, రూపాయిన్నర తీసుకుని మేము చేస్తామని వాలంటరీగా ముందుకు వచ్చేవారు చాలమంది వున్నారని చెబుతున్నారు. హరిజనుడు గనుక దొరికితే వాడిని తన్ని అయినాసరే వాడితో బలవంతంగా యీ పని చేయిస్తున్నారు అని మరొక చార్జి వచ్చినది. ఈ రెండింటిలో ఏది సత్యం ఏదసత్యం అనేది తేల్చి చెప్పే పరిస్థితిలో నేనిప్పుడు లేను. అయితే ప్రైమాఫేసీగా నాకు కనిపించేదేమంటే—అన్నింటి కంటే కూడా యీ రెమ్యూనరేషన్ చాలా తక్కువగా వుంది. నేను నిన్న యీ విషయాలన్నింటిని వారితో చర్చించాను. 'ఇదే పద్ధతి మొదటినుండి నడుస్తున్నది' అన్నారు వారు. అయితే యీ పరిస్థితిని బాగుచేయాలంటే రెమ్యూనరేషన్ పెంచడం అవసరమేమో, ఎంతోమంది వాలంటరీగా వస్తున్నారనేది నిజమైనప్పటికి, నమ్మడానికి వీలులేకుండా వుంది. ఏది ఏమైనప్పటికీ, యీ విషయాన్ని పరిశీలించవలసి వుంది. ఇంక దీనికి ఫైనల్ సొల్యూషన్ ఒకటే వుంది. అదేమిటంటే— అన్ని జైళ్ళలో ఫ్లష్ లాట్రిన్స్ ఏర్పాటు చేయడం. విశాఖపట్నం జైలులో కట్టించడానికి ప్రపోజల్స్ వచ్చాయి. ఆర్థిక కారణాలవలన వాటిని మేము వెంటనే మంజూరు చేయలేక పోయినాము. ప్రపోజల్స్ ప్రభుత్వం ముందు వున్నాయని మనవిజేస్తున్నాను. వీటిని ఒక ఫేజ్డ్ ప్రోగ్రామ్ ద్వారా పూర్తి చేసి, యీ సమస్యను పరిష్కరించవలయుననే ఉద్దేశమున్నది. అయితే ఇప్పుడు

మాత్రం రాష్ట్రంలో యిస్తున్న రెమ్యూనరేషన్ చాలా తక్కువగా వున్నదని అంగీకరిస్తున్నాను. దానిని కొంతవరకు వాలంటరీ బేసిస్ పైన అయినా పెంచవలయుననే సంకల్పం వుంది. నేనా విషయాలను చర్చించాను. డిపార్టుమెంటు వారిని ఒప్పించాను. ఆ విధంగా జరుగుతుందని మనవి జేస్తున్నాను. ఇంక శ్రీ విశ్వనాథంగారు మాట్లాడవచ్చును.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—డిపార్టుమెంటు వారి దృక్పథమే మార్చుకోవాలని నేను మనవి జేస్తున్నాను. రూపాయిన్నరను రెండు రూపాయిలు చేయడమూ, కాదా అనే సమస్యకాదు. అసలా దృక్పథమే మారాలి. హరిజనులను తప్పకుండా బలవంతపెడుతున్నారు. డిపార్టుమెంటు వారు చెప్పింది చాలా కాలస్‌గా వుంది. దానిని గమనించవద్దని మంత్రిగారితో చెబుతున్నాను. ఫ్లష్ లేవిట్రీస్ ఏర్పాటు చేయడం విషయంలో ప్రాక్టిస్ కండి.

శ్రీ పి. వి. నరసింహారావు:—నేను ఇంతకుముందు చెప్పాను. ఇవన్నీ యీ సమస్యను పూర్తిగా పరిష్కరించేవి కావు, పూర్తి పరిష్కారానికి ఫ్లష్ లేవెట్రీస్ ఏర్పాటు చేసుకోవాలి. అది ఒక్క రాత్రిలో అయ్యేపని కాదు. ఒక ఫేజ్డ్ ప్రోగ్రామ్ వేసుకుని మనం వెళ్లవలసి వుంటుంది. ఈ లోపల మాత్రం అక్కడ రెమ్యూనరేషన్ అయినా పెంచకపోతే మాత్రం చాలా యిబ్బంది కలుగుతుంది. బయట నుండి ప్రైవేటుగా స్కావెంజర్స్‌ను తీసుకువచ్చి చేయించాలంటే చాలా ఎక్కువ ఖర్చు అయ్యే పరిస్థితి వుంది. ఆ ఖర్చు భరించరానిదిగా వున్నది. అయినప్పటికి, నిన్న రఫ్‌గా కాల్‌క్యులేట్ చేశాము. ప్రస్తుతం రిలీఫ్ యివ్వడానికి ప్రయత్నించడమేగాని ఆ ఖర్చును భరించడానికి వీలయ్యే విధంగా లేదు. అందువలన నేను యింతకుముందు మనవిజేసినట్లుగా ఒక ఫేజ్డ్ ప్రోగ్రామ్ వేసుకుని, ఆ కార్యక్రమాన్ని ఫ్లష్ లేవెట్రీస్ కార్యక్రమాన్ని చేసుకుందాము. ఈ సభలో యీ చర్చ రాక పూర్వమే, నేను విశాఖపట్నం వెళ్లినప్పుడు యీ విషయం వారితో చర్చించటం జరిగింది. దానికి సంబంధించిన ప్రపోజల్స్ ప్రస్తుతం ప్రభుత్వం ముందు వున్నవి. వాటిని రివైజ్ చేసి ఆర్థిక మంత్రిగారిని మీ అందరి తరఫునా బ్రతిమలాడి కొంతవరకు పని చేయించగలననే ధైర్యం నాకు వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ విశ్వనాథంగారు మరొక విషయంకూడ చెప్పారు. దానిని మేము పాటించలేమేమోననే భయం వున్నది. జైళ్లలో కన్‌జెషన్ (congestion) ఎక్కువగా వున్నదంటున్నారుగదా, వరసగా వదిలిపెట్టుకుంటూ వెళ్ళరాదా, రద్దీ తగ్గిపోతుంది' అన్నారు. అయితే వారు చెప్పదలుచుకున్న విషయం—రిలీజ్ చేయడానికి ఏ రూల్సు అయితే వున్నాయో అవి కొంత హార్ష్‌గా వుండి వుంటాయి. వాటిని కొంతవరకు లిబరలయిజ్ చేస్తే ఎక్కువమందిని వదిలిపెట్టడానికి వీలు వుంటుందేమో చూడండి. అని బహుశా వారు చెప్పదలుచుకున్నారేమోనని నేను అనుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అంతేకాదు. చాల నేరాలు ప్రొహిబిషన్‌కు సంబంధించినవే. కొన్ని ప్రాంతాలలో అది నేరము కాదు, కొన్ని ప్రాంతా

లలో అది నేరం అవుతున్నది. తొందరగా వారిని పంపించేస్తే రద్దీ తగ్గుతుంది, కొత్తవారికి చోటు వస్తుంది.

శ్రీ పి. వి. నరసింహారావు:—ఈ నేరాలక్రింద అయినా ఏళ్ళ తరబడి ఏమీ శిక్షలు విధించడం లేదుగదా. పదిహేను రోజులు, నెల రెండు నెలలు యీ విధంగా వుంచుతున్నారు తప్ప అంతకంటే ఎక్కువేమి వుంచకం లేదు. గున్నయ్యగారు అంటున్నారు-వారికి ఫైన్సు వేసి వదిలిపెడుతున్నారు అలా కాకుండా, ఇంకాస్త కఠినంగా శిక్షలు విధించండి అని. ఈ రెండు కాకుండా మధ్యేమార్గంగా ఇప్పుడు అమలులో వున్న విధానమే వుంచితే సరిపోతుందనుకుంటాను. వారు చెప్పింది కూడా పరిశీలించడానికి నేను సిద్ధంగా వున్నాను. రూల్సు ఏమైనా హార్ష్‌గా వున్నాయా, వాటిని లిబరలైజ్ చేయడానికి యింకా ఏమైనా వీలు వుందా, అనే విషయం నేను పరిశీలన చేస్తానని మనవిజేస్తున్నాను. అయితే అందువలన జన సంఖ్యా సమర్ధం తగ్గుతుందని అనుకోనడానికి మాత్రం వీలులేదు. ఈ సందర్భంలో నేను ఒక విషయం మాత్రం చెప్పదలచుకున్నాను. జైళ్ళలో రద్దీ తగ్గాలని రూల్సు లిబరలైజ్ చేయాలనడం మాత్రం లాజికల్ అప్రోచ్ కాదనుకుంటున్నాను. అది వేరే విషయం. లిబరలైజ్ చేయడానికి ఎంతవరకు వీలు వున్నదనేది ఆలో చించవచ్చును. కాని, దానివలన రద్దీ తగ్గుతుందనుకొనడానికి వీలు లేదు. నాగార్జునసాగర్ ప్రాంతములో ఏర్పాటుచేయబోయే ఓపెన్ఎయిర్ జెయిల్స్‌లోకి ఆరు వందలు, ఏడు వందలు, వెయ్యి మందివరకు పెడతారు. దానివలన కొంతవరకు రద్దీ తగ్గుతుందనుకొనడానికి వీలుంది. ఒకవేళ రూల్సు లిబరలైజ్‌చేసి ఎక్కువమందిని వదిలినప్పటికి, నేరాలుచేసే వారి సంఖ్య తగ్గుతుందని అనుకొనడానికి వీలు లేదు. ఆ సూచనకు నేను ఒక ప్రత్యేకమైన లీగల్ ఇంటర్‌ప్రెటేషన్ యిచ్చి, లిబరలైజేషన్ అనే మేరకు ఆలోచించడానికి సిద్ధంగా వున్నానని మనవిజేస్తున్నాను.

బాలకృష్ణగారు మోరల్ ఇన్‌స్ట్రక్షన్ గూర్చి మనవిజేశారు. దానికి నావద్ద వున్న భోగట్టా చదువుతాను.

There is one moral instructor appointed for all jails and schools in Hyderabad. He is paid hundred rupees as allowance for visiting all jails in Telangana and Rs. 50/-for certified schools. There are some voluntary Christian workers in Rajahmundry who give instructions to the convicts in the jail and also in Visakhaptnam. The question whether moral instructors should be appointed in all the jails will be examined later, subject to the availability of funds. దీనికి సంబంధించి కొన్ని చోట్ల ఏర్పాట్లు వున్నాయి. లేనిచోట్ల చేయడానికి అవకాశముందేమో ఆర్థిక పరిస్థితిని బట్టి ఆలోచిస్తామని మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—'మోరల్ ఇన్‌స్ట్రక్షన్' అంటే మత ప్రచారమా?

మిస్టర్ స్పీకర్-కాదు.

శ్రీ పి. వి. నరసింహారావు:—వారావిధంగా అడిగితే ఇంక నేనేమిచెప్పను. మత ప్రచారం అంటే ప్రపంచంలో ఎన్ని మతాలున్నాయి; ఎంతమంది మత ప్రచార

కులు వస్తారు; అనే విషయం వస్తుంది. అలా కాదు. అన్ని మతాలసారాన్ని గ్రహించి ఆ భావాన్ని వారికి అందజేయడం. అంతేగాని, ఒక కులానికి, మతానికి సంబంధించింది కాదు. ఆవిధంగా వుండడానికి వీలులేదని మనవిజేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—మంత్రిగారు చదివినదానిలో "క్రిస్టియన్ వర్కర్స్" అన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు:—వారు వెళ్లి క్రిస్టియన్ కన్విక్ట్సుకు చెబుతూ వుంటారు. ఇప్పుడు ఎక్కువమంది ఇన్‌స్ట్రక్టర్స్ లేరు. ఆ పద్ధతికి బదులు యిప్పుడు తెలంగాణాలో అమలులో వున్న పద్ధతి అమలుపరుపుదామా అనే విషయం పరిశీలనలో వున్నదని మనవిజేస్తున్నాను

సర్వేశ్వరరావుగారు సబ్-జైల్సు అధోగతిలో వున్నాయని చెప్పారు. ఇతర సభ్యులు కూడా కొంతమంది సబ్-జైల్సు గూర్చి మాట్లాడారు. నేను ఆంధ్ర ప్రాంతములోని సబ్-జైల్సు ఎక్కువగా విజిట్ చేయలేదు. తెలంగాణా ప్రాంతములో మట్టుకు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు అజమాయిషీలో అవి వుంటూవున్నాయి. నేను తెలంగాణా ప్రాంతములోని సబ్-జైల్సు విజిట్ చేయడం జరిగింది. అవి కూడా సర్‌ప్రైజ్ విజిట్స్, వారికి తెలిపివెళ్లడం కాదు. ఇక్కడ ఎలాంటి కంప్లెయింట్ లేదు. చాలా నీట్‌గా వున్నాయి. సెంట్రల్ జైల్సుకంటే యివి క్లీన్‌గా వున్నాయని మనవిజేస్తున్నాను. అయితే ఒక యిబ్బంది మాత్రంవుంది. సబ్-జైల్సులో వున్న అండర్ ట్రయల్స్‌యొక్క భోజనసదుపాయం విషయంలో కొంత యిబ్బందివున్న మాట నిజమే. దీనికి కారణం కంట్రాక్టు పద్ధతిపై భోజనం పెట్టడానికి ఎవరూ ముందుకురావడం లేదు. అందువలన వారి వంటవారు చేసుకోవలసివస్తున్నది. ఈ పరిస్థితిలో కొంత అవకతవక జరుగుతున్నది. దీనికి ఏమి చేయాలో పాలుపోవడం లేదు. అక్కడ హోటల్స్ వున్నట్లయితే వారిని కొంతవరకు persuadeచేసి అయినా సరే సప్లయి చేయాలని ఉత్తరువులుజారీ చేశాము; పర్సనల్‌గా చెప్పాముకూడ.

Mr. Speaker:—With the position I am occupying, it is not proper for me to say anything. So far as the conditions in sub-jails are concerned, there are a number of malpractices which are now going on. It is not proper for me to disclose all these things. When occasion arises, I will explain to you.

Sri P. V. Narasimha Rao :—So much has been said about the Andhra region and incidentally nothing adverse has been said about the Telangana sub-jails even in yesterday's debate. I have said I have no knowledge about the conditions in Andhra sub-jails at present and I will study the conditions shortly. But so far as Telangana sub-jails are concerned, except in that particular respect of supply of food to the under-trials .. and that too because no hotel keeper or contractor is available in many taluk headquarters .. there is no difficulty. As far as Andhra Jails are concerned, I am prepared to find out the conditions at the earliest opportunity. చుట్టలు, బీడీల విషయం వున్నది ఇది చాల గట్టి డిమాండుగా యిక్కడ

వా:గుస్ చేయడం జరిగింది. అది ఒక డాలరుతో సమానం, సావరిన్‌తో సమానం అనికూడ చెప్పడం జరిగింది. అది అంత ముఖ్యమైన కమ్మోడిటీ అయినప్పుడు, తెలంగాణాలో లభ్యమవుతున్నప్పుడు ఇంటిగ్రేషన్ కాగానే ఆ కొరత తీరిపోతుంది, దానివల్ల వారికి మానసిక సంతృప్తి కలుగుతుంది అని మనవి చేస్తున్నాను. అరుట్ల రామచంద్రారెడ్డిగారి ఉపన్యాసం చాలా ఇంటరెస్టుగావుంది అధ్యక్షా, క్రితం సంవత్సరం 12 లక్షలు వుంటే 11 లక్షల 92 వేలో 93 వేలో యీ సంవత్సరం వుంది. 6, 7 వేలు ఎందుకు తగ్గించారు అని వారు అడిగారు. నేను యిదివరకే చెప్పాను; ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చే సందర్భంలో ఒక్క రాజమండ్రి జైలులోనే 1960 వ సంవత్సరంలో 1952 మంది వుంటే 1961 వ సంవత్సరంలో 1840 మంది మాత్రమే వున్నారు.

In Rajahmundry jail there is a reduction of over a hundred within one year only. Even if there has been a reduction of a few thousand, the figure is running into some lakhs. It is because the calculations were based on the exact number of persons in a particular year and not because the Government wanted to reduce the allotment. There is no such intention. I admit that these allotments were not reduced. This would be reduced only when the Government have a particular programme to undertake.

రెండు డ్రస్సులకు బదులు మూడు యివ్వదలచుకున్నాము అంటే ఎక్కువ అవుతుంది కాని, enhance చేయడం జరగలేదని నేనూ అంగీకరిస్తున్నాను. అలాట్‌మెంటు రెడ్యూసు చేశారనేది సరైనది కాదు. ప్రభుత్వం కాలిక్యులేషన్ పైన ఆధారపడి చేస్తున్నప్పుడు కొంచెం అటూ, యిటూ—ఎక్కువో, తక్కువో జరుగుతూ వుంటుంది. అంతకంటే ఏమీ లేదు.

ఓపెన్ జైల్ పెట్టదలచుకున్నారు, అది జరిగే పనేనా, మాకు అనుమానంగా వుంది, 4 లక్షల రూపాయలు కావాలని కోరారు, దీనివల్ల ఉపయోగం వుంటుందా అనికూడ వారు అన్నారు. దీనికి నేను ఏమి జవాబు చెప్పాలి. నాగార్జునసాగర్ దగ్గర యీ సంవత్సరము యిది చేస్తున్నాము. అక్కడ భూమి అక్వయిరు చేయడం జరిగింది. ఒక ఆఫీసరును పోస్టు చేయడంకూడ జరిగింది. వారు యిదివరకువలె హైదరాబాదులోనో, నెల్లూరులోనో కూర్చోడానికి వీలు లేదు. అక్కడకు వెళ్ళి కావలసిన ఏర్పాట్లన్నీ చేయవలసివుంటుంది. మేము సెంట్రల్ జైళ్ళకు అన్నింటికీ, మీదగ్గరనుంచి నాగార్జునసాగర్‌కు ఎవరెవరిని పంపిస్తున్నారు అని వ్రాయడం, ఒక లిస్టు తయారుచేయడం, సెలక్షన్ చేయడం జరిగిపోయింది. అక్కడకు వెళ్లి పని చేయవలసినవారు ఎవరో నిర్ణయం అయిపోయింది. అక్కడ షెడ్స్ వేయించడం, వైరింగ్ చేయించడం తప్ప అన్నీ జరిగాయి. ఇంక ఏక్చువల్ వర్కు ప్రారంభించవలసియున్నది. మిగతా పనులన్నీ అయిపోయినాయి. ఆ ఆఫీసరు అక్కడకు వెళ్లడం జరిగింది, పది రోజులక్రితమే పోస్టు చేయడం జరిగింది. ఈ సంవత్సరం యీ పని తప్పక జరిగి తీరుతుందని నేను ఆశిస్తున్నాను. సందేహించవలసిన అవసరం లేదు. రామచంద్రారెడ్డిరుగారు పాత కార్యకర్త. ధైర్యవంతుడు. ఇంత తొందరగా నిరాశ చెందవలసిన

అవసరం లేదని మనవి చేస్తున్నాను. నైజాం కాలం నాడు మూడు అణాలు ఇచ్చారు, యిప్పుడూ మూడణాలే యిస్తున్నారు అన్నారు. అప్పుడూ, యిప్పుడూ ఎప్పుడూ కూడ క్వాంటిటీ యిస్తున్నారు కాని అణాలు యివ్వడం లేదు. ఇన్ని ఔన్సుల బియ్యం అని ఒక లెక్క ప్రకారం యిస్తున్నారు. అధ్యక్షా, నైజాం కాలం నాడు కట్టిన అసెంబ్లీ బిల్డింగును మనం వాడుకుంటున్నాము. అట్లాగే, వారు ఫిక్స్ చేసిన క్వాంటిటీస్ ను ఫాలో అయితే పాపం అని నేననుకోవడం లేదు. ఆ క్వాంటిటీస్ సిస్టర్ రీజియన్ కంటె ఎక్కువగా వున్నప్పుడు అంతగా వారు విమర్శించవలసిన అవసరం లేదు. ఇంటిగ్రేషను ద్వారా సాధించబోయే ఘనకార్యాలలో ఒకటి యిక్కడవున్న క్వాంటిటీస్ అక్కడ కూడ అప్లికబుల్ చేస్తున్నామని నేను అనుకుంటున్నాను. నైజాం కాలంలో చేసిన యీ రెస్పెక్ట్ లో యీ రూల్సు బాగానే వున్నాయి కాబట్టి ఫరవాలేదు. నైజాం ప్రభుత్వం చేసినంత మాత్రాన ముక్కు విరవ నవసరం లేదని మనవి చేస్తున్నాను.

Sri G. Bapanayya:—Does it mean that during the days of Nizam, the jails were in good condition ?

Sri P. V. Narasimha Rao:—The Hon'ble Member is free to draw any inference he likes to draw. So far as dietary requirements are concerned, that is the position. If he feels that this is the only way to judge whether it is good or bad, then it is his choice.

There are official and non-official visitors for all the jails in both the Telangana and Andhra regions. Non-officials are appointed by Government for a period of two years. M.L.A.'s and M.L.Cs. of the areas concerned are ex-officio visitors. కాబట్టి వేరే విజిటర్స్ కమిటీలు పెట్టవలసిన అవసరం లేదు. ఆ కమిటీలలో ఎవరు వుంటారు, ఎవరు వుండరు అనే విషయం గోపాలకృష్ణయ్యగారి ఉపన్యాసమునకు జవాబు చెప్పేటప్పుడు చెబుతాను. విజిటర్స్ కమిటీలు వున్నాయని మాత్రం ప్రస్తుతం మనవి చేస్తే చాలుననుకుంటాను.

పెరోల్ విషయంలో కూడ చాలా తీవ్రంగా విమర్శించారు. పది సంవత్సరాలు జైలులో వున్నవారికి కూడ పెరోల్ అడిగితే యివ్వడం లేదు అన్నారు. అది సరైనది కాదు. పది సంవత్సరాలు కాదు—జైలుకు వచ్చి ఒక సంవత్సరమే అయినా పెరోల్ అడిగినప్పుడు ప్రబల కారణాలు వున్నవని ప్రభుత్వానికి తోచినప్పుడు, యిచ్చిన ఉదాహరణలు నేను ఎన్నో చూపించగలను. పది సంవత్సరాలవరకు పెరోల్ యివ్వలేదని కాని, ప్రతిసారి వారి అప్లికేషను రిజెక్ట్ చేశారని కాని చెప్పడానికి ఎక్కడా ఉదాహరణలు వున్నట్లు కనుపించదు. అధ్యక్షా, తమకు తెలియనిది లేదు. మర్డర్ కేసుల విషయంలో కొంత జాగ్రత వహించవలసివుంటుంది. ఒకరు ఒక గ్రామంలో ఖూనీచేసి వస్తాడు. వచ్చిన మరుసటి సంవత్సరమే పెరోల్ పైన పెడతాను, పర్మిషను యివ్వవలసింది అని దరఖాస్తు పెడతాడు. పోలీసు వారిని అడిగితే ఆ మనిషియందు విరోధభావము యింకా పోలేదు, వదిలినట్లయితే బ్రీచ్ ఆఫ్ పీస్ అవుతుంది. అందువల్ల యిప్పుడిప్పుడే యివ్వడం సమంజసం కాదని రిపోర్టు యిస్తారు. అయితే,

పోలీసువారి రిపోర్టు ఎందుకు తీసుకుంటారు అనే ప్రశ్నకూడ యిక్కడ వచ్చింది. మరి. యింకెవరి రిపోర్టు తీసుకోవాలోకూడ చెప్పినట్లయితే బాగుండేది. లా అండ్ ఆర్డర్ విషయంలో మంచో, చెడో మనం పోలీసువారి రిపోర్టుపైన ఆధార పడక గత్యంతరం లేదు. ఈ విషయంలో కొన్ని ఇర్రెగ్యులారిటిస్ వున్నట్లు కూడ నా దృష్టికి వచ్చింది. ఎందుచేతనంటే — ఏ రెస్పాన్సిబుల్ ఆఫీసరూ అక్కడకు పోడు. పెరోల్‌కు అప్లికేషను పెట్టుకోగానే ఒక కానిస్టేబుల్‌ను పంపుతారు. అతను యిష్టంవచ్చినట్లుగా రిపోర్టు యిస్తాడు. పోలీసు సూపరింటెంటుకూడ అదే సరైనదని వ్రాస్తాడు అని నాకు కంప్లయింటు వచ్చింది. సబ్–ఇన్‌స్పెక్టరు రాంక్ కంటె తక్కువవారు యీ ఎంక్వయిరీకి పోకూడదు. సబ్ ఇన్‌స్పెక్టరు బాధ్యతతో పరిస్థితులు తెలుసుకొని పెరోల్ యివ్వవచ్చునా లేదా అనే– షయమై రిపోర్టు యివ్వాలని ఇన్‌స్ట్రక్షన్సు జారీ చేయడం జరిగింది. సబ్ ఇన్‌స్పెక్టరు హోదాకంటె ఎక్కువ హోదాగల ఆఫీసరు అయితే మరీమంచిది కాని సబ్ ఇన్‌స్పెక్టరు హోదాకు తగ్గని ఆఫీసరు వెళ్లి రిపోర్టు యివ్వాలని ఇన్‌స్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. అయితే ఇప్పటికే ఈ instructions జారీకాక పూర్వపు రిపోర్టులు వస్తున్నాయి. instructions జారీఅయిన తరువాత సబ్–ఇనస్పెక్టర్లనుంచే రిపోర్టులు వస్తున్నాయి. అంతకు క్రిందివారినుంచి రిపోర్టులు రావడం లేదని మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితులలో ఇంతకంటె చేయగలిగింది ఏమిటో నాకుతోచడంలేదు. ఏమైనా సభ్యులు constructive suggestions ఇస్తే వెంటనే అంగీకరించడానికి పరిశీలించ డానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను. పోలీసులపై ఆధారపడడానికి వీలు లేదు అంటే ఇక్కడ ఇంకొక గత్యంతరములేదు కనుక పోలీసు రిపోర్టులపైననే ఆధారపడినా, పడకపోయినా పోలీసు ఏమి అంటుందో తెలుసుకోకుండా కష్ట మూనుకుని పెరోలు ఇవ్వడమో, నిరాకరించడమో వీలులేదని మనవిచేస్తున్నాను. interviews విషయంలో కొంతవరకు ఆంధ్రలో system liberal గా వుంది. అక్కడ 15 రోజులకు ఒకసారి interview ఉన్నది, ఇక్కడ నెలరోజులవరకు లేదని చెప్పారు. Integration వల్ల రెండూ 15 రోజులు కావచ్చును. అంత కంటె more frequent interviews ఇవ్వడానికి వీలున్నదో, లేదో పరిశీలన చేస్తాము. దానిని implement చేసి ఎటువంటిది సాధ్యం అవుతుందో పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. రాంచంద్రారెడ్డిగారి ఉపన్యాసం రెండుమూడు సార్లు విన్నాను, అధ్యక్షా. వారికి ఈ impression ఎందుకు కలిగిందో నాకుతెలియదు. మంత్రిగారిది ఏమిఉంది, డిపార్టుమెంటునుంచి వచ్చింది, అదే చదివారులే అన్నట్లు చెప్పారు. డిపార్టుమెంటునుంచి వచ్చిందో, సెక్రటరీనుంచి వచ్చిందో, మంత్రి గారినుంచి వచ్చిందో ఆ వివరాలు చెప్పడానికి నేను సిద్ధంగా లేను. అసమంజసం, అనవసరంకూడా, ఈ రిమార్కు ఎందువల్ల వచ్చిందో నాకు తెలియదు. ఇది సరియైనది కాదని charitable కాదని మనవిచేస్తున్నాను. ఒకవైపు అంతా అధి కారులవల్లనే అవకతవకలు వస్తున్నాయి. పూర్తిగా lock, stock and barrel పీకి పారేస్తే బాగుంటుందని గోపాలకృష్ణయ్యగారు చెబుతున్నారు. మరొకవైపు రాంచంద్రారెడ్డిగారుచెప్పేదిఏమంటే-facts, figures, reports, principles,policy

అన్నీ వారివే అంటున్నారు. ఈ రెంటిలోని వ్యాఖ్యానాలన్నీ ఎలా reconcile చేయాలో తెలియకుండా ఉంది. గౌరవ సభ్యులకు చెప్పేది ఏమిటంటే details లోనికి వెళ్లడం వల్ల కాని సూచన ప్రాయంగానైనా ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తపరచడం వల్ల కాని లాభం ఏమీ లేదు. అంతేకాక అనవసరంగా నిరుత్సాహం కల్పించినవారం అవుతాము. డిపార్టుమెంటులు రిపోర్టులు ఇచ్చినవన్నీ reject చేయాలనికాదు; accept చేయాలనీ కాదు. కాని సభ ముందుకు వస్తుంది. అభిప్రాయం ఏ రూపంలో వచ్చినా అనే కాదు. You can say what has been said. It is not material who has said it అక్కడ ఏదైనా పెద్దగా వుంటే పెద్దగా ఉందని చెప్పండి. మంచిగా వుంటే మంచిగా ఉందని చెబితే మరీ సంతోషం. A thorough జోలికి పోవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఈ చర్చ సందర్భంలోనే కాక జనరల్ గా కూడా ఇలాంటివాటిని మంచిది కాదని మనవి చేస్తున్నాను. దాదాపుగా జైళ్లన్నింటిని హాస్టల్సుగా మార్చాలన్నట్లు కూడా చెప్పారు. ప్రస్తుతానికి అది సాధ్యం కాదనుకుంటాను. ఏ దేశంలోను జైళ్లను హాస్టలు సిస్టమ్‌లో నడిపిన దాఖలాలు లేవనుకుంటాను. అది సాధ్యపడదని మనవిచేస్తున్నాను. గుంటూరు బాపనయ్యగారు నిన్నటి సభలో లఘు ప్రజానీకాన్ని ఉద్రేకపరిచేటంత, కరుణ రసాన్ని కల్పించే స్తోమతు కలిగిన ఉపన్యాసం వారు అసెంబ్లీలో చేశారు It was made at the wrong place. That is all వారు చెప్పిన హృదయ విదారకమైన దారుణమైన చిత్రం చూచి రాళ్లుకూడా కరిగిపోవలసిందే. అంత graphic గా చెప్పుకువచ్చారు. Search చేస్తారని చెప్పారు. Search చేయడం అనేది రూల్సులో ఉంది. వాడి దగ్గర బీడీలు ఏమైనా ఉన్నాయా, కత్తులు ఏమైనా ఉన్నాయా, బ్లేడులు ఏమైనా ఉన్నాయా, జైలులోనికి తీసుకుపోవడానికి వీలులేని వస్తువులు ఏమైనా ఉన్నాయా అనేది చూడడానికి search చేస్తారు. స్త్రీలను స్త్రీల ద్వారానే search చేస్తున్నారు — అదీ with full consideration of privacy. పురుషుల విషయంలో వరుసగా పెట్టి ఇక్కడ నుంచి అక్కడకు నగ్నంగా చేసి search చేస్తారని చెప్పారు. ఎంతమంది వస్తారు జైలుకు? పెద్ద దొమ్మీకేసు అయితే 30, 40 మంది involve అయితే వస్తారేమో కాని సాధారణంగా ఒకరిద్దరు వస్తూంటారే కాని వందలాది సంఖ్యలో ఒకేసారి వస్తారనుకోవడానికి వీలులేదు. రూల్సులో ఉంది — దానికి stock answer ఉండనే ఉంది, రూల్సు బాగానే ఉన్నాయి కాని అమలు జరగడం లేదు అని — రూల్సులో పురుషుల్ని సోదాచేసినా with due provision for privacy చేయాలని ఉంది. ఇటువంటిది రాజమండ్రిలో as a rule, as a general practice జరగడం లేదని వారి allegation అయినట్లయితే రాజమండ్రి జైలుకు ప్రత్యేకమైన రూల్సుఅంటూ ఏమీ లేవు. అన్ని జైళ్లకు ఉన్న నిబంధనలే అక్కడ కూడా వర్తిస్తాయి. కాని రాజమండ్రిలో నిబంధనలకు వ్యతిరేకంగా ఏమైనా ఇలాంటి అఘాయిత్యాలు జరిగితే పొరపాటు అని మనవిచేస్తున్నాను. ఆ విషయం పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను. ఇకముందు ఇటువంటివి జరుగబోవని మనవిచేస్తున్నాను. అన్ని జైల్సుకు ఏ రూల్సు వర్తిస్తాయో రాజమండ్రికి అవే వర్తించక తప్పదు. అది వదలిపెట్టి

ఒక inch కూడా అటూ ఇటూ జరగడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. అక్కడ బోడిగుండు కొట్టిస్తారని మరొక సభ్యులు చెప్పారు. బోడిగుండు కొట్టించే పద్ధతి ఏ జైలులోను లేదు. ఈమధ్య రాజమండ్రి జైలుకు వెళ్లివచ్చిన అధికారిని అడిగాను. నువ్వు రాజమండ్రి పోయినపుడు ఎన్ని బోడిగుళ్లను చూచావు అని అడిగాను, అయ్యా, ఒకటి కూడా కన్పించలేదన్నాడు. ఈ మధ్యనే కొడితే కొన్ని కన్పించవలసి ఉండె.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- వెళ్ళిన ఆఫీసరు క్వారంటైన్ లోనికి వెళ్లాడా, main jailలోనికి వెళ్లాడా?

శ్రీ పి. వి. నరసింహారావు:- అక్కడకు వెళ్లాడు; ఇక్కడకు వెళ్లాడు. ఈ బోడిగుండ్ల context లో ఆయన ప్రత్యేకమైన పరిశీలన జరుపలేదు కనుక అంత ఖచ్చితంగా చెప్పలేను కాని ఆయనమాత్రం I do not remember to have seen any shaven heads అంటూ కొంత guarded గానే చెప్పాడు. ఒకటి, బోడిగుండు చేయవద్దని; రెండవది, బోడిగుండు చేయవలసి వస్తే మంచి కత్తితో చేయాలని అంటే first demand ఏమిటంటే బోడిగుండు చేయాలని రూల్సులో వుంటే మెత్తని కత్తితో చేయాలి, వీలయితే అసలే చేయవద్దు అని రెండవ డిమాండు. అనివార్యంగా బోడిగుండు చేయాలనే రూలునాకు ఎక్కడా కనిపించలేదు. ఏజైలులోను లేనిరూలు రాజమండ్రిలో కూడ ఉండదనే మనవిచేస్తున్నాను. కేవలం కక్షతీర్చుకోడానికో ఖైదీలను అవమానించడానికో వేరే విషయంలో చెడ్డ అభిప్రాయం కలిగించాలని దురుద్దేశంతోనో ఎపుడో, ఎవరో, ఎక్కడో ఒక అధికారిచేస్తే పొరపాటు అని మనవిచేస్తున్నాను. అలాంటివిజరగడానికి వీలు లేదు. ఇటువంటివి జరుగకుండా తప్పకుండా చూస్తామని మనవిచేస్తున్నాను. ఇదివరకు జరిగిందా అనే విషయమై పరిశీలన జరిపిస్తాము.

శ్రీ జి. బాపనయ్య:- క్వారంటైన్‌లోనికి వెళ్ళగానే మామూలు మంగళ్లు కాక అక్కడనే వుండేవాడు నూరికత్తితో చేస్తాడు. అందరికి బోడిగుండు చేసే మాట నిజం, నేను అనుభవపూర్వకంగా చెబుతున్నాను. మంత్రిగారు అనుభవించారోలేదో తెలియదు. బోడిగుండ్లు చేయించే మాట నిజమని దయచేసి ఇన్‌క్వయిరీ చేయించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:- బోడిగుండ్లు చేయించాలనే రూలులేదు. బోడిగుండ్లు చేస్తేనే బలుస్తారనే అభిప్రాయమూ ఉంది. As a rule, regular practice గా ఉందని చెప్పినప్పుడు serious గానే ఆలోచించవలసి వస్తుంది. అటువంటివి ఉండడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. ఎవరైనా voluntary గా గుండు కొట్టించుకుంటే అదివేరు కాని కంపల్సరీగా ప్రతివానికి బోడిగుండు కొట్టించాలని లేదని చెబుతున్నాను. అయినా పరిశీలన చేయించడానికి సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను. వారిని స్నానం చేయనివ్వరని చెబుతున్నారు. ఈ రాజమండ్రి జైలు అనేది ఆకాశం నుంచి ఊడిపడిందా, ప్రపంచంలో ఎక్కడా కనివిని ఎరుగని ఘోరాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ లోకంది కావనిపిస్తున్నది.

కాని శ్రీ నాగిరెడ్డిగారు తదితర మిత్రులకు ఒకటి చెబుతున్నాను. మమ్ములను అధికారులపైన ఆధారపడి ఉంటామని అక్కడ నుంచి వచ్చిన రిపోర్టులను చిలుకల వలె చదువుతామని అంటారు. నేను కూడా మనవి చేసేది ఏమంటే "మీకు కూడా అట్లాగే వస్తూ ఉంటాయి. మీరు అక్కడికిపోయి చూడలేదు. నేను కూడ అక్కడికిపోయి చూడలేదు. వారికి మీకు ఉన్న regular correspondence సందర్భంలో మీకు కొన్ని విషయాలు తెలుస్తూ ఉంటాయి. మీకు అధికారులకు regular heirarchy సందర్భంలో మాకు కొన్ని విషయాలు తెలుస్తూంటాయి." Let us keep an open mind. వారికి వచ్చిన ఉత్తరాలను వేద వాక్యంగా తీసుకొని దుమెత్తి పోయడం సరియైనదికాదని మనవి చేస్తున్నాను. Let us keep an open mind. An enquiry will be made and even if anything is proved, then we can agree that what has been proved is wrong. I am agreeing with you in advance If there is any such thing, it is wrong. There is no question of our disagreement here.

శ్రీ టి. నాగిరెడ్డి :— నేను open mind తో ఉంటాను. అయితే నేను కోరేది యిది. After all, quite a number of people have come out of Rajahmundry jail and quite a number of them were transferred to Hyderabad Jail. I myself got some of them transferred to Hyderabad jail with the help of a few friends. So we can enquire from people who have come out of Rajahmundry jail or from the Hyderabad jail and we can also enquire from people who are released We have got enough material to enquire. Some of the reports might have been exaggerated but exaggeration might have been a little less or more, but all the same the fact remains—not only from us but from the other side also—that there is something fundamentally wrong with regard to Rajahmundry jail.

Sri P. V. Narasimha Rao—That is exactly what we are going to enquire into and we will have incidentally to go into the motives of the reports that are coming. Any way, if there is anything wrong. it will be rectified. There is absolutely no doubt about it. We need not disagree on that point just at present.
తరువాత శ్రీ జి. సంజీవరెడ్డిగారి ఉపన్యాసంకూడా చాల damaging గా ఉన్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఎవరికి ?

శ్రీ పి. వి. నరసింహారావు:—మాకే వరంగల్లు జైలులో చాల అవకతవకలున్నాయని చెప్పారు. అక్కడ రేడియో ఉన్నది. దానికి కొన్ని సంవత్సరాల తరబడి రిపేర్సు లేవు, చెడిపోయింది, పని చేయడం లేదు అన్నారు. రేడియో విషయంలో ఒక యిబ్బంది ఉన్నది. అది ఏ నాలుగు వందల రూపాయలకో, మూడు వందల రూపాయలకో కొన్న రేడియో కాదు. వేయి నుంచి అయిదు వేల రూపాయల వరకు డబ్బు పెట్టి కొన్న రేడియోలు. అవి చెడిపోతే అక్కడ నుంచి యిక్కడకురావాలి. Tenders ను call for చేయాలి. కొంచె జాప్యమైన మాటవాస్తవం. చెడిపోతే బాగు చేయడంలో జాప్యం జరిగినదని చెబితే ఒప్పుకునే వాడిని. కాని అక్కడ ఏమీ లేదన్నట్లు వారి trend ఉంది కనుక అది సరియైనది కాదని మనవి చేస్తున్నాను. What we have said

about the installation of radio is correct, but even a radio goes out of order. There is no guarantee that a radio on the face of earth does not go out of order జైళ్లలో ఉన్న రేడియోలు దాదాపు చెడిపోవడం జరుగుతుంది. చెడిపోయిన రేడియోలను రిపేర్సు చేయడంలో అనవసర జాప్యం జరుగుతున్నదంటే ఒప్పుకోవచ్చు. ఎంత జాప్యం అవసరమో అంతకన్న ఎక్కువ జాప్యం జరుగకుండా పరిశీలన చేసి వీలయినంత త్వరలో రేడియోను బాగు చేయించే ఏర్పాటు చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిర్పూర్):—నేను చెప్పింది మూడు సంవత్సరాల నుంచి బాగు లేదని రిపోర్టులు పంపించారు. దయ చేసి చూడవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:—అదే చూస్తున్నాము. మూడు సంవత్సరాలనుంచి ఆ విధముగా ఉండడానికి ప్రత్యేక కారణములు ఉండవచ్చు. There must be some special difficulties ఆ parts ఈ దేశములో దొరక్కపోవచ్చును. కారణం ఏమిటో యిప్పుడు off hand గా చెప్పలేను. ఎందుకు మూడు సంవత్సరాల నుండి ఆ విధముగా ఉన్నదో తప్పకుండా తెలుసుకుంటాను. ఇకముందు సాధ్యమైనంత త్వరలో రిపేర్లు చేయించే ఏర్పాట్లు చేస్తానని మనవి చేస్తున్నాను. ఇంక అక్కడ ఎలక్షన్లు జరుగుతాయి గాని ఆఫీసర్లు ఎవరిని కోరుతారో వారే ఎలెక్టు అవుతారుగాని ఆఫీసర్లకు వ్యతిరేకంగా రివల్యూషను తెచ్చే బహాదూర్ మనుష్యులు ఎలెక్టు కారని చెప్పారు. దానికి నేను ఏమి చేసేది చెప్పండి. ఈ నాడు ఎలక్షన్సు దేశం అంతా fair and free గా జరుగుతున్నాయి. అయితే ఆ విధముగా జరగలేదని అనుకునేవారు చాలమంది ఉన్నారు. జైలు బయటనే ఆ విధముగా అనుకునేవారుండగా జైలులోపల fair and free election జరిగినప్పటికీ జరుగలేదనుకునేవారు ఉండడంలో ఆశ్చర్యంలేదు. జైలులో ఎలక్షన్ల పద్ధతి మొన్నమొన్ననే ప్రారంభమైనది. దానికి యింకా fair trial యివ్వవలసి ఉన్నది. నాలుగైదు సంవత్సరాలు పోయిన తరువాత ఎలక్షన్లవల్ల ఏమయినా లాభం ఉన్నదా లేదా, వారికి యిచ్చిన అధికారాలు చాలునా, చాలవా యింకా అదనముగా యివ్వవలెనా యిచ్చిన అధికారాలు దుర్వినియోగం అవుతున్నవా అనే అంశాలను review చేయడానికి అవకాశం ఉంటుంది. కాని మొదటి ఎలక్షను పూర్తి కాలేదు. అప్పుడే ఆఫీసర్లు చెప్పినవారే అక్కడ ఎన్నికయి వస్తారంటున్నారు. రాజమండ్రి జైలులో ఎన్నికయిన పంచాయతి బోర్డుమెంబర్లు I. G. of Prisons అక్కడకు వెళ్లినప్పుడు అక్కడ జరుగుతున్న అవకతవకలను గురించి complain చేశారని అక్కడనుంచి ఉత్తరం వచ్చిందన్నారు. ఈ రెండింటిలో ఏది నిజమో ఏది అబద్ధమో తెలియకుండా ఉంది. అక్కడ సూపరింటెండెంటు కోరినవారే ఎన్నికయి వచ్చినట్లయితే వారు ఎందుకు complain చేస్తారు? There is a contradiction between these two statements. Neither this is fully correct nor that is fully correct. It is not necessary that a person who is a avowed enemy of the Superintendent should be elected and then only he will call it fair. That is not a correct position.

ఏదో కొంతమందికి సూపరింటెండెంటు మీద కోపం ఉండవచ్చు, కొంత మందికి ప్రేమ ఉండవచ్చు. అవన్నీ personal relations ఆ విధముగా ఉంటే ఉంటాయి. కాని ఎలక్షన్లను personal relations కి equation క్రింద reduce చేయడం న్యాయంకాదని మనవి చేస్తున్నాను. Elections may differ from place to place, from jail to jail and from election to election. తరువాత under trials are given less food than convicts అని చెప్పారు. దాని విషయంలో ఉన్న పరిస్థితి యిది:—As a rule, the male convicts labouring are given two ounces more cereal ration than non-labouring convicts, female and young under-trial prisoners.

వీరికి తక్కువ యిస్తున్నారని కాదు. పురుషులైనవారిలో కష్టపడి పనిచేసే వారికి యితరులకంటె 2 ounces ఎక్కువ యిస్తారు. పనిచేయని స్త్రీలకు under-trials కు మామూలుగా యిచ్చేది యిస్తారు. Under-trials are not required to work. పని చేసేవారికి 2 ounces ఎక్కువ యిస్తారనేది రూలు. The difference in the rule is like this, sir. పని చేసే వారికి 2 ounces ఎక్కువ యిస్తారు. పనిచేయని అన్ని categories వారికి 2 ounces తక్కువ అని ఉన్నది. Labour చేసే వారికి 2 ounces ఎక్కువ యివ్వడం న్యాయమేనని మనవిచేస్తున్నాను. దానిని గురించి గౌరవసభ్యులు చేసిన విమర్శ అంతన్యాయంగాలేదని మనవిచేస్తున్నాను. చాల చక్కని సూచన చేసిన శ్రీ జి. సంజీవరెడ్డిగారికి కృతజ్ఞుడను. Functionaires కు training యివ్వవలసిఉంటుందన్నారు. నిజమే jail administrationలో యీనాడు సరిక్రొత్త భావాలువస్తున్నాయి. జైలు అధికారులకు క్రొత్తభావాలను అర్థంచేసుకుని అలవరచుకొనడానికి అవకాశం చాలఅవసరం. అందుకనే ప్రొబేషన్ ఆఫీసర్సును జైలుకుసంబంధించిన ఆఫీసర్లనుపిలిచి ఒక Conferenceను హైదరాబాదులో ఏర్పరచి Penology and Jail Reforms గురించి వారికి సంబంధించిన విధులను వారితో చర్చించి వీలయినంత వరకు ఆ spiritను అర్థంచేసుకునేటట్టు చేయాలనే ఉద్దేశ్యమున్నది. అది ఎప్పుడు సాధ్యమవుతుందోగాని యీ సంవత్సరం చేయాలనే ఒక సంకల్పం అయితేఉంది. Subject to availability of funds, we will certainly do it. I realise that some orientation is needed as we are giving orientation to all the other officers in other departments. This department will stand to gain if some orientation is given. We will certainly look into that matter. తరువాత అన్నిచోట్ల సిఫార్సులునడుస్తాయని చెప్పారు. జైళ్ల విషయములో ప్రత్యేకతఏమీలేదు. జైళ్లలో సిఫార్సులునడుస్తాయనిచెపితే చాల కష్టము. అప్రత్యక్షానికి ప్రమాణములేదు కనుక వారుచూచి, నేనుచూసివున్నదని అనుకొంటే బాగుంటుందికాని అనిచోట్ల జరుగుతున్నది కాబట్టి ఇక్కడ జరుగుతున్నది అని sweepingగా చెపితే దానికి ఏమీజవాబు చెప్పడానికి సాధ్యపడదు.

శ్రీ టి. నాగిరెడ్డి ;—సిఫార్సులు మంత్రిగారు మేముచూడలేము. ఎక్కడచేసినాఅంతే.

శ్రీ పి. వి. నరసింహారావు ;—దానిని చర్చించి లాభములేదు. మందు పెట్టవలసిన చోటమందుపెడితే తగ్గుతాయేమోకాని ప్రతి సిఫార్సువెంట మనము

పడి కాదనలేము కదా. లేకుండా చేయలేము. నాగిరెడ్డిగారు చెప్పినమాట వాస్తవమే. తరువాత మిత్రులు గోపాలకృష్ణయ్యగారి ఉపన్యాసానికి వస్తాను. వారు ఎన్ని సంవత్సరాల నుంచి శాసన సభ్యులుగా వున్నారో నాకు తెలియదు. నేను పుట్టినప్పటి నుంచి సభ్యుడుగా వున్నా ఆశ్చర్యము ఏమీ లేదు. మనము తెలుసుకోలేము. ఆనాడు ఎట్లావున్నారో ఈనాడు అట్లాగే వున్నారు. గత 5 సంవత్సరాలలో వారి ఉపన్యాసాలు విన్నాను. ఈ term లో వింటున్నాను. వారు నన్ను క్షమించాలి. గత 5 సంవత్సరాలుకు ఈ term కు భేదము కనపడుతోంది. I am finding an excess of cynicism in him during this term. ఇది వారికొరకు చెప్పడము లేదు. నాకొరకు చెపుతున్నాను. దేశము కొరకు చెపుతున్నాను. He is one of the senior-most legislators. ఆయన దేనికయినా సమర్థుడు. ఆయన cynical గా తయారయితే దేశానికి నష్టమని చెపుతున్నాను కనుక వారు constructiveగా సలహాలు ఇవ్వాలి. మాలాంటి వారికి ఉత్సాహము ఇవ్వడానికి cynicism ను మరచిపోయి ఉత్సాహవంతుడుగా తయారయితే బాగుంటుంది. దేశము ఏమీ గొడ్డుపోలేదు. దేశములో విపత్కర పరిస్థితులున్నవని కాదు. ముందుకు పోతున్నాము. వారు ఎంతఅయితే తహతహ పడుతున్నారో, ఎంత అభివృద్ధి అయితే కావాలని అనుకొంటున్నారో అంత అభివృద్ధి కాకపోతే కాలేదని చెప్పడములో అభ్యంతరము లేదు కాని ఏమీ కాలేదు కావడానికి వీలులేదు, ప్రపంచము మునిగిపోతోంది అని ఇంత నైరాశ్యముగా మాట్లాడితే మాకుకూడ కొంత నిరుత్సాహముగా వుంటుంది కనుక ఆ attitude ను మార్చుకొంటే బాగుంటుంది. అంతేకాక expereince అనేది arguing capacity ని ఇస్తుంది. But it cannot supply facts. Advisory Boards లో పోలీసువారు, జైలు అధికారులు కోరినవారే వుంటారని చెప్పారు. అధ్యక్షా ఒక్కటే ఉదాహరణ ఇవ్వదలచుకొన్నాను. గోపాలకృష్ణయ్యగారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు అయినా తెలంగాణాలోవున్న చాలమంది వారికి తెలుసు. వరంగల్లు జైలు advisory committee లోవున్న ఇద్దరువ్యక్తుల పేర్లు చెపుతున్నాను. ఆ ఇద్దరికి వారుచెప్పిన description వర్తిస్తుందని వారుచెప్పినట్లయితే నేను దానిని అంగీకరిస్తాను. కాళోజి రామేశ్వరరావు గారు, భండారు చంద్రమౌళీశ్వరరావు గారు. చెప్పమనండి. వీరిద్దరు పోలీసువారు చెప్పినట్లు dance చేసేవారా?

Sri G. Bapanayya:— Every rule has an exception.

శ్రీ పి. వి. నరసింహారావు :— That is alright మనము details లోకి వెళ్లిపోతున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వారు రెండు instances చెప్పారు. వారుచెప్పిన సలహాలను ప్రభుత్వము ఎన్నిపాటించినదో చెపితే జైలు వ్యవహారము బయట పడుతుంది.

శ్రీ పి. వి. నరసింహారావు:—One question leads to another question. ఆ మనుష్యులు పోలీసువారు తెచ్చిపెట్టిన వారని, సిఫార్సులపైన వచ్చినవారు

అని చెప్పారు. మనుష్యులపేర్లు చెప్పాను. వారు చెప్పిన సిఫార్సులు ఎన్ని అంగీకరించబడినవి, ఎన్ని అంగీకరించబడలేదు అనేదానికికూడ సిద్ధముగాఉన్నాను. వారు చేసిన సిఫార్సులను ప్రభుత్వము reject చేస్తుందని అనుకొనడములేదు. ఆ మనుష్యులు ఎటువంటివారో నాకు తెలుసు. గోపాలకృష్ణయ్యగారికి తెలుసు. వారు sensible మనుష్యులు. వారు ఇచ్చిన recommendations ను 100% ప్రభుత్వమువారు నిరాకరిస్తున్నారని వారు ఏదయితే కొత్త సూచన చేశారో ఆ information నా దగ్గరలేదు. కాబట్టి వారు చెప్పినదే పైచేయి అవుతుంది. వారు అనుమానాన్ని పుట్టించడానికి సమర్థులు, అంతవరకు succeed కావచ్చు. అటువంటి మనుష్యుల విషయములో objection raise చేశారు. నేను ఉదాహరణ చెప్పాను. అటునుంచి బాపనయ్యగారు exception అన్నారు, మేముచెప్పినది exceptionవారు చెప్పినది rule.ఇట్లాఅయితే దీనికి అంతులేదు. పోలీసువారు ఏదో చేస్తారనికాదు. వరంగల్లులో రామేశ్వరరావుగారికి వున్నంత Practice ఇంక ఎవ్వరికీలేదు. అంత సమర్థులువారు వీరిద్దరు దేశభక్తులు. వారు ఇచ్చిన recommendations ను నిరాకరించడానికి Advisory Board లో పెట్టాము. పెట్టలేదు తప్పకుండా వారిచ్చిన recommendations ను accept చేస్తున్నాము. ఎక్కడయినా exceptional గా ఒకటి, అర చేయకపోతే దానికి గత్యంతరము లేకపోవచ్చు By and large I am quite sure even without looking into the files and calling for information that those persons would not have continued in the committee if their recommendations are rejected by the Government. They are so self-respecting people. వారు ఆత్మగౌరవం వున్న మనుష్యులు, వారు Board లో వున్నారు అంటే వారి recommendations. కు ప్రభుత్వము గౌరవము ఇస్తోందని దీనివల్ల తెలుస్తున్నది. జైలులో వున్నవారు అంతా including officers incharge of the certified schools వీరంతా పోలీసువారే అని చెప్పారు. అదికూడ చెప్తాను. చంపాపేటలో certified boys school వుంది దాని Supeirntendent వినయకుమార్. గోపాలకృష్ణయ్యగారికి తెలుసు. మాడపాటి రామచంద్రరావుగారి background, చరిత్ర వారికి తెలుసు. వారి కుమారుడు ఇతను direct గా recruit అయినాడు. M. A. Pass అయినాడు. He was Selected by Public Service Commission. He was about to be sent for training to the Tata Institute. These are facts about the certified schools. All the staff have been similarly selected and recruited. There is not a single person who is from the Police department or from any other department. They have been directly selected. ముషీరాబాద్ లో girls school వుంది. దానికి Superintendent కుమారి రజియా అలీఫాజిల్. ఈ పరిస్థితులలో District Probation Officers మాట చెప్పారు. నేను కరీంనగర్, వరంగల్లు, నిజామాబాద్ probation officers ను పిలిచాను. వారు ఏమిచేస్తున్నది తెలుసుకొన్నాను. ఒక్కొక్క జిల్లాలో 50, 60 cases ప్రతి సంవత్సరము వారికి refer అవుతూ వుంటాయి. దానికి సంబంధించిన dairy తెప్పించి చూశాను. వారు ఏమి వ్రాస్తున్నారో, వారు ఏమి follow up programme చేస్తున్నారో అనేది నేను స్వయముగా చూశాను. I am satisfied with those young boys who have been recruited independently of any

other department from the open market. They are doing very good work. If there is any defect then, they must not have been properly and fully instructed. Otherwise they are dooing very good work. అక్కడక్కడ "ఇలా ఎందుకు వ్రాశావు. ఈ పేరా ఎందుకు వ్రాయలేదు" అనే చిల్లర విషయాలు చెపితే చెప్పాలి తప్ప వారి విధులను వారు చాల బాగా నిర్వహిస్తున్నారని చెపుతున్నాను. మేజిస్ట్రేట్ దగ్గరకుపోయి బ్రతిమలాడు కొంటారట. "మా dairy లో ఒక్క case కూడ లేదు 1, 2 cases దయచేసి ఇప్పించండి" అని అంటే judiciary కి సంబంధించిన responsible officer వీరి మీద దయతలచి 1, 2 cases అప్పగిస్తారట. ఇది నమ్మడానికి వీలులేకుండా వుంది. ఏదయినా exceptional గా జరిగితే ఇటువంటివి exception అవుతాయి. కాని బాపనయ్యగారు చెప్పినది exception కాదని మనవిచేస్తున్నాను. If he is so sure of himself, he can tell me and we shall see why that particular officer is not behaving properly.

Sri Vavilala Gopalakrishnayya :—I am sure that he is not.

(శ్రీ) పి. వి. నరసింహారావు :—వారు విశాఖపట్టణము జైలులో ఒక embezzlement జరిగినసంగతి కూడ తెలపు ఇచ్చారు. దాని facts కూడ చదివి వినిపిస్తాను. Sri Appana Seshacharyulu, late head clerk of the Central Jail, Visakhapatnam committed a fraud of Government money to the tune of Rs. 2767 in 14 pay-bills by showing some of the workers who are actually on duty as on leave for a period of one month or so. All the pay-bills were cashed. The difference which represents the pay and allowance of the leave substitutes used to be misappropriated by him. It was found that he should be made responsible for the fraud committed by him.
వున్నదంతా చనిపోయినవాడిమీద పడవేసి వాడి భార్యాపిల్లలకు ముట్టేదాని నుండి తీసుకొంటున్నారు. ఈ officers ను free గా వదిలేశారు! అని వారు చెప్పారు. అది సరైనది కాదు.

"He therefore proposed that an amount of Rs 1325/- standing on Government account towards security deposits and the arrears of pay and allowances due to him may be adjusted and the rest of the amount to the tune of Rs. 135?/- may be recovered from the four officers, 2 superintendents and 2 jailors, who worked during the period of that fraud committed by the late Head-clerk, as they are also partly responsible for slack supervision. Now, the man who first committed the fraud is unfortunately dead. Whatever deposit is there in possession of the Government, that is being taken and the remaining amount is being recovered from the officers who are held to be also responsible for slack supervision." అన్నాడు. కనుక ఈ విషయాలన్నీ నేను మనవిచేసినట్లు జరుగుతున్నవి. Reformకు సంబంధించిఈమధ్యనేక్రొత్తక్రొత్త ideas వస్తున్నాయి. ఇంగ్లాండులో,అమెరికాలో latest trend మళ్ళీమారిందని మనవిచేస్తున్నాను. మనం చాలా సౌకర్యాలు ఇస్తున్నాము. అలా యివ్వటంవల్ల crime తగ్గుతుందని అనుకొన్నాము. కాని తగ్గలేదు. There is a need for reviewing the situation once again; అనే అభిప్రాయానికి వారు వచ్చారు. ఆ అభిప్రాయాన్ని ఈ ప్రభుత్వం

ఇప్పుడు స్వీకరించదలచుకోలేదు. ఈరోజు పొరపాట్లు యున్నాయి, ఇస్తూ పోలేము. ఎంతవరకు సంస్కరణ మార్గాలను అన్వేషించటానికి అవకాశం వున్నదో, ప్రయోగించటానికి అవకాశం ఉన్నదో అంతవరకు తప్పకుండా చేసి చూస్తాము. తరువాత వచ్చే తరాలవారు ఏమి చేస్తారో మాకు తెలియదు. ఈనాటివరకు మాత్రం ప్రభుత్వం తప్పకుండా reformation పద్ధతి అవలంబించటానికి సిద్ధంగా ఉన్నది. దాని ననుసరించే కార్యక్రమం రూపొందిస్తుంది గాని ఏ విధమైన అభివృద్ధి నిరోధకతను, పొరపాటును చెయ్యదని మనవి చేస్తున్నాను. కట్ మోషన్లను విత్‌డ్రా చేసుకొని ఈ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రిగారు నాకు cynicism వచ్చిందన్నారు. వారికి Minister అయినతరువాత inspiration వచ్చినందుకు సంతోషము.

శ్రీ పి. వి. నరసింహారావు :—ముందే వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నాకు తెలుసు Minister పదవి రాకముందు వారు ఎంత బాధపడ్డారో. మినిష్టరు అయినతరువాత ఎంత హుషారులో ఉన్నారో నాకు తెలుసు. డెమోక్రసి వచ్చినతరువాత పరిస్థితి చూస్తే సినిసిజమే కాదు, యింకా ఏ పరిస్థితికి పోవాలో అర్థంకాని అధోగతి స్థితిలో వున్నాము. సినిసిజమ్ నాకు రావాలనే బాధలేదు. వారు బాగుపడతారని, వారి బలంతో ముందుకు వస్తారనే విశ్వాసం వుంది. అందువల్ల జీవితంలో నిరుత్సాహం కూడా లేదు. వారు inspiration తోనైనా వున్నందుకు సంతోషము.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— ఇంగ్లండులోని జైళ్ళ పరిపాలనగురించి మంత్రిగారు చెప్పారు. స్విట్జర్లాండ్, స్వీడన్‌లలోని జైళ్ళ పరిపాలను కూడా చూడవలసినదని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—పుస్తకాలలో కన్పించినంత వరకూ చూశాను.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100

(For the failure to redress the hardships of prisoners in Rajahmundry Central Jail.)

The reduce the allotment of Rs. 61,74,900 for Jail by Rs. 100

(Failure to introduce Jail reforms.)

The cut motions were negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100

(To discuss about the method of calling for tenders for the supply of dietry articles etc., to the prisons.)

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100

(To discuss about the Jail administration with special reference to Rajhamundry Central jail.)

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 61,74,900 for jails by Rs. 100

To impress upon to Govt., to appoint a Committee to go into the condition existing in the State jails.)

The cut motion was negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 61,74,900 for jails by Rs. 100

(ఖైదీలను సంస్కరించే దృష్ట్యా కూడా ప్రభుత్వం వాళ్ళకు చుట్టా, బీడీ, చవుకరకం సిగరెట్లూ యివ్వకుండా వున్నందుకు.)

The cut motion was negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 61,74,900 for jails by Rs. 100

(To discuss the mal administration prevalent at Rajamundry jail.)

The cut motion was negatived.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs. 61,74,900 for jails by Rs. 100

(1. రాష్ట్రములోని వివిధ కారాగారాలందుగల శిక్షితులైన ఖైదీలకు రోజుకు ప్రస్తుతం ఇస్తున్న దిన భత్యం సరిపోవటంలేనందువల్ల కలుగుచున్న ఇబ్బందులగురించి చర్చించుటకు గాను.

2. సెంట్రల్ కారాగారాలందు నిర్బంధములోగల అండర్ ట్రైల్సుకు ఇస్తున్న దినభత్యం సరిపోనందువల్ల కలుగుచున్న ఇబ్బందులగురించి చర్చించుటకు గాను.)

To reduce the allotment of Rs. 61, 74, 900 for jails by Rs. 100

(కారాగారాలందు నిర్బంధములోగల ఖైదీలకు విద్యా సౌకర్యాలు కలుగ చేయుటకు, కారాగారాలందు పఠనాలయాలు, గ్రంథాలయాలు పెట్టి వారిని విద్యావంతులుగా చేయుటగురించి చర్చించుటకు గాను.)

2. కారాగారాలందుగల ఖైదీలకు తమ బంధుమిత్రులతో కనీసం వారానికి ఒకపర్యాయమైనా కలసి కుటుంబ, వ్యవసాయ వ్యవహారాలగురించి మాట్లాడు కొనుటకు ప్రభుత్వం అవకాశం ఇచ్చునందుకు చర్చించుటకు గాను.)

To reduce the allotment of Rs. 61, 74, 900 for Jails by Rs. 100

(1. కారాగార ఖైదీలకు ఆటలసౌకర్యాలు కలుగ జేయుటకు గురించి చర్చించుటకు గాను.

2. కారాగారాల ఖైదీలకు ప్రతిరోజు ఇస్తున్నది భత్యాన్ని జైలుఅధికారులు కొట్టివేయుటను ప్రభుత్వం రూపుమాపనందుకు చర్చించుటకు గాను).

To reduce the allotment of Rs. 61, 74, 900 for Jails by Rs. 100

(1. కారాగార ఖైదీలతో యెన్నుకోనబడిన కమిటీ యాజమాన్యాన తంతి పనులు సాగించి వారికివ్వబడు దినభత్యాన్ని అయినా ఖైదీలకు చెందేటట్లు ప్రభుత్వం తగు చర్య గైకోనందుకు చర్చించుటకు గాను.

2. ఖైదీలతో నాగార్జున్ సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు తీసికొనుటలో ప్రభుత్వం విఫలమైనందుకు చర్చించుటకుగాను; ఖైదీలతో ప్రభుత్వం నిర్మాణ పనులు తీసికొని వారికి కూలి రేట్సును ఇవ్వటంగురించి చర్చించుటకు గాను).

To reduce the allotment of Rs. 61, 74, 900 for Jails by Rs. 100

(1. ఖైదీలను సీలవంతులుగ జేసి శిక్ష అనుభవానంతరం యేదో వృత్తి చేస్తూ తమ జీవితాలను గడుపుకొనేట్లు కారాగారాలందు తగు విధంగా శిక్షణ ఇచ్చుటలో ప్రభుత్వం విఫలమైనందుకు గాను.

2. రాష్ట్రములోని సెంట్రల్ జైళ్ళకు, జిల్లాలోగల కారాగారాలను తనిఖీ చేయుటకు, ప్రభుత్వానికి సలహాలు ఇచ్చుటకుగాను అధికార, అనధికారాలతో కూడిన కమిటీలను నిర్మించుటలో ప్రభుత్వం విఫలమైనందుకుగాను చర్చించుటకు).

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 61,74,900 under Demand No. XII—Jails."

The motion was adopted and the Grant made.

DEMAND NO. XXIV—INDUSTRIES—RS. 2,14,21,400.

The Minister for Small Scale Industries (*Dr. M. N. Lakshminarasayya*) :—Mr. Speaker, Sir,

"That the Government be granted a sum not exceeding Rs. 2,14,21,400 under Demand No. XXIV—Industries."

Mr. Speaker :—Motion moved.

ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— అధ్యక్షా! దీనికి సంబంధించిన వివరాలన్నీ సేకరించి కాంప్రెహెన్సివ్ నోట్‌గా తయారుచేసి సభ్యులకు అంద

* Vide Appendix.

జేయబడింది. అయినా యింకా కొన్ని విషయాలు సభ్యులదృష్టికి తీసుకు రావాలనుకొంటున్నాను. ఇండస్ట్రీస్‌కు సంబంధించినంతవరకు మూడవ పంచవర్ష ప్రణాళికలో 19 కోట్ల 43 లక్షల రూపాయలు కేటాయించబడింది. ఈ సంవత్సరం-అంటే 1962-63 కు 4,83,60,000 రూపాయలు కేటాయించబడింది, దానిని వివిధ heads క్రింద large and medium industries కు ఎంతెంత పెట్ట బడిందో వివరంగా note లో తెలుపబడింది. పరిశ్రమలకు సంబంధించి మనం ప్రక్క రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు వెనుకబడి వున్నమాట అందరకూ తెలిసి నదే. నేనూ ఒప్పుకొంటున్నాను. మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే ఆశ, కుతూహలం ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను. ఆ ఉద్దేశం తోనే పెద్ద పెద్ద industries ను మనం పెట్టుకోబోతున్నాము. రష్యన్ కొలాబ రేషన్ నుండి సుమారు 10 కోట్ల రూపాయలతో సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీని పెట్టుకో బోతున్నాము. అదేవిధంగా జెకోస్లవేకియా కొలాబరేషన్‌తో సుమారు 35 నుండి 40 కోట్ల రూపాయలవరకు కేటాయింపు జరిగి ఇక్కడనే హెవీ ఎల క్ట్రికల్స్ స్థాపన కాబోతున్నది. ఈ రెండు స్థాపించినట్లయితే చిన్నచిన్న పరి శ్రమలు యింకా రావటమేగాక సుమారు 12 వందలమంది ఇంజనీర్లకు 21 వేల మంది వర్కర్స్‌కు పని కల్పించబడుతుంది. ఈ రెండు కేంద్రప్రభుత్వ తరఫు నుండి మన రాష్ట్రములో ఏర్పాటుచేయటం సంతోషకరమైన విషయం. వాటికి కావలసిన వసతులు ఈ ప్రభుత్వం కల్పిస్తుంది. వాటికవసరమైన land, water, electricity సప్లయి చేయబడలేదు. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత వున్న విషయం అందరకూ తెలుసు. అయినప్పటికీ సాధ్యమైనంతవరకు హెవీ ఎలక్ట్రి కల్స్ ఇండస్ట్రీ వచ్చే లోపుననే తగినంత power సప్లయి చేయించాలనే ఆశతో ప్రభుత్వం వుందని మనవిచేస్తున్నాను.

(Smt. Roda Mistry in the Chair)

అందుకై పరిశ్రమలు సక్రమంగా నడుపుకొనుటకు కొన్ని కార్పొరేషన్లను తయారుచేశాము. (1) Andhra Pradesh Industrial Development Corporation (2) Small-Scale Industrial Development Corporation (3) Andhra Pradesh Mining Corporation. మనరాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు కూడ వాటి క్రిందకు వస్తవనే ఆశతో ఈ కార్పొరేషన్లను ఏర్పరచాము. Andhra Pradesh Industrial Development Corporation ను మూడుకోట్ల మూలధనంతో ప్రారం భించాము. The important among the projects for which licences have been applied for are the Integrated Glass Factory, manufacture of Ball-bearings, Gas Cylinders, Electric motors and machine tools. ఈ పరిశ్రమలకు ఆర్థిక ప్రోత్సాహమును కల్గించుటకు ఈ కార్పొరేషన్స్‌ను స్థాపించాము. కాబట్టి ఇలాంటి పరిశ్రమలు లాభం పొందుతాయని ఆశిస్తున్నాం. రాజమండ్రిలో పేపరు మిల్సు, గూడూరులోని సిమెంటు ఫ్యాక్టరి, గ్లాస్ ఫ్యాక్టరి, బోధన్‌లోని ఆల్కహాల్ ఫ్యాక్టరి ప్రభుత్వ యాజమాన్యాన నడుపబడుతున్నవి. రాజమండ్రి కాగితం మిల్లులో తయారౌతున్న పది టన్నుల కాగితం చాలదుగాన French Firm యొక్క Collaboration తో ఈ ఫ్యాక్టరీని expand చేయాలని

సంకల్పించాం. రోజుకు 50 టన్నుల కాగితమును ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం 4 కోట్ల 94 లక్షలు కేటాయించాము. ఒక కోటి రూ.ల విలువగల మెషినరి వచ్చేసింది. Construction బాగా జరుగుతున్నది. వచ్చే సంవత్సరం ఆఖరులోనైనా మేము ఆశించిన ఉత్పత్తి చేస్తుందని మేము ఆశిస్తున్నాం. అలాగే గూడూరులోని సిమెంటు ఫ్యాక్టరీని 1959 లో 12 లక్షల, 60 వేల పెట్టుబడితో స్థాపించాము. అది బాగా పనిచేస్తున్నది. లాభంకూడ వస్తున్నది. అందులో చాలామంది పని చేస్తున్నారు. ఈ సంవత్సరం దానిని expand చేయుటకు 853 వేల రూపాయలు కేటాయించాము. అలాగే గూడూరులోని గ్లాస్ ఫ్యాక్టరి చక్కగా పనిచేస్తున్నది. దానికిమూడు expansion programme ఉన్నదని మనవి చేస్తున్నాను. బోధన్‌లోని ఆల్కహాల్ ఫ్యాక్టరీని 1949 లో 6,09,403 రూ.ల పెట్టుబడితో స్థాపింపబడినది. దానిని కూడ అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 1962-63 బడ్జెట్ లో 10,45,000 రూ.లు కేటాయించాం. వెంకటేశ్వర ప్రబోర్డు ఒకటి. దానిలో no substantial progress has been made in those efforts. కాబట్టి దానిని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. త్వరలోనే దానిని కూడ పరిష్కరింపగలుగుతామని ఆశిస్తున్నాం. ఇవేగాక కొన్ని Heavy Industries లో కూడ ప్రభుత్వానికి majority shares ఉన్నవనే విషయం మీ అందరికి తెలుసు. మూడుకోట్ల పెట్టుబడితో స్థాపించబడిన సింగరేణి కాలరీస్‌లో ప్రభుత్వానికి 60 % shares ఉన్నవి. ఇందులో దాదాపు 21 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైన పరిశ్రమ. ఇప్పుడున్న 2 7 మిలియన్ టన్నుల ఉత్పత్తినుండి ఐదు మిలియన్‌టన్నుల వరకు ఉత్పత్తిని అధికం చేయాలనే ఉద్దేశంతో 12 కోట్ల రూ॥ల expansion scheme ఉన్నదని మనవిచేస్తున్నాను. నిజాం సుగర్ ఫ్యాక్టరీ బాగా పనిచేస్తున్నది. ఇది 146 లక్షలతో స్థాపించబడినది. ప్రభుత్వానికి ఇందులో 75 % shares ఉన్నది. దానికి కూడ expansion scheme ఉన్నది. కావలసిన డబ్బుకూడ కేటాయించబడినది. వరంగల్‌లోని అజంజాహిమిల్లులోని 72 లక్షల share capital లో ప్రభుత్వానికి 37.63 % shares ఉన్నవి. ఈ మిల్లు 9,33,076 రూ॥ల ఆదాయాన్ని సంపాదించింది. 6 % డివిడెంటునుకూడ declare చేసింది. దీనినికూడ అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉన్నది. హైదరాబాదు మెటల్ వర్క్సులో ప్రభుత్వానికి 43.5 % వాటా ఉన్నది. ఇప్పటి ఉత్పత్తి సరిపోవుట లేదనే ఉద్దేశంతో దానికికూడ ఒక expansion scheme పెట్టాం. 12,85,000 రూ॥లతో హైదరాబాదు కెమికల్సు అండ్ ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీని ప్రభుత్వం స్థాపించింది. దీనిని కూడ expand చేయాలనుకొనుచున్నది. అలాగే ప్రాగాటూల్సు కేంద్రప్రభుత్వానిదైనప్పటికి మనకు 35 % వాటా ఉన్నది. దీనికి 42 కోట్ల రూ॥ల expansion scheme ఉన్నది. ఇవేగాక, Sirpur Paper Mills, Sirsilk Ltd., Taj Glass Factory మొదలైనవాటిలో కూడ ప్రభుత్వానికి కొద్దిగా వాటాలున్నవి. Taj Glass Factory ప్రస్తుతం liquidation లో ఉన్నది. దానిని ప్రభుత్వం తీసుకొని అభివృద్ధి చేయాలనే ప్రోగ్రాం ఉన్నది. ఒక Pig Iron Plant పెట్టాలనికూడ ప్రభుత్వఉద్దేశం. కేంద్రప్రభుత్వ టెక్నికల్

శాఖవారుకూడ వచ్చి Pig Iron Plant ను పెట్టుకొనుటకు అవకాశమున్నదని తెలిపారు. Low temperature Carbanisation plant ను షక్కర్‌నగర్‌లో పెట్టి అక్కడ తయారౌతున్న చెరకుపిప్పి నుండి పేపరు తయారు చేయాలనే ప్రోగ్రాం ఉన్నది. ఆ plant కొరకు కొంతమంది apply చేశారు. The Technical Committee set up by the Government of India has concluded that it is feasible to have a Pig Iron Project based on Low-shaft Process and they are now engaged in considering the economics of the project. ఇందువల్ల రాష్ట్రంలోని పేపరుకొరత తీరుతుందని ప్రభుత్వాభిప్రాయం. Integrated Glass Factory ని స్థాపించాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. మేజర్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి మీకు పుస్తకం ద్వారా వివరాలు ముందుగానే అందజేశాను గాన ఇప్పుడు నేను క్లుప్తంగా వివరించాను. ఇక చిన్న పరిశ్రమలు చాలా అవసరమైఉన్నవి. మొన్న ముఖ్యమంత్రిగారు small scale industries కు ఎక్కువ అవకాశమున్నదని చేసిన ప్రకటనను చాలామంది సభ్యులు అపార్థం చేసుకున్నారు. కాని వారు పెద్ద పరిశ్రమలు అవసరంలేదని వారి అర్థంకాదు. పెద్ద పరిశ్రమలకు కోటానుకోట్ల రూపాయలు ఖర్చుఔతుంది. వాటినిఎలాగు రాష్ట్రప్రభుత్వమో, కేంద్రప్రభుత్వమో లేక పెద్ద పెద్ద పెట్టుబడిదారులో నిర్మిస్తారు. కాని మన గాష్ట్రంలో చిన్న చిన్న పెట్టుబడిదారులెందరోయున్నారు. కాబట్టి చిన్నపరిశ్రమలు స్థాపిస్తే వారికి సహాయంగా ఉంటుందని వారి భావం. పెద్ద పరిశ్రమలకొరకు పనిచేయకపోతే సింథెటిక్ డ్రెగ్ ఫ్యాక్టరి, హెవి ఎలెక్ట్రికల్ ఫ్యాక్టరి ఎలా మనకు వస్తవి ? ఒక పెద్ద పరిశ్రమకయ్యే ఖర్చుతో 100 చిన్నపరిశ్రమలు స్థాపింపవచ్చును. చిన్న పెట్టుబడి దారులుఎక్కువగాఉన్నారుగాన చిన్నపరిశ్రమలకే ఎక్కువఅవకాశమున్నదని వారి అభిప్రాయం. చిన్నచిన్న పరిశ్రమల విషయంలో మేము చాలా శ్రద్ధతీసుకొంటు న్నాము. చిన్నచిన్న పరిశ్రమలనునడిపే చిన్న పెట్టుబడిదారులు రాష్ట్రంలోచాలమంది ఉన్నారు.అటువంటి వారికి సహాయంచేయుటకు ప్రభుత్వం Industrial estates ను స్థాపించింది. చిన్నచిన్న మొత్తాలతో ముందుకువస్తున్న వారికిప్రభుత్వం తప్పకుండా సహాయంచేస్తుంది. ఆ విధంగా వచ్చేవారికి మెషినరీ కొనుక్కొనుటకు అప్పుల రూపంలో గాని, Sheds వేసు కొనుటకు స్థలం మొదలైనవిచ్చి గాని సహాయ పడుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. Industrial estates కట్టినట్టయితే. దానివల్ల అనేకమంది చిన్న పెట్టుబడిదార్లకు ఉపయోగం ఉంటుందని, రాష్ట్రంమొత్తం మీద ఎస్టేట్లును ఏర్పాటు చేశాము. అందులో ఒక Industrial estate ను సనత్ నగరంలో స్థాపించాము. అందులో 12 యూనిట్లు పనిచేస్తుంది. అలాగే విజయ వాడ మొదలైన పట్టణాలలో కూడ ఇటువంటి estates ను స్థాపించాము. అనేకమంది "మాతాలూకాకు Industrial estates కావాలి," మాజిల్లాకు కావాలి అని అడుగుతున్నారు. రాష్ట్రప్రజల దృక్పథము పారిశ్రామిక అభ్యుదయంమీదక పోతున్నందుకు సంతోషమే ! గాని ప్రతితాలూకాకు ఒక Industrial estate పెట్టడం మాత్రం, ప్రస్తుతంలో ప్రభుత్వానికి వీలుపడదు. అక్కడక్కడ కొన్ని అవకతవకలు ఉన్నప్పటికి, ఈ Industrial estates అన్నీ మొత్తంమీద సక్రమంగా

పనిచేస్తున్నవి. ఈ Industrial estates తో పాటు అసిస్టెంటు ఇండస్ట్రియల్ ఎస్టేట్లను 19 పట్టణాలలో ఏర్పాటు చేయుటకు, మంజూరు చేశాము. ఈ మూడవ పంచవర్ష ప్రణాళికలో వాటిని తప్పకుండా స్థాపన జేస్తాము. వీటికి ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు, రోడ్లు, నీటి సౌకర్యము, విద్యుత్ మొదలైన సౌకర్యాలను ప్రభుత్వం కలుగజేస్తుంది. వీటిని 20 వేల జనాభాకన్న తక్కువగా ఉన్న పట్టణాలలో స్థాపించుటకై పూనుకుంటాము. Rural ప్రాంతాలకు ప్రాతినిధ్యం యివ్వడానికే యివి తలపెట్టాయి. గ్రామాలను అలక్ష్యం చేశారనే, అభిప్రాయం వారిలో కలుగ నివ్వరాదు. అందుచేతనే Rural Industrial estates ను స్థాపించాలని అనుకొంటున్నాము. దానిని కూడ అతిత్వరలో ప్రారంభం చేస్తాము. ఇక ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమలు ఉన్నవి. ఇవి చాల ముఖ్యమైనవి. ఈ పరిశ్రమలు ముఖ్యంగా, గ్రామాలలో నడిచేటటువంటివి. దీనిక్రింద వడ్రంగి, కమ్మరం, ఖాదీని తయారుచేయుట మొదలైనవి ఉంటాయి. ఈ పరిశ్రమలకు కావలసిన సహాయమంతా, ప్రభుత్వమే అప్పు రూపకంగాయిచ్చి సహాయపడతున్నది. చిన్నచిన్న మొత్తాలను పెట్టుబడి పెట్టేవారికి కూడా, ఈ Khadi & Village Industries ద్వారా సహాయం చేస్తున్నాము. ప్రతి సంవత్సరం ఒక కోటి రూపాయలకు తక్కువగాకుండా, ఈ పరిశ్రమలకు ఖర్చుచేయబడుతోంది. అలాగే కోస్తా ప్రాంతంలో Coir Industry ముఖ్యమైన పరిశ్రమగా ఉన్నది. దానిని అభివృద్ధి చేయుటకు తప్పకుండా ప్రభుత్వం సహాయపడుతుంది. మనదేశంలో చేనేత అతిప్రధానమైన పరిశ్రమగా ఉన్నది. ప్రతి గ్రామంలోను వందలాది, వేలాది ప్రజలు ఈ పరిశ్రమపై ఆధారపడి ఉన్నారు. ఈ చేనేత వస్త్రాలకు, మనదేశంలో నేగాక, విదేశాలలో గూడ గిరాకి ఉన్నది. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు చేనేత ఎంపోరియంకు వెళ్ళిచూచాను. ఎంతోమంది. విదేశీయులు, ముఖ్యంగా యూరపు దేశస్థులు, గద్వాల చీరెలు కొంటూఉంటే ఆశ్చర్య పోయాను. అందుచేత ఆ పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినాఉంది. 1962-63 సంవత్సరంలో 67 లక్షల 71 వేల రూపాయలు దీనికి కేటాయింపబడింది. క్రమేణ ప్రతిసంవత్సరం, ఈ పరిశ్రమకు ఎక్కువ మొత్తాలు కేటాయింపబడుతున్నది. చేనేత పరిశ్రమాభివృద్ధికై రాష్ట్రంలో మూడు Co-operative Spinning Mills ను స్థాపించాము. గుంతకల్లులో మిల్లువల్ల లాభాలుకూడ వస్తున్నాయి. హైదరాబాదులో మొన్ననే ఒక మిల్లును పెట్టుట జరిగింది. అలాగే చీరాలలో కూడ ఒకమిల్లు ఉంది. ఈ 1962 లోనే ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. పంచదార ఉత్పత్తిని అధికం చేయుటకుగాను Co-operative Sugar factories ను ఆముదాలవలస, చోడవరం, పాలకొల్లు, చిత్తూరు, నిజమాబాదులలో ఏర్పాటుచేశాము. 145 లక్షల చొప్పున ప్రతి పరిశ్రమకు సహాయంచేయాలని ప్రభుత్వోద్దేశ్యము. అలాగే రాష్ట్రంలో handicrafts ఉన్నాయి. వాటిని కూడా ప్రభుత్వం తప్పకుండా అభివృద్ధి చేస్తుంది. నిర్మల్, కొండపల్లి మొదలైనచోట్ల తయారు అయ్యేవస్తువులకు మంచి గిరాకిఉన్నది. ఢిల్లీలో నేనుచూచాను. విదేశాల వారికి ఈ వస్తువులపై మంచిమోజు ఉంది. ఇది traditional art. వారి తండ్రి తాతల కాలంనుంచి, ఈ వృత్తుల మీద

ఆధారపడి జీవిస్తున్నారు. ఈ traditional art ను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం పూనిక వహించిది. ఈ వృత్తులమీద ఎంత మంది ఆధారపడి ఉన్నారో సర్వేచేయించి, వారందరికి వృత్తులు కల్పించాలని ప్రభుత్వం నిశ్చయించింది. అలాగే సిల్కు పరిశ్రమకూడ ఉంది. మొన్ననే నేను అరకులోయ వెళ్లిచూచాను. అక్కడ tribes ఈ పరిశ్రమలలో నిమగ్నులై చక్కటి సిల్కును తయారుచేస్తున్నారు. అలాగే మహబూబ్‌నగరంలో కూడ ఈ శారికల్చర్ సిల్కు పరిశ్రమ పనిచేస్తున్నది. ఆముదం ఆకునుండి, ఆరికల్చరు తీయడానికి కూడ రెండు పరిశ్రమలను పెట్టాము. ఈ పరిశ్రమల అభివృద్ధికై Industrial Co-operatives కొన్ని ఉన్నాయి అవి బాగానే పనిచేస్తున్నాయి. Federation of Industrial Co-operatives, బషీరాబాగులో ఉన్నది. అది కూడా బాగానే పనిచేస్తున్నది. అది చిన్న చిన్న పరిశ్రమలకు సహాయంచేస్తుంది. Co-operative Industrial estates ను స్థాపించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నది. కోఆపరేటివ్ సెక్టార్‌లో ఒక ఎస్టేటు స్థాపించాలని ఫెడరేషన్‌వారికి ఉద్దేశ్యం ఉన్నది. అది త్వరలో ఫలించవచ్చునని ఆశిద్దాము. ప్రభుత్వ ప్రింటింగు ప్రెస్సు ఉంది అది యిప్పుడు విభాగాలుగా ఏర్పడి, హైకోర్టు ప్రెస్సు, I.G.P. ప్రెస్సు, అమీరుపేట తెలుగు ప్రెస్సు, కర్నూలు ప్రెస్సు అనే పేర్లతో ఉన్నాయి. మనకు కావలసినవి అన్నింటిని ప్రింటుచేయుటకు ప్రస్తుత ప్రెస్సు విభాగం చాలకుండా ఉంది. దీనిని అభివృద్ధిచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ ప్రెస్సుగురించి కొన్ని ఆరోపణలు వినవస్తున్నాయి. "అక్కడ పరిస్థితులు సరిగాలేవని" కార్మికులు అంటారు. "కార్మికులు సరిగా పనిచేయుటలేదని" అధికార్లు అంటున్నారు. ఏదియేమైన ఈ ప్రెస్సును అభివృద్ధి చేసుకోవాలి. మొత్తం ఈ ప్రెస్సు విభాగాలన్నిటిని ఒకేదగ్గర ఏర్పాటు చేసుకొనుటకు, అమీరుపేటదగ్గరో, ఎర్రగడ్డదగ్గరో స్థలం తీసుకొని, ఈ ప్రింటింగు ప్రెస్సును కట్టుకోవాలని ప్రభుత్వానికి అభిప్రాయం ఉంది. ప్రింటింగు మెషినరీని కూడ అభివృద్ధిచేసుకోవాలి. ఆ ప్రెస్సుకు దగ్గరే, అందులో పనిచేసే కార్మికులకు ఒక కార్మికవాడనుకూడ నిర్మించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. మనకు stationery department వున్నది. ఈ డిపార్టుమెంటు ఇక్కడ మన గవర్నమెంటు ఆఫీసులకే కాకుండా జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులకు కూడా stationary వగయిరాలు సప్లై చేస్తూవుంటుంది. మనకు Central Stores Purchase Department కూడా వుంది. ప్రభుత్వము ఏమి కొనదలచుకున్నా యీ డిపార్టుమెంట్ ద్వారానే కొనవలసివుంటుంది. ఇది పూర్వము హైదరాబాద్ ప్రభుత్వంలో స్థాపించబడింది. దీనిని రాష్ట్రమంతటికి వర్తింపచేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వశాఖలకు కావలసిన బూట్ పాలిష్ మొదులుకొని జీపుల వరకు యీ డిపార్టుమెంటు వారి ద్వారానే కొనవలసివుంటుంది. ఇది మంచి పద్ధతి అనుకున్నాము. కనుక యిందులో ఏవైనా అవకతవకలు వుంటే వాటిని సర్దుబాటు చేసుకోడానికి తయారుగా వున్నాము. ఇక Weights and Measures department యిటీవలనే ఏర్పరచబడింది. కేంద్ర ప్రభుత్వం మనకు యీ పద్దుపై కొంత సహాయము చేస్తుంది. దాని విషయమై ఎక్కువగా

(i) To discuss paper Industry.

(ii) Small Scale Industry.

Temporary Chairman :—Cut motion moved.

Sri T. Nagi Reddy :—I beg to move:

	Rs.
To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

To discuss the undue delay in the progress of the fertiliser projects.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

For the failure to implement the announced plans of industrial development.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

For the failure to implement a single industrial project in the State.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

For discussing the failure of the Government to plan for a newsprint factory in public sector.

Temporary Chairman : Cut motions moved.

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move:

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

To impress upon to Government to open an industrial School at Sattenapalli, Guntur district.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

To criticise the policy of Government in ignoring the development of Industry and try to locate industry from the Central Sector.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by	100

To impress upon to Government, to start Poly-technic Institute, Sattenapalli.

Temporary Chairman : —Cut motions moved.

Sri A. Sarveswara Row:—I beg to move.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

పరిశ్రమలను క్రొత్తవి తగినన్ని నెలకొల్పనందుకు, ఉన్నవాటికి ఆర్థిక సహాయము లభించనందుకూ, ఏలూరులో తోళ్ళబాగు చేతిపరిశ్రమ నిస్సహాయానికి గురియై క్షీణిస్తూ వున్నందుకు.

Temporary Chairman: Cut motion moved.

Sri Swarna Vemayya:—I beg to move.

To reduce the allotmenr of Rs. 2,14,21,400 for Industsies by Rs. 100

చేనేత కార్మికులకు నూలు, రంగులు సరసమైనధరకు దొరకక మిల్లులతో పోటీపడి, నిరుద్యోగముతో బాధలు పడుతుంటే మిల్లు ఎజమానులను ప్రభుత్వము అదుపులో పెట్టి చేనేత పరిశ్రమ కార్మికులకు కావలసిన రంగులు, రసాయనములు సరసమైన ధరలకు ప్రభుత్వము యిప్పించలేని విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

నెల్లూరు జిల్లాలోని ప్రైవేటు యాజమాన్యమున నడుపబడుచుండిన పింగాణి ఫ్యాక్టరీలో పనిచేయు 300 కార్మికులకు రావలసిన ప్రావిడెంటు ఫండు ఇప్పించుటలో ప్రభుత్వము జాప్యము చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industrtes by Rs. 100

చేనేత కార్మికులకు గృహవసతులు యేర్పాటు చేయుటలో జరుగుచున్న జాప్యమును గురించి విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

నెల్లూరుజిల్లా, కొవ్వూరు తాలూకా. పాతూరుగ్రామ చేనేత కార్మికులలో కొందరిని, సదరు గ్రామ చేనేత పరపతి సంఘములో చేరనీయ కుండా సదరు సంఘపాలక వర్గమువారు చేయుచున్న అక్రమ చర్యలను ప్రభుత్వము వారికి తెలిపినను మిన్నకున్న ప్రభుత్వ విధానము చర్చించుటకు.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డి పాలెం గ్రామములో చాపలు అల్లు పరపతి సంఘమును యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

Temporary Chairman: Cut Motions moved.

Sri D. Seetharamiah—I beg to move.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

To urge the Governmant to grant licence for opening and spinning Mill at Radanpalli on Co-operative basis as a measure under pilot project Scheme (Famine area) and further to urge the Government to sanction a rurat Industrial Estate in 1963-64 under the same above mentioned scheme.

Temporary Chairman:—cut motions moved,

Sri Parsa Satyanarayana:—I beg to move.

To reduce the allotment of Rs. 2,14,21.400 for Industries by Rs. 100

ఖమ్మంజిల్లా కొత్తగూడెం బొగ్గుగని కార్మికులు నివాసస్థలము నుండి 10 మైళ్ళదూరం వరకూ నడిచి, బస్సుల మీద పోతున్నారు. బస్సుచార్జీలకు రోజుకు ప్రతికార్మికునికి ఒక రూపాయి అనగా అతని జీతంలో మూడవవంతు ఖర్చు పెట్టాల్సి వస్తున్నదని అందువల్ల కార్మికులకు యింటివసతి చూపేటంతవరకు బస్సు చార్జీలను కాలనీ మేనేజమెంటు చేత యిప్పించవలెనని పెట్టుకున్న దరఖాస్తును యింత వరకూ ఆమోదించని ప్రభుత్వ చర్యను చర్చించేందుకు.

To reduce the allotment of Rs. 2,14, 21 400 for Industries by Rs. 100

ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం బొగ్గుగనుల మేనేజిమెంటుయొక్క డైరెక్టర్ల బోర్డులో కార్మిక ప్రతినిధులను తీసుకోనందుకు, కేంద్రప్రభుత్వం నిర్వచించిన పాలసీని అమలు జరుపనందుకు, ప్రభుత్వ చర్యలపట్ల అసమ్మతి తెలుపుటకుగాను,

Temporary Chairman:—cut motions moved.

Sri B. Dharma Bhiksham:—I beg to move:

To reduc the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

రాష్ట్రవ్యాపితంగ, పరిశ్రమల నెలకొల్పుటలో అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి చర్చించుటకుగాను.

(2) ప్రభుత్వరంగంలోవున్న పరిశ్రమల నిర్వహణలో ప్రభుత్వం అవలంబిస్తున్న బాధ్యతారహిత చర్యల నిరసించుటకుగాను.

(3) నల్లగొండ జిల్లాలోని వాడపెల్లిలో సిమెంటు ఫ్యాక్టరీ, దేవరకొండలో క్యాస్టర్ ఆయిల్ ఫ్యాక్టరీ, ఎర్రపల్లిలో గాజుల ఫ్యాక్టరీ నెలకొల్పాలని చేసిన జిల్లాపరిషత్తు తీర్మానాలను ఖాతరు చేయనందుకు చర్చించుటకుగాను.

(4) పరిశ్రమలు నెలకొల్పుటలో ఏ పరిశ్రలులేని వెనుకబడ్డ జిల్లాల ఎడల చూపుతున్న వైఖరిని నిరసించుటకుగాను.

Temporary Chairman—Cut motion moved.

Sri V. Srikrishna:—I beg to move:

To reduce the allotment of Rs. 2,14,21,400 for ndustries by Rs. 100

To discuss the failure of the Government in effectively representing the needs of our State before the Planning Commission and achieving the allocation of the desired key Industries.

Temporary Chairman—Cut motion moved.

Sri Panguluri Koteshwara Rao—I beg to move.

To redue the alloment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

To discuss the failure of the Government in not having set up Cigerette industries at Guntur.

Temporary Chairman—Cut motion moved.

Sri C. Bali Reddy—I beg to move:

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

To impress the Govt. the need for establishing Rural Industria States in each Taluk, specially in Rayalaseema.

Temporary Chairman: Cut motion moved.

Sri P. Parvat Reddy—I beg to move:

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

చేనేత పారిశ్రామికులకు నూలు (దారం) రంగుమొదలైన ముడిసరుకు మిల్లులకిచ్చే ధరకు సప్లయిచేయనందుకు చర్చించుటకుగాను.

(2) చేనేతబట్టపై యివ్వబడే రిబేటు ఏ నెలది అనెలకు కార్మికులకు చెల్లించనందుకు గాను.

(3) నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలోగల అధికసంఖ్య చేనేత కార్మికులకు (కాలనీ) గృహవసతి కల్పించుటకు ప్రభుత్వం పూనుకోనందుకుగాను.

To reduce the allotment of Rs. 2,14,21,400 for Industries by Rs. 100

(1) గ్రామీణ కుటీరపరిశ్రమలు అభివృద్ధిపరుచుటకుగాను గ్రామీణ ప్రాంతాలలో తగుచర్యలు తీసుకోనందుకు గాను.

(2) నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో పోలెపల్లకుమ్మరిమట్టి పారిశ్రామిక సహకార సంఘమునకు గుండ్లపల్లి తోళ్ళ పారిశ్రామిక సంఘమునకు సకాలములో అప్పుచెల్లించుటలో ప్రభుత్వం తగుచర్య తీసుకోనందుకు చర్చించుటకుగాను.

Temporary Chairman :—Cut motions moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, చర్చలో రాజమండ్రి పేపర్ మిల్స్‌ను మారుస్తారనే వదంతులున్నాయని చెప్పారు. అది నిజమయితే నేను cut motion—

శ్రీ. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :— అది చర్చకు వస్తే దానికి జవాబు యిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అటువంటి ప్రతిపాదన లేదంటె ఆ విషయమై నేను మాట్లాడను. కాని మంత్రిగారు చెప్పినదానినిబట్టి అట్టి ప్రతిపాదన వున్నట్లు అర్థం వస్తున్నది.

శ్రీ. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :— ఇక్కడ మార్చడం, మార్చక పోవడమనే ప్రశ్న రాదు. మీరు discuss చేసినప్పుడు మీకు వివరంగా చెప్పుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఆంధ్ర—పారిశ్రామికంగా వెనుకబడి వుండడంచేత యిది చాలా important subject. ఇప్పుడు వున్న time చాలదు. అందుచేత సాయంత్రంకూడ దీనిని చర్చకు తెస్తే బాగుంటుంది. 2 గంటలకాలంలో చర్చ ముగించాలంటే ఆంధ్రకు అన్యాయం చేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను.

Temporary Chairman:— The Business Advisory Committee has fixed the programme already, and there is no question of our changing it now.

Sri Vavilala Gopalakrishnayya:— The Business Advisory Committee never expected that the discussion on this important demand relating to industries would start at 11-30 A.M. today.

The Chief Minister (Sri N. Sanjiva Reddy):— If you extend the time, tomorrow's demand will get naturally little time In the afternoon, it is not possible to sit, because we work here till 1 30 P.M. or 2.00 P.M. and we have other work to attend to then, while hon. Members will have to prepare for ths next day's work in the House. Three or four Members can give us useful ideas as to how to implement the Programme more effectively. Lengthy speeches or too many speeches will not help industrialisation of our State. Important members can speak for two hours today. I think hon. Minister will not take much time to reply and he will reply tomorrow morning.

*శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :— అధ్యక్షా, ఈ పరిశ్రమల పద్దు చాలా ముఖ్యమైనటువంటిది. ఇప్పుడు యివ్వబడినటువంటి statement బహుశా నిన్న సాయంత్రమే యిచ్చివుంటె బాగుండేది. దానిలో చాలావిషయాలు పేర్కొన్నారు మంత్రిగారు. ఈ note లో కొత్త పరిశ్రమలును గురించి పాత పరిశ్రమలును గురించి చెప్పబడియున్నది. ఆవిధంగానే ఈ ప్రణాళికలో జరుగబోయే పారిశ్రామికాభివృద్ధినిగూర్చి కూడా యిందులో కొన్ని సూచనలు వున్నాయి.

బహుశా ఇకముందైనా యిటువంటి notes ను సభ్యులకు చదువుకోటానికి వీలుగా ముందుగా యిస్తే సభ్యులు చర్చలో పాల్గొనడం సులభతరము అవుతుంది. అధ్యక్షా, ప్రతి సంవత్సరం మన Budget Estimates లో ఏమాత్రం కేటాయించాము, Revised Estimates లో ఆ figures ఏ మార్పులు చెందినవి, అవి ఖర్చు పెట్టేటప్పటికి ఆ figures ఏ మార్పులు చెందినవన్న విషయాలను పరిశీలనచేసినట్లయితే గత 4, 5 సంవత్సరముల కాలములో మనము పరిశ్రమల విషయంలో ఒక Plan వేసుకోకుండా Budget Estemates తయారు చేస్తున్నామా అని అనిపిస్తుంది. కొన్ని దృష్టాంతాలు తీసుకుందాం. 59-60 సంవత్సరములో Budget Estimation లో large and medium scale Industries కొరకు 63 లక్షల 35 వేలు కేటాయించారు. కాని ఖర్చు చేసింది ఎంత అంటే 4 లక్షల 7 వేలు మాత్రమేను 83 లక్షల బడ్జెటులో ఆంధ్ర Paper Mills కు గాను కేటాయించింది 70 లక్షలు. కానిఖర్చు పెట్టింది మాత్రం రెండులక్షలే. 1959-60 సంవత్సరములో Budget Estimate 24 లక్షలు అయితే ఖర్చుపెట్టింది 6 లక్షలే. పోనీ ఒక సంవత్సరం పొరపాటు జరిగింది అనుకోడానికి వీలులేదు. అట్లాగే 1960-61 సంవత్సరానికి వచ్చేసరికి దురదృష్టవశాత్తు బడ్జెటు provision దొరకలేదు. Revised Budget provision దొరికింది. Revised Provision 30 లక్షలు అయితే ఖర్చు పెట్టింది 37 వేలు. అన్నింటికంటే ఆశ్చర్యకరమైనది 1961-62 సంవత్సరము బడ్జెటు, 1961-62 సంవత్సరములో బడ్జెటు Estimates లో 156 లక్షలు కేటాయించారు. Revised Estimates కు వచ్చే సరికి అది 90 లక్షలకు దిగింది. Expenditure ఎంత అన్నది accounts రాలేదుకాబట్టి, తెలియదు. కాని అంతకుముందు మూడు సంవత్సరములనుండి వస్తున్న సాంప్రదాయాల్నిబట్టి చూస్తే అది ఏ 4 లక్షలకో, 5 లక్షలకో దిగుతుందని నా భయం. దానిలోనుండి నేర్చుకోవలసిన పాఠము ఇది. మొదటి సంగతి, Budget Estimate తయారు చేసినప్పుడు, ఒక programme ను అమలు పరచాలంటే, దానికిగాను Minimum Estimates తయారు అయినవా లేదా అయితేనే డబ్బు ఖర్చుపెట్టగలము లేకపోతే లేదు అన్న సంగతి సామాన్యమైనటువంటి విషయము. ప్రభుత్వములో చాలా రోజులుగా వున్నవారికి బాగా తెలిసి వుండాలి. అంతో ఇంతో బయట వున్న వారికికూడా ఆ సంగతి తెలుసు. మనకు Public Accounts Committee reports మరి Estimates Reports వరుసగా తెలుపుతున్నాయి. కాబట్టి Industries కు సంబంధించినంతవరకు ప్రభుత్వPlanning లో లోపముందని చెప్పదలచుకున్నాను. ఆ కారణముచేతనే, ఈ సంవత్సరం మేము ఇంత ఖర్చుపెట్టబోతున్నాము అని నాముందు అంకెలువచ్చినపుడు నేను మ్రింగలేకపోతున్నాను. ఎందుకంటే గత చరిత్ర ఋజువు చేసింది. గత నాలుగు సంవత్సరముల కాలంలో కేటాయించిన డబ్బులో 0.1 %, 0.10 % ఖర్చు పెడుతూవుంటే, ఈ సంవత్సరం దానికన్న ఏమాత్రం మెరుగు అవుతుందో చెప్పలేము. గత చరిత్రలో నేర్చుకోవలసిన గుణపాఠాలు వున్నాయి. మంత్రిగారు కొత్తగా వచ్చారు, జాగ్రత్తగా

గమనిస్తారని అనుకుంటాను. 83లక్షలు ఇమ్మని 4లక్షలే ఖర్చుపెట్టకుండా, 156లక్షలు ఇమ్మని, Revised Budget లోకి వచ్చేసరికి 90 లక్షలకు దిగకుండా, ఈరోజు మీరు అడిగిన Large scale and medium scale Industries కు గాను, రెండు కోట్ల 32 లక్షలు, ఖర్చు పెట్టడానికి అవసరమైన Plan కు Estimates కు, sanction వచ్చి, Preliminary గా తీసుకోవలసిన చర్యలను పూర్తిచేసి, ఈ కేటాయింపు విషయమై మా ముందు తెచ్చారని ఆశిస్తున్నాను. ఆవిధంగా జరిగి వుంటుందని నా ఆశ. ఈ ఆశ నిరాశ అవుతుందేమో, అది డిసంబరు నాటికి గాని తెలియదు. ఇకపోతే రెండవ సంగతి. అది Estimates కు మరి ఖర్చు పెడుతున్న పద్ధతికి సంబంధించినది. ఎందుకు ఇల్లా అవుతుంది ? దానికి కూడా జవాబు లేక పోలేదు. ఒక దృష్టాంతము తీసుకుందాము. 1961-62 సంవత్సరములో Budget Estimates లో, Fertilisers Factory కి గాను కొంచము కేటాయించుటచే, 156 లక్షలు కేటాయించబడినవి. ఈ సంవత్సరం ఇచ్చిన Budget memorandum లో, 156 లక్షలు ఎందుకు ఖర్చు కాలేదు, మరి Revised Estimates లో 90 లక్షలకు ఎందుకు దిగింది ? "The large fall in the revised estimate for 1961-62 is mainly due to the decrease in the provision made for the large scale fertilizer project." అని చెప్పబడుతున్నది. ఆశ్చర్యకరము—ఎందుకు అంటారు. Fertilisers Factory ఏమి అయిపోయింది. 1961-62 లో Public Sector లో పెట్టాలనుకున్నారు. Sudden గా దానికి ఏమి రోగం వచ్చిందో ఏమో తెలియదు. కాని Public Sector లో మాత్రం అది చావు దెబ్బతిని పరిగెత్తిపోయింది. ఇప్పుడు Private Sector లోకి పోయింది. సంజీవ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, వారు Press చేస్తే, పార్లమెంటులో వున్న మేము ప్రత్యేకమైన తీర్మానం పెట్టి, మీరు Private Industrialists కు వడ్డీ లేకుండా అప్పులు ఇస్తున్నారు, మూడు కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఒక ముఖ్యమంత్రి మరి Cabinet, మాకు Fertilisers Factory పెట్టుకోవడానికి అప్పు ఇవ్వుమని మిమ్ములను అడుగుతే మీరు తిరస్కరిస్తున్నారు; ఇదే ఏమి రాజనీతి, ఇది ఎక్కడి ఆర్థిక విధానమని, ఆంధ్రదేశము తరఫున కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి తెస్తే, దానిని ఆంధ్రప్రదేశ్ కు కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఆ వాగ్దానం Third Five year Plan లో కేటాయించారు. ఇప్పుడు private sector కు ఎందుకు పోయింది అని నా ప్రశ్న. ఆశ్చర్యంగా వుంది. దాని కొరకు రాష్ట్ర ప్రభుత్వము కూడా కేటాయించిది. 61-62 సంవత్సరములో Large and medium scale Industires కు కేటాయించిన 156 లక్షలలో ప్రధానమైనటువంటి భాగం Large scale industrry గా పరిగణించబడిన Fertilisers Factory కి కేటాయించడం జరిగిందనే ఉద్దేశ్యం Memorandam లో కనబడుతుంది. మరి ఆ విధంగా జరుగలేదంటే, పరిశ్రమలకు సంబంధించినంతవరకు ఖచ్చితమైనటువంటి Plan గాని, వాటిని అమలు జరిపే విధానంగాని ఈ ప్రభుత్వానికి లేదనే విషయము గత నాలుగు సంవత్సరాలుగా కనబడుతుంది. అట్లాగే ఈ సంవత్సరం ఇచ్చి నటువంటి బడ్జెటులో ఎన్ని లక్షలు, ఎన్ని కోట్లు మురిగి పోతాయో చెప్ప

లేము. అదే నా భయం. ఇక పోతే ఇందులో పరిశ్రమకు కొన్ని విషయాలు చెప్పారు. మీరు కూడా గుర్తించి వుంటారు. Andhra Paper Mills యొక్క expansion ఒక విషయంగాను, పరిశ్రమలు - Singareni collieries తరువాత కనుకు expansion కు పూనుకొన్నది ఒకే ఒక పరిశ్రమ, ఆంధ్ర paper mills ఈ Andhra Paper Mills కు కేటాయించింది. పూర్తిగా ఖర్చు పెట్టబడక తిరిగి మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడ్డది. ఒకవేళ ఇది రెండవ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టబడి వుంటే మూడవ పంచవర్ష ప్రణాళికలో further expansion కు ఎక్కువ ఉపయోగముండదేమో. The time is lost and therefore we certainly lag behind ఒకసారి మనము వున్నటువంటి అవకాశాన్ని పోగొట్టుకుంటే, ఆ తరువాత further programme కు ఆలస్యము వుంటుంది. మంత్రిగారు యిచ్చిన కాగితాలను త్రిప్పి చూస్తే, పూర్తిగా చేయడానికి Time లేదు. కాబట్టి ఇందులో ఒకటి చెప్పుతది. Andhra Paper Mills కు సంబంధించి కొన్ని కట్టడాలు నిర్మించవలసి ఉంది. The Civil Engineering works are yet to be constructed. నిదానంగా జరుగుతున్నాయి ఈ Civil Engineering works అంటే machinery పెట్టడానికి అవసరమైన Engineering works ఏమోనని నా భయం. ఇప్పుడు ఇదే పూర్తి కాకుంటే, expect చేస్తున్న ప్రకారంగా 1963 లో expanded Andhra Paper Mills will begin to produce అనే ఆశ దెబ్బ తింటుందేమోనని నా భయం. మంత్రిగారు ఒక చిన్న వేసి Andhra Paper mills expansion scheme మీద progress మీద, వారానికి ఒకసారి లేక నెలకొకసారి ఎప్పటికప్పుడు Reports తెప్పించుకొని దానిని hurry-up చేయవలసిన అవసరం వుంది. నాలుగు సంవత్సరాలు కంటే, కంటే, ఈ దినము నిలబెట్టుతున్నది. త్వరగా దానిని నిలబెట్టడం మంచిదని కోరుతున్నాను- ఇక పోతే Venkateswara Straw Board Mills విషయం ఉన్నది. దానిని కొన్నది ఎందుకు? కొని డబ్బు ఖర్చు పెట్టింది దేనికి ? ఖర్చు పెడుతూ, పెడుతూనే దానిని అమ్మి వేయాలనే ఆలోచన ఎందుకు ? ఆశ్చర్యం కాదా, ఇది ! వదిలి పెడితే పోయేది- అట్లాగాక దానికి scheme వేశాము- plan వేశాము- డబ్బు ఖర్చు పెట్టాము- లక్ష రూపాయల చిల్లర ఖర్చు పెట్టాము- ఖర్చు పెడుతూ పెడుతూనే అమ్మి వేయాలని నిర్ణయం చేసినట్లు మంత్రిగారు యిచ్చిన కాగితాలలోనే "No substantial progress has been made in the efforts to dispose of the undertaking to a private party. The efforts are being continued." అని ఉన్నది. అసలు ఈ ముక్క వ్రాసినప్పుడు అసెంబ్లీకి చెప్పాలి, ఎందుకుగాను ఈ పని చేశాము, ఎందుకుగాను ఈ నాడు అది అమ్మివేయవలసి వస్తున్నదిఅనేది, ఎంత డబ్బు పెట్టాము అనేది మనకు తెలుసును అనుకోండి. లెక్కల పుస్తకాలలో అది కనబడుతూనే ఉన్నది. 1 లక్షా, 40 వేలు ఏమో ఖర్చు పెట్టినట్లు ఉన్నాము. ఎందుకు ఈ ప్రయత్నం జరిగింది ? ఈ paper boots మనము ఉత్పత్తి చేస్తే అవి ఖర్చుగాక నష్టము వస్తుందనే భయమా? నష్టము వస్తుందనే భయమే ఉన్నట్లయితే మనము కొన్నది ఎందుకు, కొన్న తరువాత మరల దానికొరకు ఖర్చు

పెట్టింది ఎందుకు ? ఇదంతా నిరుపయోగమైపోతుందేమో, మనం ఎట్లాగో ఖర్చు పెట్టాము, ఎవరైనా technical experts తో examine చేయించి దీనిని మన చేతిలోనే ఉంచుకొంటె లాభమేమో చూడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానివలన లాభము ఉంటుందేమో నాకు తెలియదు. I am not an expert. కాని, దానిని తీసుకొని మరీ దానిని నష్టంగా అమ్మివేయకుండా దానిని జాగ్రత్తగా పరిశీలించి, దానివల్ల లాభము ఉంటుందా లేదా అనేటటువంటిది. తెలుసుకోవాలని కోరుతున్నాను. ఇక సింగరేనీస్ మనకు చాల ప్రధానమైనటువంటిది. ఇప్పుడు బొగ్గు ఏమో మన ప్రక్కనే ఉన్నది. కాని దినమూ బొగ్గును గురించి ప్రశ్నలే! నాకు అనిపిస్తుంది ఒక్కొక్కసారి; అక్కడేమో నైవేలి బొగ్గు ఉంటే, power ఉత్పత్తి చేసుకోడానికి వాళ్లకు అవకాశాలు ఉన్నాయి; కాని మనకు సింగరేణి బొగ్గు ఉన్నాకూడా అది మన చేతిలో ఉండకుండా చేయాలని కేంద్రప్రభుత్వము ఆందోళన పడుతున్నది. వాళ్ల చేతిలో ఉన్నది లాగుకోవడం ఎట్లాగా అని ఆందోళన పడుతున్నది. కేంద్ర ప్రభుత్వముయొక్క ఈ విధానము చాలా ఆశ్చర్యకరమని చెప్పాలి. ఇదేమీ ప్రభుత్వము కాదనా! ఈ ప్రభుత్వము చేతిలో ఉన్నటువంటి ఈ సింగరేణి collieries కేంద్ర ప్రభుత్వము చేతిలో ఉన్నటువంటి ఈ సింగరేణి collieries కన్నా బాగానే అభివృద్ధి అవుతున్నది. అది ఎవరూ కాదని చెప్పలేరు. అది కేంద్రప్రభుత్వములో ఉన్నవారుకూడా అంగీకరించిన సంగతే. కాని దానికి డబ్బు పెట్టేటటువంటి అవసరం వచ్చేటప్పటికి, మేము దీనికి డబ్బు పెడుతున్నాము కాబట్టి దీనిని లాగుకోవాలా అనేటటువంటి ఉద్దేశం పుట్టింది. నేను గట్టిగా అనకూడదు గాని, రాష్ట్రప్రభుత్వాలను ఒక విధమైనటువంటి post offices గా తయారుచేసుకొంటూ, మేము అక్కడికి కాగితాలు పంపితే, ఆ కాగితాలు వాళ్లు కలెక్టర్లకు పంపేటటువంటి హోదా వాళ్లకు ఇస్తే చాలు అనేటటువంటి విధంగా కేంద్రప్రభుత్వము అనుకొంటున్నట్లు నాకు అనిపిస్తున్నది. లేకపోయి నట్లయితే ప్రతిరోజు private companies కు డబ్బు ఇస్తూనే ఉన్నాము రకరకాలుగా. మనము దానికి గాను ఎన్నో Corporations, Financial Corporations, Industrial Development Corporations పెట్టినాము. వాళ్లందరకు private companies కు డబ్బు ఇస్తున్నారు. వాళ్లకు loans ఇస్తున్నాము. L. I. C. కూడా ఇస్తూనే ఉన్నది. అయినా కేంద్ర ప్రభుత్వము అది నా control క్రిందనే, నా management క్రిందనే ఉండాలి అని అడగలేదు. బహుశ 1957-58 audit report లోనో 1958-59 audit report లోనో auditor కూడా ఈ పద్ధతి చాలా తప్పు అని remark చేసినటువంటిది. మనం ఈ విషయంలో ఏమాత్రము లొంగకుండా, ఆంధ్రదేశానికి సంబంధించినటువంటి ఈ సింగరేణి బొగ్గుగనులు మాత్రము ఆంధ్రప్రభుత్వమునుంచి పట్టుకుపోవడానికి వీలులేదు. ఒకవేళ దీనికి కేంద్రప్రభుత్వము డబ్బు ఇవ్వకపోతే నేను ఒక సూచన చేస్తున్నాను. ప్రభుత్వము ఒక ప్రయత్నం చేయవచ్చు. ఈ సింగరేణి బొగ్గుగనులను అభివృద్ధిచేయడానికి గాను మనం ఒక loan float చేస్తే ప్రజలు ఇవ్వరా అని! ఇస్తారని నా ఆశ. Developmental activities కొరకు

ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి మనముదేశభక్తిపూర్వకమైనటువంటి ఒక విజ్ఞప్తిచేస్తే ఆంధ్రదేశములో ఉండేటటువంటి ప్రజలు తగువైనటువంటి మోతాదులలో సహాయపడగలరని నా ఆశ. అది కాకపోతే సంజీవరెడ్డిగారు ఇదివరకు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు, Fertilizers Factory సందర్భంలో అనుకొంటాను, నైజాము trust లో ఏదో కొంత డబ్బు ఉన్నదని, దానిని loans రూపములో తీసుకొని ఇవ్వవచ్చును అనేటటువంటి సూచన ఇచ్చి ఉండిరి. I used it in the Parliament. అలాంటిది దీని విషయములో చేయడానికి వీలులేదా అనేది పరిశీలించాలి. కాని మొత్తంమీద కేంద్రప్రభుత్వము వేస్తున్నటువంటి ఈ ఎత్తు గడవల్లనే దీని control అంతా నాచేతిలో ఉండాలనేటటువంటి ఈ పద్ధతిని మనమేకాదు, అసలు State Governments అన్నీకూడా ఒక Policy గా వ్యతిరేకించాలని నా అభిప్రాయము. దానికి ఆంధ్రప్రభుత్వమునిలబడి ఉంటుందని నేను ఆశిస్తున్నాను.

తరువాత ప్రభుత్వముకొత్తకొత్త విషయాలుచెప్పారు, మేము దీనిని expand చేయదలచుకొన్నాము, దానిని expand చేయదలచుకొన్నాము అని. నేను మంత్రివర్గాన్ని కోరేది దీనికి తగువైనటువంటి organization ఒకటి నిర్మించండని. ఏదైనా ఒకటి expand చేయదలచుకొంటె, pig iron plant ఒకటి ఉన్నది. దానిని ప్రత్యేకంగా pursue చేయడానికి, దాని సాధక బాధకాలు తెలుసుకోడానికి, అవసరమైతే దాని estimates తయారు చేసుకోడానికి గట్టిగా పూనుకొంటె మంచిది, పోనీ అది private sector కు ఇచ్చినాసరే. మొన్న ఒకప్రశ్న వచ్చింది బహుశ విజయనగరం దగ్గర సిమెంటు ఫ్యాక్టరీకి గాను private sector కు licence వచ్చిన తరువాత కూడా వెంటనే ఆ licence ను ఎందుకు ఉపయోగించుకోలేదు అని దానిని మనము pursue చేయాలి. దాంట్లో ఉన్నటువంటి సాధక బాధకాలేమో మనకు తెలియదా? ఢిల్లీకి పోతే, అక్కడ ఆఫీసులలో మనవారిని ఎవరూ పలకరించరు. పెద్దపెద్ద industrialists ను, పలుకుబడి గలవారినే అక్కడ మాట్లాడిస్తారు. మనము ఇంకా industrialists కాలేదు, finances కాలేదు. మనము ఇప్పుడిప్పుడే industrialists కావాలని అనుకొంటున్నాము, కొన్నికొన్ని పెట్టదలచుకొంటున్నాము. కాబట్టి మనము పెట్టదలచుకొనేటటువంటి factories గాని, private industrialists పెట్టదలచుకొన్నటువంటివైననరే, వాటికి అనేక రకాలుగా సహాయపడడానికి, మనము ఒక రకమైనటువంటి organization నిర్మించుకోవాలి. మనకు తెలుసును, అక్కడ ఢిల్లీలో మనము పడుతున్నటువంటి సాధక బాధకాలు. చిన్న industrialists గాని, ఇతరులుగాని అక్కడ ఆఫీసులలో enter కావటానికి కష్టంగా ఉన్నది. ప్రభుత్వానికే కష్టమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి తగువైనటువంటి సహాయం పొందడానికి, ఇక మనరాష్ట్రంలో ఉన్నటువంటి చిన్నచిన్న పెట్టుబడుదార్లకు మరి కష్టంగా ఉంటుంది మరి దానికి ఒక పద్ధతి, ఒక మార్గము ఉండాలి కదా. ఇప్పుడు pig iron plant కు గాను licence ఇచ్చామని చెప్పారు, ఆ తరువాత ఇంకొకరిని మనము recommend చేసినామని చెప్పారు. ఒకసారి licence ఇచ్చిన తరువాత, అది ఏమాత్రం progress అవుతున్నదని దానిని watch చేస్తూ, pursue చేస్తూ దాని వెంటవెంటనే పోతూ

కనుక్కోవలసిన అవసరంఉన్నది, మనకు వచ్చే ఆ కొద్ది licence ను ఉపయోగించుకోవడంలో ఆలస్యం లేకుండా అమలు జరుపుకోవలసి యున్నది. Private party కి ఇచ్చిన licence విషయమైనా సరే ప్రభుత్వము కూడ దాని వెనుకనే నడచి అది అమలు జరిగేటట్లు చూడవలసిన అవసరం ఉన్నది. ఇక బిగాసీ ప్లాంటు ఎందుకు గాను private party కి ఇవ్వవలసి వచ్చిందో నాకు తెలియదు. మనదేశంలో ఎటూ నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఉన్నది. అది మనచేతిలో ఉన్నప్పుడు, అక్కడ ఉండేటటువంటి raw material మనదైనప్పుడు, దానికి ఆనుకొని, దానికి సంబంధించి, ఒక బిగాసీ ఫ్యాక్టరీ పెట్టితే తప్పనిసరిగా లాభదాయకంగా ఉంటుందనేది ఒక ప్రధానమైనటువంటి సూచన. ఈ బిగాసీ ప్లాంటు కొరకు ప్రయత్నం చేశాము. దాని విషయంలో ఎట్లా చెప్పారోగాని Newsprint plant మాకు అవసరం లేదు, ordinary paper plant అయితే మాకుచాలు అని ఆంధ్ర ప్రభుత్వము చెప్పింది కాబట్టి Newsprint factory ని మేము మీకు ఇవ్వలేదు అన్నారు ఆ సంగతి మాకంటె ప్రభుత్వానికికే బాగా తెలిసిఉండాలి. గత సంవత్సరం మేము పార్లమెంటులో ఉండగా ఈ విషయం వచ్చింది. ఇప్పుడు technical resources అన్నీ కనుకొన్న తరువాత బిగాసీ నుంచి newsprint తయారు చేయగలమా లేదా అనేటటువంటిది pursue చేసిన తరువాత, చేయగలము అనేది తేలిపోయింది. దానికి గాను ఎన్నో factories కు licence కూడ ఇవ్వబడిందని వినికిడి అయినప్పుడు మనం newsprint factory ని నిజామ్ షుగర్ ఫ్యాక్టరీవద్ద నిర్మించుటకు ఎందుకు అవకాశంలేదో ఆలోచించాలి. తప్పనిసరిగా ప్రభుత్వ యాజమాన్యాన నడపటం న్యాయం అవుతుందని జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ సందర్భంలో మొన్న జెకోస్లోవేకియానుంచి ఒక డెలిగేషన్ వచ్చిందని పత్రికలలో పడినది. వారు ఈ రాష్ట్రములో కొన్ని పరిశ్రమలు నెలకొల్పటానికి వీలైన టెక్నికల్ సహాయం చేయగలమని చెప్పినట్లు పత్రికలలో వచ్చింది. అలాంటి అవకాశం ఉంటే తప్పనిసరిగా pursue చేసి అమలుజరపటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను—ఈ Industries Demand లో 'industry' అంటే ఏమిటో సరైన అవగాహన ఉన్నదా అని సందేహంగా ఉన్నది. Industry అని దేనిని అంటాము? పేజి 243లో details of schemes in 3rd plan, capital on Industrial Development, Miscellaneous Schemes క్రింద Co-operative Farming 85 వేలు, 60 వేలు, 40 వేలు అని ఉన్నది. ఈ Co-operative Farming ఎప్పుడు industry అయినదో తెలియుటలేదు. ఇంకా ఇందులో కొన్ని వందల స్కీములు ఉన్నట్లున్నది. ఒక స్కీముపేరు "Civil Engineering Circles Scheme" అని ఉన్నది. 9 లక్షల 31 వేలు అని ఉంటే industries development కొరకు పెట్టారు, పెట్టుబడి పెడుతున్నాము, industry రాబోతోంది, Centrally sponsored Scheme కాబట్టి అప్పు ఇచ్చి ఉంటారని అనుకుంటే, అదికాదు. Civil Engineering Circles Headquarters Establishment 21 వేలు, ఈ వైపు District Establishment 66 వేలు, Contingencies 31 వేలు, ఇవి అన్నీ కలిపితే 2 లక్షల 94 వేలు ఉన్నది. ఈ మూడవ ప్లానులో sponsor చేసిన స్కీములు చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నది. ప్రధాన ఇండస్ట్రీగా ఖర్చు

పెట్టుతున్నదిలేదు. మనకు వడ్డీ వెనక్కురాని స్కీములకు, Capital accumulate కాని స్కీములకు industry పేరుతో ఖర్చుపెట్టితే ఆదాయం ఎట్లా తిరిగి వస్తుంది? దీనిలో Mobile Publicity van ఆ staff కు కూడా industrial scheme గా చూపించారు. Musical instruments కూడా ఒక industry అటువంటివి చాల ఉన్నవి. 1960–61 లో యిచ్చిన డబ్బు 61–62లో లేదు. 62–63లో లేదు. ఒక సంవత్సరం start చేసిన స్కీము మరుసటి సంవత్సరం రద్దుచేసి కొత్త స్కీమ్సు start చేయదలచుకుంటే, ఈ కారణాలవల్ల యీస్కీమ్సు వదలి వాటిబదులు కొత్త స్కీమ్స్ పెడుతున్నాము, దానివల్ల వచ్చిన లాభం యింత, నష్టం యింత అని ఈ శాసన సభకు చెప్పవలసియున్నది. నా ఉద్దేశం మనం ఖర్చుపెట్టే డబ్బు తిరిగి Capital accumulate అయ్యేట్లుగా ఉండాలి. అటువంటి స్కీమ్సు తీసుకోవాలి. ఆవిధంగా ఆంధ్రప్రదేశ్‌ను త్వరగా industrialise చేసుకోగలము. Training Centres for wooden toys అన్నారు. అది industrial scheme అవుతుందా? It is a flantastic thing. ఈ ఆధునిక యుగంలో industries అన్నప్పుడు పాతవి తీసివేయమనికాదు. వాటిని survive చేయాలి, technique నిలుపుకోవాలి. పాతకాలంనుంచి వచ్చిన culture, toys గాని, weaving గాని culture కు సంబంధించిన aspects maintain చేయాలి. అభివృద్ధి చేయాలి; Our main purpose is to see that we grow in large scale industries. ఈ దృష్టి లేకపోతే మన Industries Department తన కర్తవ్యాన్ని సరిగా నిర్వహించటం అసాధ్యమని గుర్తు పెట్టుకోవాలి. 10 తెల్ల కాగితాలతో పుస్తకం కుట్టి అమ్మితే అది industry అంటే ఎట్లా? మనం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే ఇది సరైన విధానం కాదు. జాగా అంగీలు కుట్టేవాడిని తయారు చేస్తున్నాము కాబట్టి అది industry క్రింద చేశాము అంటే న్యాయం కాదు. అది అభివృద్ధికి అడ్డము వచ్చే దృక్పథం. దానినుంచి ప్రభుత్వం బయటపడాలి. Large scale, medium and small scale industry పెట్టుకొనుటకు అవసరమైన దృక్పథం అలవరచుకోవాలి. ఆవిధంగా ప్రభుత్వ విధానం మార్చుకోవలసిన అవసరం ఉన్నదని, జాగ్రత్తగా ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి, ప్రతిప్లానులో backward areas అభివృద్ధి చేయటం గురించి చాల grand గా theoritical గా వ్రాశారు. వారికంటె మనం బాగా theoritical గా వ్రాయలేము. కాని ఆచరణలో చూస్తే ఎట్లా అమలు జరుగుతోంది? పరిశ్రమలు అభివృద్ధి కాకపోతే వ్యవసాయం కూడ అభివృద్ధి అయ్యేదశలో లేదని నా అభిప్రాయం. పరిశ్రమలు అభివృద్ధి కావాలి. గ్రామాల మీద తగ్గించాలి, టౌన్సు అభివృద్ధి కావాలి. Agriculture diversify కావాలి. Towns అభివృద్ధి అయితే agriculture diversify అవుతుంది. కాబట్టి industries కు agriculture అవినాభావ సంబంధం ఉన్నది. Industries అభివృద్ధి కాకపోతే వ్యవసాయాభివృద్ధి వెనుకపడే ప్రమాదం ఉన్నది. పారిశ్రామిక రంగంలో అన్ని వైపుల నుంచి అభివృద్ధి సాధించటానికి, కేంద్ర ప్రభుత్వం ఎన్నో నీతులు చెప్పచ్చును గాని మన స్టేటుకు సంబంధించి నంతవరకు fail అయినదని మనకు

సహాయపడలేదనేది వాస్తవం. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ ఆంధ్రదేశంలో 5 నిర్మించటానికి నిర్ణయించి కేటాయించినా, మనం పోవటానికి ముందే మద్రాసుకుగాని, ఇతర రాష్ట్రాలకుగాని కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు రెండు రాష్ట్రాలకు కేటాయించి మనం వారివద్దకు పోయేటప్పటికి foreign exchange లేదంటే—ఇది ఒక ప్లానా? రెండవ ప్లానులోగాని, మూడవ ప్లానులో గాని, ఈ పరిశ్రమలు నిర్మించాలి అని కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన తరువాత, మనం అంగీకరించిన తరువాత, ఆరునెలలు ఆలస్యంగా గాని ముందుగాగాని మనం పోతే మన quota ఏమాత్రం చెదరకుండా ఉంటే తప్ప లాభంలేదు. వెనుకబడిన రాష్ట్రాలవారు పొరపాటున ముందుగా పోకపోతే, 6 నెలలు ఆలస్య మయిందనినా లేదని ముందు పోయేవారు పరుగెత్తుకు వెళ్లి గద్ద ఎత్తుకు పోయినట్లు ఎత్తుకుపోతూ వుంటే, అది అభివృద్ధి సూచించదు. ఆ కారణం చేతనే మన కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ రెండవ ప్రణాళికలో కాకుండా మూడవ ప్రణాళికలో స్పిలోవర్ స్కీమ్సుగా వచ్చినవి. అదే కార ణంచేత మనకు ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకూడ రాలేదు. ఆశ్చర్యం వేస్తుంది. 1956వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రిపోర్టులో ఆంధ్ర ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకి ఒక ప్రిఫరెన్స్ ఇచ్చారు. కాని కేంద్ర ప్రభుత్వం మనం అడిగినపుడు అడ్డుపెట్టి, దానిని తీసుకుపోయి ఖరగ్‌పూర్‌లో పెట్టటానికి అవసరమైన కాలా తీతం చేసి, ఆ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకూడ మన చేతిలో లేకుండాచేసింది. ఈ దినం ప్రయివేట్ సెక్టార్‌లో వస్తుందనే యీ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకూడ త్వరగా వస్తుందనేది నాకు అంత నమ్మకం కుదరకుండా ఉంది దానికి ఎక్కడలోటు ఉన్నదో నాకుతెలియదు. సెంట్రల్ గవర్నమెంట్‌లోటా ? ఇక్కడ ఏమైనా లోటు ఉన్నదా? లేకపోతే ఫారెన్ కొలాబరేషన్‌వారు ఎక్కడైనా పేచీ పెడు తున్నారా? దీనిని జాగ్రత్తగా ప్రభుత్వం గమనించాలి. గమనించి-ఎప్పటికప్పుడు దాంట్లో ఉన్న లోట్లను మనం సర్దవలసిన అవసరం ఉంది మనకు పెద్ద షిప్‌యార్డ్ ఉంది; షిప్స్ కడుతున్నాము. కాని, దానికి యంత్రాలులేవు. అవి కొనుక్కు తెచ్చుకొంటున్నాము. ఎవడో ఒక విషయం వ్రాశాడట. "అసలు డీజల్‌ఇంజన్స్ పనికిరావు; కొత్తరకమైన ఇంజన్స్ ఇప్పుడు కొత్తగా ప్రపంచంలో అభివృద్ధి అవుతున్నాయి; మనం యీ డీజల్ ఇంజన్‌లకు ఎందుకుపోవాలి ? ఆ కొత్తవే మనం తయారుచేసుకొంటే బాగుండదా?"-అని వ్రాశాడట. ఆ విధంగా వ్రాసి, ఎవడో ఒక అడ్డుపుల్లపెట్టాడు. గవర్నమెంట్ ఆఫీసర్స్‌కు ఒక పుల్ల అడ్డువేయ డమనే చాకచక్యం ప్రతి ఆఫీసులోను బ్రహ్మాండంగా ఉంది. ఎవడైనా రాకూ డదు-అనుకొంటే, ఒక పుల్ల అట్లా పారేస్తాడు. వేశాడు ఒక బాణం. అది మూడు సంవత్సరాలుగా పనిచేసింది. మెరేన్‌డీజల్ ఇంజన్ ఫ్యాక్టరీ రాకపోతే మనదేశంలో మనం ఉత్పత్తిచేసే ఓడలన్నిటికి పైభాగాలను మాత్రమే మనం తయారు చేయగలుగుతాము. We prepare the shell, the outer part of it- nothingof the most important factor of ship-building. ఇదేమి ఉపయోగం ఉన్నది ? కాబట్టి మనం ఇలాంటివాటిమీద కొంత శ్రద్ధ తీసుకొని, కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడితీసు కురావాలి. ప్రభుత్వం మన స్టేటు ఇండస్ట్రియల్

డెవలప్ మెంట్ కొరకు వేసే ప్రతి స్కీముకు యీ సభవారి సహాయ సహకారాలు తప్పనిసరిగా లభిస్తుంది. ఇందులో వచ్చే ఆటంకాలను సరిదిద్దటానికి యీ ప్రభుత్వం మన ఎం. పి. లను జాగ్రత్తగా వినియోగించుకొంటే వారు ఉపయోగ పడతారు. వారు పార్లమెంట్ లో నాలుగు కేకలువేసినా ఉపయోగపడుతుంది. కాబట్టి మన ప్రభుత్వం మన ఎం. పి లందరినీ ఒకచోట సమావేశపరచి, వారికి తెలియని విషయాలుచెప్పి, మన పరిస్థితి తెలియజేస్తే, వారివల్ల మనకు కొంత ఉపయోగం కలుగుతుంది. ప్రభుత్వం చేసే యీ కార్యక్రమానికి ప్రతిపక్షం యొక్క బలము, సహకారము ఉంటుందని నేను ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను. గత ఐదు సంవత్సరాలలో మనంచేసిన పొరపాట్లు తప్పులు, లోట్లు వివరంగా కాకపోయినా ముక్తసరిగా చెప్పాను. వాటన్నిటిని ప్రభుత్వం సరిదిద్దుకొని యీ ఐదేళ్లకాలంలో తప్పనిసరిగా మన రాష్ట్రం పారిశ్రామిక పురోభి వృద్ధికి ముందంజ వేస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:-అధ్యక్షా, ప్రకృతి ప్రసాదించిన సంపద మన స్టేటుకు కొరతలేదు. మన స్టేటులో ఖనిజసంపద, అటవీసంపద-ప్రకృతిసంపద-విస్తారంగా ఉంది. It is a rich state inhabited by poor people. అన్నది నాకు జ్ఞాపకం వస్తున్నది. మనకు ప్రకృతిసంపద విస్తారంగా ఉన్నప్పటికీ, దానిని సద్వినియోగ పరచలేకుండాఉన్నాము. ఈ ప్రభుత్వం సద్వినియోగపర్చ లేక పోయిందా, పోయిన ప్రభుత్వం సద్వినియోగపర్చలేక పోయిందా అన్నదిచూడాలి. మద్రాసు స్టేటునుండి విడిపోయి ఆంధ్రరాష్ట్రంవచ్చింది. హైదరాబాదు స్టేటు నుండి తెలంగాణా వచ్చింది. అప్పుడు ఈ రెండు ప్రాంతాలలో ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కొరకు ఎట్టి కృషిచేయబడిందనేది పరిశీలించాలి. ఇప్పటికైనా మనప్రభుత్వం మనకున్న ప్రకృతిసంపదను సద్వినియోగపరచుకొంటే, మనదేశంలో మన రాష్ట్రం మొదటి రాష్ట్రంగా పరిగణింపబడుతుంది. మన ప్రణాళికలలో హెచ్చుగా పరిశ్రమల కొరకు కేటాయించటం అన్నది జరగలేదు. చాలా తక్కువ మొత్తం చాలా తక్కువ పరిశ్రమలకు కేటాయించటం జరిగింది. మన ప్రభుత్వానికి ఒక ఇండస్ట్రియల్ పాలసీ అంటూ ఉన్నదా— అనేది నాకు అనుమానంగా ఉంది. ప్రతి స్టేటుకు ప్రత్యేకమైన ఇండస్ట్రియల్ పాలసీ ఉన్నదా? లేక అన్ని స్టేట్సుకు కలిపి, కేంద్ర ప్రభుత్వానికే ఇండస్ట్రియల్ పాలసీ ఉన్నదా? పంచవర్ష ప్రణాళికలు తయారు చేసుకొనేటప్పుడు— మన స్టేట్ గవర్నమెంటుకు ఒక ఇండస్ట్రియల్ పాలసీ ఉండి, ఆ ప్రకారం ఆలోచించటం జరిగిందా? మనం ప్రణాళికలలో పరిశ్రమలకు ఎంత కేటాయించమో, అది ఎంత పర్సంటేజ్ ఉన్నదో మనవి చేస్తాను. మొదటి పంచవర్ష ప్రణాళికలో టోటల్ ప్లాన్ ఆఫ్ అవుట్ లే— మనం కేటాయించిన డబ్బు 1 2 పర్సెంట్; రెండవ ప్రణాళికకు 5.8 మూడవ ప్రణాళికకు 6.37. ఆల్ ఇండియా ఫిగర్ తీసుకొంటే— మొదటి పంచవర్షప్రణాళికలో 7.9 పర్సెంట్. రెండవ ప్రణాళికకు 22.6 మూడవ ప్రణాళికకు నా దగ్గర లెక్కలు లేవు. ఏ రాష్ట్రంతో పోల్చి చూసినప్పటికీ, మన రాష్ట్రంలో పరిశ్రమాభివృద్ధి చాలా తక్కువగా ఉన్నదని; పరిశ్రమలకు కేటాయించిన డబ్బు కూడ చాలా తక్కువగా ఉన్నదని తెలుస్తుంది. మన

ప్రజలలో నూటికి 80 మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అందువల్ల మనం యీ మూడు ప్రణాళికలోనూ వ్యవసాయం కొరకే హెచ్చుగా కేటాయించి, పరిశ్రమల కొరకు చాలా తక్కువ కేటాయించాము. మనం మొదటి నుండి ఆ తప్పు చేశాము. గౌరవ సభ్యులేగాక, ప్రభుత్వంకూడ అది ఒప్పు కొన్నది. మన రాష్ట్రంలో హెచ్చు పరిశ్రమలస్థాపనకై మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురాలేకపోయి ఉండవచ్చును. మన ఆర్థిక మంత్రిగారు చెప్పినట్లు, మన ప్లానులో 50 కోట్ల రూపాయలు ఒక్క నాగార్జున సాగర్ ప్రాజెక్టుకే ఖర్చు పెట్టవలసి రావటంచేత, మనం వివిధ రంగాలలో హెచ్చు డబ్బు ఖర్చు పెట్టలేక పోయాము. ఒక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 50 కోట్లు ఖర్చుపెట్టినప్పటికీ, దాని ఫలితం రావటానికి పదేళ్లు పట్టవచ్చును. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పరిగణించి కేంద్రప్రభుత్వమే నిర్మిస్తే బాగుండేది. భాక్రానంగల్, దామోదరవాలీ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వమే తీసుకొని నిర్మిస్తున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కూడ కేంద్రప్రభుత్వం తీసుకొని ఉంటే మనకు కొంత డబ్బు మిగిలి ఉండేది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—Wrong information యిస్తున్నారు. భాక్రా నంగాల్ కూడ state sector లోదే.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:—State Sector లో ఉన్నప్పటికీ వాళ్ళకు కేంద్రం అభివృద్ధి ప్రణాళికలకొరకు కేటాయించిన డబ్బు మాత్రం ఎక్కువ ఉన్నదని నేను చెపుతున్నాను. కేంద్రం చేసిన అన్యాయాలు ఎన్నో ఉన్నాయి. వాటి పట్టిక పెట్టినట్లయితే చాల సమయం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు ఎంత డబ్బు రావలసియున్నదో, అంత డబ్బు రాలేదు. మనం పరిశ్రమలను develop చేసుకోక పోవడానికి కారణం అదేనని నేను అనుకుంటు న్నాను. డబ్బు యింత తక్కువ కేటాయింపు చేయడానికి కారణాలు ఏమిటో మంత్రిగారు reply లో చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు దొరకక పోవడమా లేక state sector లో పరిశ్రమలు అభివృద్ధి కాకుండా చేయాలని ఏదైనా policy ఉన్నదా? అటువంటి policy ఏ గవర్నమెంటుకు ఉండదు అనుకుంటాను. అది ఏమిటో చెప్తుతారని ఆశిస్తున్నాను. గవర్నమెంటు supervision లో నడిచే పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. బోధన్ Sugar factory సింగరేణి కాలరీస్, యిటువంటివాటిలో Operative Director, Managing Director అని గవర్నమెంటువారి పెత్తనం కొంత అక్కడ ఉన్నది. దాని supervision బాగా నడుస్తున్నది అనుకోండి. తరువాత అజంజాహిమిల్సు అని వరంగల్ లో ఉన్నది. అది చాల మంచి మిల్లు. మంచి profits వస్తున్నాయి. కాని ఎంత profit రావలెనో అంత రావడంలేదు దానికి expenses చాల పెరిగిపోతున్నాయి. Mis-management ఎక్కువ అయింది. ఆ వివరాలన్నీ చెప్పడానికి నాకు అవకాశం లేదు. దానిని పరిశీలన చేయడానికి గవర్నమెంటు ఒక కమిటీని వేసి ప్రభుత్వ shares తక్కువఉన్నా దానిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొనేటట్లయితే చాల బాగా నడుస్తుంది. దానికి కావలసిన ముడి పదార్థాలు

కూడ అక్కడ వాగానే లభిస్తవి. ఆంధ్రప్రదేశ్‌లోని cotton mills లో కెల్లా పెద్దది యిదే ననుకొంటాను. అది సరైన పద్ధతిలో నడపలేకపోయాము. దానిని ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకోవాలని మేము కోరుతున్నాము. మన state కు ఉపయోగించిన industrial policy పై కొన్ని సూచనలు చేయదలచినాను. Industrial policy మన state కు మాత్రమే కాదు. ప్రతి రాష్ట్రానికి మారుతూ ఉండవచ్చు. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు జనాభా ఎక్కువ పల్లెటూళ్ళలో ఉంటారు. వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారు. కాబట్టి వ్యవసాయం అభివృద్ధి చేస్తే సరిపోదు యిక్కడ industrial development కాదు. cash crops వల్ల industries ను develop చేయడానికి అవకాశం ఉన్నది. వాటి కొరకు మంచి plan తయారు చేసుకోవలసి యున్నది. ఆ ప్లాన్ ప్రకారం వ్యవసాయం అభివృద్ధి చేసినట్లయితే industrial development జరుగుతున్నది. Industrial policy పెట్టుకోవలసిన అవసరం ఏమి ఉన్నది? అసలు industries ను develop చేసుకోవలసిన అవసరం ఏమి ఉన్నది? వ్యవసాయాన్ని అభివృద్ధిచేస్తే చాలదా అని యిటువంటి ప్రశ్నలు కొన్ని వేయవచ్చు. ఇండియాలో అన్ని రాష్ట్రాలలో యిటువంటి అభివృద్ధి సమానంగా కావలసిన అవసరం ఏమి ఉంది? ఒకచోట agriculture develop కావచ్చు, ఒకచోట Communications develop కావచ్చు. ఇంకోచోట యింకో industry develop కావచ్చు. Regional specialisation యిట్లా [illegible] అనే ప్రశ్నలుకూడ వస్తాయి. మనకు పల్లెటూళ్ళలో జనాభా ఒత్తిడి ఎక్కువ అయింది. నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నది. ఈ నిరుద్యోగ సమస్యను నివారణచేసే దానికోసం, జనానికి పరిశ్రమలలో పని కల్పించేందుకు, industrial policy ఒకటి మనం పెట్టుకోవాలి. 10 సంవత్సరాలనుంచి ప్రణాళికా కాలంలో మనం సాధించింది చాల తక్కువ అని గవర్నమెంటువారు supply చేసిన Statistics లోనే తెలిసి పోతుంది. 10 సంవత్సరాలలో factories లో, mines లో, industrial development ఎంత జరిగిందో 1959 వరకు Statistics ఉన్నాయి. ఈ progress ఏమంత ఉత్సాహకరంగా లేదు. Industrial policy లేకున్నా మూడవపంచవర్ష ప్రణాళికలో గాకపోయినా, 4 వ పంచవర్ష ప్రణాళిక 5 వ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకైనా cent percent పల్లెటూళ్ళల్లో ఉన్నవారందరికి ఉద్యోగాలు లభిస్తాయి అని ఆశ కల్పించేటటువంటి పథకం అయినా ఉండాలి. అదిలేదు. ఇక Industrial policy దేనిపైన ఆధారపడి ఉంటుంది? Political pressures, group politics లేక change of Government, ఆ Taste ను బట్టి ఒకటి ప్రైవేటు రంగంలో యిస్తామని, ఒకటి public రంగంలో యిస్తామని ప్రతి రోజు మార్చుకుంటూపోతె Government పైన confidence ఉండదు. అటువంటి industrial policy ఎక్కువ రోజులు నడవదు. అది Scientific policy కాదు. ఇట్లాగే పోయిన 10 సంవత్సరాలనుంచి మన State లో జరుగుతున్న అపకతవకలు చాల ఉన్నాయి. ఇప్పుడే నాగిరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పినారు. Fertilizer factory మనం అంతావిన్నది. Public sector లో వస్తుందని ఇప్పుడది private sector లోకి తీసుకుపోయారు. మొత్తానికి యింత

వరకు industrial policy లేదని చెప్తున్నాను. అసలు industrial policy అనేది employment ను ఎక్కువ చేయడానికి అని అనుకుంటున్నాను. మంత్రిగారు వారి reply లో industrial policy గురించి చెపుతారని ఆశిస్తున్నాను.

శ్రీ వి. కె. నాయక్ (సుల్తాన్ బజార్) :— అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రతిపాదించిన demand ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచి నాను. ప్రతిపక్షాలవారు చెప్పినట్లు గవర్నమెంటుకు ఒక పాలసీ ఉండవలసిందే. 1956 వ సంవత్సరంనుంచి, 62 వ సంవత్సరంవరకు, నేను చూచినంతవరకు, ఏ పరిశ్రమలు ప్రైవేటు సెక్టార్ లోగాని, సెంట్రల్ సెక్టారులోగాని అభివృద్ధి జరగలేదు. ధనం లభించే ప్రయత్నాలు చేయాలి. పరిశ్రమలను అభివృద్ధి పరచేందుకు ఒక policy ఉండాలి. మనరాష్ట్రంలో క్రొత్తపదార్థం ఏమి ఉన్నది, ఆంధ్ర ప్రదేశ్ లో environment ఏమిటి, climate ఏమిటి అనేవి geological survey చేయించి report తెప్పించాలి దానియొక్క data, statistical survey private sector లో అవసరం ఉంటే వాళ్ళకుకూడ యిప్పించాలి. ఎన్ని reports మనకు యిప్పటికి ప్రభుత్వంనుంచి లభించినాయి ? Policy ప్రకారం అభివృద్ధి కావాలి. Industrial growth రావాలి. Industrial growth sufficient గా వచ్చినదా లేదా, ప్రైవేటు సెక్టారులోగాని, గవర్నమెంటు సెక్టారులోగాని, అని విచారణచేస్తే, కొన్ని అంశాలలో ఎంత sufficient గా growth రావాలో అంత రాలేదు దానికి కారణాలు ఉన్నాయి. Policy లేదు కనుకనే అభివృద్ధి కాలేదు అనేది సరికాదు. Industrial sector లో Heavy industries వస్తేనే మనం బాగుపడతాము. అన్ని ప్రదేశాలలో అన్నిచోట్ల అదేకదా విధానం. మనదీ అదే ఉద్దేశ్యం. Heavy industries, Central Government నుంచి heavy electrical, synthetic drugs ఎన్నోకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మనం సాధించాము. త్వరలోనే వస్తాయి. అవి వచ్చిన తరువాత aurxiliary industries contributed అవుతాయని యిప్పుడే మనం చదివాము. Madras, Bombay, Calcutta తో compare చేస్తే బాగా తేడపోవచ్చు. ఇప్పటికికూడ heavy industries State ద్వారా స్థాపించడం కష్టం. మన budget, మన ఆర్థికపరిస్థితి చూస్తే central assistance అవసరమనే లక్ష్యం ఉంచుకొని ప్రభుత్వం తన కష్టసుఖాలు అన్నీ చెప్పుకొని ఈ heavy industries ను సాధించిన దానికి మనం సంతోషించాలి. ఒక విషయంలో నాకుకూడ విచారం కలుగు తున్నది. Heavy industries వస్తున్నాయి. Central assistance తో heavy industries యిక్కడ locate చేస్తూ నాగిరెడ్డిగారు చెప్పిన ప్రకారం, మన రాష్ట్రంలో coal industry ని Central Government స్వాధీనం చేసుకోవా లని చూస్తున్నారు. అది విచారకరం. Coal industry గాని, యితర industry గాని మన స్వాధీనంలో ఉన్నవాటిని, ఆర్థిక పరిస్థితులు బాగాలేవని ఏదో loan యిస్తున్నారని మన management ను వారికి యివ్వడం సరైనది కాదు. 8 కోట్ల రూపాయలో, 6 కోట్ల రూపాయలో loan యిచ్చి యిక్కడ ఉండిన management ను యిక్కడనే ఉంచితే ఆంధ్రప్రదేశ్ management చేయజాలుతుంది. వాళ్ళకు తగు శక్తి ఉన్నది, సాహసం ఉన్నదని చెప్పడానికి

గర్వించాలి. ఆ శక్తి, ఆ సాహసం లేవు. ఎక్కడో దుడ్డు తెస్తున్నాం, అప్పు తెచ్చిన ప్రకారం management వాళ్ళ చేతులలో ఉండాలని ఆ ప్రకారం చిక్కుకోవడం బాగాలేదని ప్రభుత్వం కూడ తన policy ని revise చేసినదని యిక్కడ యిచ్చిన report లో మనం చదువుతున్నాం. అది చాలమంచిది. అదే ప్రకారం, దానిని అట్లానే ఉంచాలని నేను కోరుతున్నాను.

మన Board of Directors తో management చేసుకొని output తీయాలనివున్నది. కేంద్రం వద్దర control మాత్రం వుంటుంది. సింగరేణి కాలరీస్ కంపెనీని మన మేనేజిమెంటులోనే వుంచుకోవాలి Loans కావాలంటే float చేసుకోవచ్చు. తెలంగాణా రీజనలు కమిటీవారు విద్యుచ్ఛక్తికోసం అప్పు తీసుకొన్నవిధంగానే మనం cash balance ఏర్పాటు చేసుకున్నా పరవా లేదు తెలంగాణా balance ను వాడుకోవాలని చెబుతున్నాను. మంత్రిగారు చెప్పినప్రకారమే Central assistance మనకు రావలసినంతగా రావడంలేదు. పరిశ్రమలు అభివృద్ధి కావాలనేది మన పాలసీ. లైసెన్సులు యివ్వడంలో imbalance వుంటోంది. కావలసినన్ని లైసెన్సులు రావడంలేదు. ఎందుకు రావడంలేదు? మనకు శక్తి, సాహసాలు లేవా? Central assistance రావలసిన ప్రమాణంలో రావడంలేదని తప్పక చెప్పవలసి యున్నది. State లో administrative loopholes వున్నాయి. ఇది చాల విచారకరమైన పరిస్థితి. వాటిని త్వరగా తీసేయాలని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఎవరైనా లైసెన్సు కోసం అప్లికేషను యిస్తే యిప్పటివరకూ దానిని directorate కేంద్రప్రభుత్వానికి పంపించేది. ఇప్పుడు అట్లా కాదు. డైరెక్టరు ఆ అప్లికేషను విచారణచేసి డెవలప్ మెంట్ కమీషనర్ కు పంపిస్తే, వారు పరిశీలించి recommend చేసిన తరువాత లైసెన్సువస్తుంది. అసలు డైరెక్టరు లైసెన్సు యిస్తేనే త్వరగా రాదు. అలాంటిది డైరెక్టరు చూచిన తరువాత డెవలప్ మెంటు కమీషనరు విచారించాలంటే చాలా delay అవుతోంది. అందువల్ల మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వమును request చేసి యిదివరకున్న పద్ధతే వుంచాలని కోరుతున్నాను. లైసెన్సు తీసుకున్న తరువాత foreign exchange కావాలి. Passport కావాలి. Chief Controller of Imports and Exports raw materials కు permits యివ్వాలి. దీనికి సంబంధించిన ఆఫీసులన్నీ ఢిల్లీలో వున్నాయి. మద్రాసు, బొంబేలలో వాటి బ్రాంచి ఆఫీసులున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ కూడ పారిశ్రామికంగా అభివృద్ధి అవుతోంది. అందువల్ల sub-offices మద్రాసు, బొంబాయిలలో వున్నట్లుగా యిక్కడ కూడ ఏర్పాటు చేసినట్లయితే delay కాకుండా వుంటుంది. Foreign exchange, Chief Controller of Imports and Exports, Iron and Steel Controller, Passport Officer, Foreign Exchange section of the Reserve Bank of India, National Industries Corporation and State Trading Corporation., ఇవి ఆరు ఆఫీసులు. ఏదైనా industry స్థాపించాలంటే కాగితాలు యీ ఆఫీసునుంచి ఆ ఆఫీసుకు అక్కడ నుంచి యిక్కడకు పోవడంలోనే చాల ఆలస్యం అవుతోంది. అప్పటికి ఆ industry యే old అయిపోతుంది. కాంపిటీషనుకు నిలవలేదు.

sub-offices ఉన్న యితరరాష్ట్రాలు పరిశ్రమ స్థాపించుకొని ముందుగా అభివృద్ధి అయిపోతాయి. అందువల్ల మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వమును request చేసి ఆ సబ్-ఆఫీసులు యిక్కడ కూడ ఏర్పాటు చేసేటట్లు చూడాలని అది వారి దృష్టికి తెస్తున్నాను. Import licences వస్తాయి. Steel విషయం తీసుకుందాము. ఎంతరావాలో అంతరావడం లేదు. Production capacity చూడకుండా యిదివరకెన్నడో చేసిన కేటాయింపుకే ప్రతి సంవత్సరం యిస్తున్నారు Non-ferrous metals 1961 మార్చి నాటికి చూస్తే 305 టన్నులు యిస్తున్నారు. మన అవసరం 6,400 టన్నులు. ఇటువంటివి చాల వున్నాయి. Stainless Steel Permits ఉన్నాయి. అన్నింటికీ కేంద్రం మీదనే ఆధారపడాలి. క్రొత్త industries ఎట్లా వస్తాయో, వున్న industries ఎట్లా అభివృద్ధి అవుతాయో యిదంతా vicious circle లా వున్నది. కావలసిన permits దొరకడం లేదు. Raw material కావలసినంత quantity రావడంలేదు. కేంద్రం level లో delay అవుతోంది. నిజమే, కాని state level లో కూడ కొన్ని విషయాలలో delay జరుగుతోంది. Loan కావాలని application పెట్టితే, దానిమీద valuation report వస్తుంది; ప్రాపర్టీ సర్టిఫికేటు ఒక డిపార్టుమెంటు యిస్తుంది, credit worthiness వుందా, లేదా అని చూడడానికి యింకొక డిపార్టుమెంటు, title deeds సరిగా వున్నాయా లేవా అని చూడడానికి యింకొక డిపార్టుమెంటు ఈ విధంగా అప్లికేషను పెట్టిన తరువాత నాలుగు డిపార్టుమెంటులు తిరిగి మరల యిక్కడకు వస్తేనేగాని ఆ పరిశ్రమరాదు. ఆ సర్టిఫికేట్సు త్వరగారావు. అందువల్ల industry కి attach అయి ఒక Legal Officer వుండేటట్లు చేయాలి. ఇక్కడనే title deeds examine చేసుకోవాలి. ఒక యింజనీరును కూడ యిదే డిపార్టుమెంటులో వుంచి property విషయం చూడనువాలి. ఈ విధంగా చేస్తేనే త్వరలో పని అవుతుందనుకొంటున్నాను. పరిశ్రమలశాఖలో అసిస్టెంటు డైరెక్టరు, జాయింటు డైరెక్టరు, డైరెక్టరు వుండగా కూడ ప్రతి చిన్న విషయానికి ఒక కమిటీవేసి ఆ కమిటీ విచారించిన తరువాత డైరెక్టరు శాంక్షను చేసే పద్ధతి వున్నది. ఇట్లా కాకుండా రు. 5000 వరకు అసిస్టెంటు డైరెక్టరుకు, 10 వేల రూపాయలవరకు జాయింటు డైరెక్టరుకూ, 25 వేల రూపాయలవరకూ డైరెక్టరుకూ, అధికారాన్నిస్తే చక్కగా జరుగుతుందనుకుంటున్నాను.

Industrial Estates విషయం వున్నది. ఇంకా చాల విషయాలున్నాయి గాని time ఎంతో లేదు. చట్టంలో కొన్ని మార్పులు తేవలసియున్నది. Land value దినదినానికి పెరిగిపోతున్నది. కార్మికుల యిళ్ల అద్దె formula లో మార్పు తేవాలి. మార్పు తేకపోతే ఏ పరిశ్రమలలోని కార్మికులకోసం ఆ యిళ్లు కట్టారో వారికి అవి లభించడంలేదు. 8 n. p. for sq. foot estimate గా పెట్టుకొని చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఆ విధంగా చేయాలని కోరుచున్నాను. Common godowns ఏర్పాటు చేస్తే ఉత్పత్తి అయ్యేసరుకును అందులో పెట్టుకోడానికి వీలుంటుంది. Net worth of road ways and railways అభివృద్ధి కావడం చాల అవసరం. ప్రభుత్వం యీ విషయాన్ని కూడ దృష్టిలో పెట్టుకొని కృషి చేయాలి. ఒక Master Plan వేసుకొంటే బాగుంటుందని నామనవి.

Experts ను వుంచుకొని, industrialists కు కొంత భాగం యిచ్చి Central assistance తోను, State assistance తోను ఎక్కడ ఏ విధంగా చేస్తే బాగుంటుందో అట్లా ఒక Master Plan వేసు కొని చేసినట్లయితే బాగా వుంటుంది, criticism రాదు. ఈ సమయం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ నేను ముగిస్తున్నాను. జై హింద్.

(*Mr. Speaker in the Chair*)

శ్రీ కె. అప్పలనాయుడు (రేవిడి) :— అధ్యక్ష మహాశయా, Industries కు సంబంధించి నేను ఒక cut motion యిచ్చాను. Mines XVI క్రింద యిచ్చాను. ఇప్పుడు Industries XXIV మీద discussion అవుతోంది. అయినా యిప్పుడు మీద్వారా మంత్రిగారికి కొన్ని విషయాలు చెబుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యంగా చీపురుపల్లి తాలూకా అంతా కూడ మాంగనీసు గనులు వున్నాయి. అక్కడ ప్రతిరోజూ 50,000–60,000 మంది పనిచేస్తుంటారు. రోజూ out put 1000-1500 వుంటుంది. కాని ప్రభుత్వం దీనిని గురించి ఏమీ శ్రద్ధతీసుకోవడం లేదు. ఇంతకుముందు ప్రయివేటు కంపెనీవారు ఎక్కడనుంచో వచ్చి కొనుక్కునేవారు. ప్రభుత్వంవారు State Trading Corporation పెట్టినతరువాత అది ఆగిపోయింది. ఈ కార్పొరేషను ద్వారానే అమ్మాలి కాబట్టి ప్రయివేటు కంపెనీవారికి డబ్బు సరిగా అందడంలేదని, యీ business బాగా లేదని కొంతమంది close చేసి వెళ్ళిపోయారు. కొద్దిమందివున్నా వారికి rates సరిగా యివ్వడంలేదు. ఇతర రాష్ట్రాలవారు వచ్చి వ్యవహారం చేయడంవల్ల అచ్చటి mine owners కు యిక్కట్టుగా వున్నది. ప్రభుత్వం స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషనుద్వారా grades వారీగా rates fix చేసినట్లయితే బాగుంటుంది. ప్రభుత్వానికి లాభంకూడ వస్తుంది. రోజుకు రెండు వేల టన్నులవరకు output వస్తే ప్రభుత్వానికి 5000, 6000 due income వస్తుంది. Mine owners కు ప్రభుత్వానికి కూడ లాభం వుంటుంది. Mine owners కు licences, transport permits యివ్వడానికి 1956 లో ఒక ఆఫీసు పెట్టి ఒక Special Deputy Collector ను వేశారు. ప్రభుత్వానికి రావలసిన రాయిల్టీ సెస్ వసూలుచేసే ఆఫీసు తాలూకా ఆఫీసులో కలిసివుండేది. ఈ ఆఫీసు open చేసి, ఒక సంవత్సరం అయినతరువాత స్పెషల్ డిప్యూటీ కలెక్టరు సుబ్బారావుగారు ఒక note కూడ వ్రాశారు. ఆ ఆఫీసుకోసం నెలకు 5-6 వేలు ఖర్చవుతోంది. సంవత్సరానికి 60 వేల రూపాయలు ఖర్చన్నమాట. ఖర్చేగాని అటు mine owners కు గాని, యిటు ప్రభుత్వానికి గాని ఏ ప్రత్యేక సదుపాయమూ లేదు. ఈ ఆఫీసు తీసేయాలని కలెక్టరుగారు కూడ సూచించారు. కాని యింకా తీయలేదు. తీసేసినట్లయితే ప్రభుత్వానికి 60-70 వేల రూపాయలు మిగులుతుంది. ప్రజలు ఎట్లాగూ చీపురుపల్లి తాలూకాకు వస్తుంటారు కనుక రాయల్టీకూడ ట్రెజరీలోనే కట్టడానికి వీలుగా వుంటుంది. పర్మిట్ కావాలని రాజాంలోని మైనింగ్ ఆఫీసుకు వెళ్ళవలసి వస్తోంది. వారు 4-5 రోజులలో వస్తామని చెప్పి ఏ నెలరోజులకో వచ్చి check measurement చేయడం, ఏ మూడు

నెలల తరువాతనో permits యివ్వడం జరుగుతోంది. చాల delay అవుతోంది. పూర్వంవలెనే యీ మైనింగ్ ఆఫీసు తాలూకా ఆఫీసులోనే వుంచితే బాగుం టుంది. పూర్వం విజయనగరం మైనింగ్ కంపెనీ వున్నప్పుడు రైల్వే స్టేషనుకు 10-15 మైళ్ళ దూరంలో వున్న mine owners అందరూ కలిసి ఒక లైనుకోసం ప్రయత్నం చేశారు. ఆ చుట్టుప్రక్కల 250 గ్రామాలుంటాయి. ఈ ప్రభుత్వం వచ్చి 14 ఏండ్లయినా ఆ చుట్టుప్రక్కల 50 మైళ్లు అసలు మనిషి వెళ్ళడానికే అవకాశంలేదు. మంత్రులకు అసలు ఆ ప్రదేశం ఎట్లా వుంటుందో తెలియదు. మైనింగ్ కంపెనీలవారు ఒక రైల్వే లైనుకోసం 50,000 రూపాయల donation ప్రభుత్వానికి general fund గా కూడా యిచ్చారు. అక్కడ 2-3 లక్షల ప్రజలున్నారు. ఇంతవరకూ ఆ రోడ్డువిషయం చూడడంలేదు. చాలవిచారంగా ఉన్నది. రోడ్డు త్వరలో వేయించవలసిందని మీద్వారా మంత్రిగారిని కోరుతు న్నాను.

శ్రీ వి. రామారావు (చేవెల్ల) :— అధ్యక్షా, మన పరిశ్రమలమంత్రి ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. ఇందులో తోళ్ల పరిశ్రమకు ప్రభుత్వం ఒక కోటి రూపాయలు కేటాయించింది. ఈ పరిశ్రమ హరిజనజాతికి గొప్ప సహకారిగా వున్నది. ఈ పరిశ్రమకు కోటి రూపాయలు కావాలనేది High Power Committee on Leather Industry యిచ్చిన plan 1960 లో యీ ప్లాన్ యిచ్చింది. రాష్ట్రానికింతకు భారీ ఎత్తునవున్న ప్లానుయిది. ఆ కమిటీలో నేనుకూడ సభ్యునిగా వున్నాను. అయితే 1960 లో ఏర్పాటుచేసిన ప్లాన్ 1962 లో ఈ ప్రకారంగా వచ్చిందంటే రెండు సంవత్సరాలు తీసుకున్నది అన్నమాట. 1962-63 లో 12 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించారు. ఇప్పటికే ఏడుమాసాలు గడచిపోయాయి. ఇంకా అయిదారు మాసాలున్నాయి. ఈ time లో 12 లక్షలు ఖర్చు అవుతాయో లేదో అనే అనుమానం ఉంది. నిజంగా హరిజనులు పస్తులుపడి అందరికంటె వెనుకబడి వున్నారు. వాళ్లకు ఏ పరిశ్రమ లేదు తోళ్ల పరిశ్రమతప్ప. ఈ పరిశ్రమ అన్ని పరిశ్రమలలోకి beautiful and useful industry అని చెప్పగలను. దీనిని ఎవరూ నడిపించలేరు హరిజనులు తప్ప. ఈ రాష్ట్రంలో ఆ పని చేసేవారు హరిజనులేకాని హరిజనేతరులు లేరు. ఇది అంటరాని పరిశ్రమగా ఒకప్పుడు భావింపబడ్డది. ఇది దేశ సౌభాగ్యానికి సంబంధించినదిగా ప్రభుత్వం ఆమోదించి పైకి తెచ్చింది. ఈ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందాలన్నా, ప్రభుత్వం కేటాయించిన డబ్బు బాగా ఖర్చు చేయాలన్నా. టెక్నికల్ నిపుణులు అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 100 tanneries వున్నాయి, వీటిలో 10, 15 మాత్రమే సరిగా పనిచేస్తున్నాయి, మిగిలినవి దివాలాతీసే స్థితిలో వున్నాయి. మూడవ ప్రణాళికలో తోళ్ల పరిశ్రమ మన దేశంలో నాలుగవ స్థానంలో ఉన్నట్లు ఉన్నది. సంవత్సరానికి 2 కోట్ల రూపాయిల foreign exchange వస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ ఈ పరిశ్రమలో నాల్గవస్థానం వహించివున్నది. ఆంధ్రలోవున్న పశుసంపత్తివల్ల పరిశ్రమకు చాలా అభివృద్ధి ఉన్నది. ఈ కోటి రూపాయలకు

పరిశ్రమ అభివృద్ధికి వీలుగా ఖర్చుచేయాలి. ప్రభుత్వం model tanneries కు వేలు, లక్షలు ఇస్తోంది. ఆంధ్రదేశం నలుమూలలా తిరిగి ఈ tanneries ను చూడగలిగాము. ఇవి ప్రయోజనకరంగా కట్టబడ్డా, పనిమాత్రం అక్కడ అవడం లేదు. Model tannery కి ప్రభుత్వం 18 వేల రూపాయలు ఇస్తోంది. 11 వేల రూపాయలు కట్టడానికి, 6, 7 వేల రూపాయలు Working capital కు పోతుంది. ఇందులో చాలాడబ్బు అవసరం ఉంది. కొద్ది డబ్బుతో కాదు, చాలాడబ్బు కావాలి. Working capital లేకపోవడంవల్ల కట్టిన tanneries సరిగా పని చేయడంలేదు. కనీసం 50 వేలైనా tannery కి అవసరం. క్రొత్తగా కట్టిన tanneries ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడిపితే బాగుంటుందని నా అభిప్రాయం. కోటి రూపాయలలో 50 % కట్టడానికిపోతే 50 % working capital కుపోతే ఈ పరిశ్రమ ముందుకు పోవడానికి వీలుండదని అనుకుంటున్నాను. నేను కన్ టోన్మెంటు ఏరియాలో వుంటాను. అక్కడ దాదాపు లక్ష మంది హరిజను లున్నారు. అది మిలటరీ ఏరియా. అక్కడ ప్రభుత్వ పథకాలు ఏమీలేకుండా వున్నాయి. మన పరిశ్రమల మంత్రి ఆ బోర్డరుపైననే వుంటారు. అక్కడ అనేక సస్తాఘాములున్నాయి. అక్కడ ప్రజలకు నిరుద్యోగం పోయేటట్లు కుటీర పరిశ్రమలు ప్రారంభించాలని కోరుతున్నాను ఈ డబ్బు మన రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వీలుగా ఖర్చుచేయాలని కోరుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— అధ్యక్షా, ఇదివరకే చాలా మంది సభ్యులు చెప్పారు. ప్రభుత్వంవారూ ఏకీభవిస్తున్న విషయమే. మన పరిశ్రమల విషయమై కేంద్ర ప్రభుత్వంవారు ఏమీ సహాయం చేయడంలేదని, ఆలస్యం చేస్తున్నారని — మనం అప్లికేషన్లు ఎన్నిపంపినా మంజూరు చేయడంలో చాలా జాప్యం చేస్తున్నారని రిపోర్టులోకూడా ఉంది. ఉదాహరణకు 1960-61లో 278 అప్లికేషన్లు iron and steel import కు అడిగితే 78 మాత్రమే కేంద్ర ప్రభుత్వంవారు మంజూరు చేశారు. అలాగే small scale industries కోసం 15 వేల టన్నులను అడిగితే 5900 టన్నులను మాత్రమే మంజూరు చేసారు. నాగిరెడ్డిగారు చెప్పినట్లు, ప్రభుత్వం ఎంత వత్తిడి కేంద్రంపై తీసుకువచ్చినా ఇక్కడ 300 మంది కావలసిన సహాయం చేస్తామని నేను మనవిచేస్తున్నాను. Industrial policy లో మాత్రం చిన్న భేదం కనిపిస్తోంది. ఇండియా గవర్నమెంటు industrial policy resolution 1948 లో ఒకటి చేసారు; తరువాత 1956లో మరొకటి చేసారు. అందులో iron industry ని మాత్రం ప్రభుత్వ సెక్టరులోనే ఉంచుకోవాలని నిష్కర్షగా చెప్పారు. అయినప్పటికి ఏ కారణం చేతనో మనవద్దకు వచ్చేసరికి pig iron plant విషయమై మన ప్రభుత్వంవారు ఏమి వ్యాపారంచే టెక్నికల్ కమిటీవారు ఇండస్ట్రీ పెట్టుకోవచ్చునని ఒప్పుకున్నారు; applications for setting up pig iron plant received from the private sector have been forwarded to the Government of India for their consideration అన్నారు. ఇది ఇండియా గవర్నమెంటు పాలసీకి వ్యతిరేకమే కాకుండా ప్రజల శ్రేయస్సుకుకూడా భంగకరం అని నేను మనవి

చేస్తున్నాను. చాలా పెద్ద ఇండస్ట్రీని దేనినైనా స్టేట్ సెక్టర్‌లో పెడితేనే socialist pattern of society, యొక్క పరిణామంలోనికి తీసుకురావడానికి వీలుంటుంది. ఇటువంటి heavy industry ని తెచ్చి private sectorకు అప్పగిస్తే ఏమాత్రం మంచిదికాదని నేను మనవిచేస్తున్నాను.

